సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శనివారం | 10 జనవరి 2026 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 81
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం బహుళ పక్షం సప్తమి ఉ.11.12, హస్త సా.6.16, వర్జ్యం తె.3.12 నుండి 4.56 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.37 నుంచి 8.05 వరకు

### భారత విదేశాంగ విధానం
# ఊగిసలాడుతోంది

● చైనా కంపెనీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల యోచనపై ఖర్గే ఫైర్ ● గల్వాన్‌లో అమరులైన సైనికులను మోడీ అవమానించారు ● చైనాకు భారత ప్రధాని క్లీన్‌చిట్ ఇచ్చారు ● ఇప్పుడు చైనా కంపెనీలకూ రెడ్ కార్పెట్ పరుస్తున్నారు ● ధ్వజమెత్తిన కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే


6 లో

మోడీ సర్కారు విదేశాంగ విధానం ఊగిసలాడుతోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. విదేశాంగ విధానంలో స్థిరత్వం లేకపోవడం వల్ల దేశ ప్రజలు మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తోందని ఆయన మండిపడ్డారు. భారత ప్రభుత్వ కాంట్రాక్టుల కోసం చైనా కంపెనీలు బిడ్స్ దాఖలు చేయకుండా ఐదేళ్ల క్రితం అమల్లోకి తెచ్చిన పరిమితులను తొలగించాలనే కేంద్రం యోచనను ఖర్గే తప్పుపట్టారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ చేశారు.

### జల వివాదాలకు
# చెక్ పెడదాం

● రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్య పై చర్చజరగాలి ● కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందాం ● ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ విజ్ఞప్తి



రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. "పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా.

వివరాలు-2లో


5 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

● 605 పాయింట్లు పతనమై 83,576 వద్ద ముగిసిన సెన్సెక్స్ ● రెండు నెలల కనిష్ట స్థాయికి పడిపోయిన సూచీలు ● డాలర్‌తో రూపాయి మారకం విలువ 22 పైసలు క్షీణించి 90.11కి చేరిక

## నా దగ్గర అమిత్‌షా పెన్‌డ్రైవ్‌లు ఉన్నాయ్

● ఏం చేయాలో బాగా తెలుసు ● నిరసన మార్చ్‌లో బీజేపీపై మమత నిప్పులు!

కోల్‌కతా పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో అనూహ్యం పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఐప్యాక్ కార్యాలయంలో ఈడీ సోదాలకు నిరసనగా, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జాదవ్‌పూర్ 8 నుంచి హజ్రా వరకు నిరసన మార్చ్‌లో పాల్గొన్నారు.


6 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

### గ్రామీణ ప్రతిభకు
# ప్రోత్సాహం

● సిద్దిపేట జిల్లాకు అభివృద్ధి జోష్ ● ఆరోగ్యం - విద్య - క్రీడలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి ● సీఎం కప్ టార్చ్ ర్యాలీకి మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీకారం

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయి. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒకే రోజు జిల్లాలో విస్తృత పర్యటన నిర్వహించి క్రీడలు, ఆరోగ్యం, విద్య రంగాల్లో కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.


2 లో

### తెలంగాణ డీజీపీకి
## హైకోర్టులో ఊరట


2 లో

● ఇన్‌చార్జ్ డీజీపీ వ్యవస్థపై స్పష్టమైన దిశానిర్దేశం ● నాలుగు వారాల్లో పూర్తి స్థాయి నియామక ప్రక్రియ ● పోలీస్ యంత్రాంగంలో స్థిరత్వానికి మార్గం

తెలంగాణ రాష్ట్ర పోలీస్ బాస్ (డీజీపీ) నియామకానికి సంబంధించి గత కొంతకాలంగా కొనసాగుతున్న న్యాయపరమైన సందిగ్ధతకు హైకోర్టు తీర్పుతో ఒక కీలక మలుపు లభించింది. ప్రస్తుత డీజీపీ నియామక ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వానికి ఊరటనిచ్చేలా కీలక నిర్ణయం తీసుకుంది.

### నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్‌ది
# కపట ప్రేమే

● మీ మొసలి కన్నీరు చూసి తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది ● అప్పుడు 'అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీ' గుర్తుకు రాలేదా...? ● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఫైర్

నిరుద్యోగుల గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. పదేళ్ల కాలంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి, నిరుద్యోగుల జీవితాలను అంధకారం చేసిన మీరు.. ఇవాళ మొసలి కన్నీరు కారుస్తుంటే మిమ్మల్ని చూసి యావత్తు తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది'


2 లో

## అంతా ఇంతే!




వీటి ప్రస్తావన తెచ్చారా సార్!

### అమెరికాతో ట్రేడ్
## డీల్‌కు రెడీ


6 లో

● గతేడాది ఫిబ్రవరి 13 నుంచి ఇరుదేశాలు చర్చలు ● కొన్నిసార్లు ఒప్పందం ఖరారు దశ దాకా చేరామన్న విదేశాంగ శాఖ

పరస్పర ప్రయోజనకరంగా ఉండే వాణిజ్య ఒప్పందాన్ని అమెరికాతో కుదుర్చుకునేందుకు భారత్ సిద్ధమని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు.

### మనది ప్రజాస్వామ్య
# దేశామేనా?

● రాజ్యాధికారంలో మా వాటా ఏది? ● రాజ్యాంగమైన హక్కులు కల్పించారా? ● బీసీల అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకులే ఎందుకు ●ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్ లేదు.. బీసీలకు ఎందుకు? ● బీసీ ఉద్యోగులకు ప్రమోషన్‌లో రిజర్వేషన్స్ కల్పించాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య

బీసీల కు రాజ్యాంగ బద్ధమైన కల్పించడం లో పాలకులు ఘోరంగా విఫలం చెందారని జాతీయ బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ధ్వజమెతారు.కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ నిబంధన ఎత్తి వేయాలని వరంగల్ లో తెలంగాణా విద్యుత్ బీసీ ఉద్యోగుల సదస్సు జరిగింది.


7 లో

## రైతన్నలకు కొత్త పథకాలు

● గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేస్తాం ● రైతు మేళాలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి

వివరాలు-2లో



## రాజకీయ పార్టీలకు డెడ్‌లైన్

● అక్టోబర్ 31లోపు విరాళాల వివరాలు ఇవ్వాల్సిందే! ● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

రాజకీయాల్లో పారదర్శకతను పెంచేందుకు, నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలను కఠినతరం చేస్తోంది. ఇందులో భాగంగానే, తెలంగాణలోని గుర్తింపు లేని నమోదిత రాజకీయ పార్టీలు తమ ఆదాయ-వ్యయాల వివరాలను వెల్లడించడంలో నిర్లక్ష్యం వహిస్తుండటంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సీరియస్ అయ్యారు.


2 లో



# జల వివాదాలకు చెక్ పెడదాం

● రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యపై చర్చజరగాలి ● కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందాం
● ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ విజ్ఞప్తి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. "పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుంది" అని సీఎం హామీ ఇచ్చారు. అలాగే ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం మన రాష్ట్రంలో ఉంది. పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది మన దేశం వాళ్లే" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# గ్రామీణ ప్రతిభకు ప్రోత్సాహం

● సిద్దిపేట జిల్లాకు అభివృద్ధి జోష్ ● ఆరోగ్యం - విద్య - క్రీడలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
● సీఎం కప్ టార్చ్ ర్యాలీకి మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీకారం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయి. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒకే రోజు జిల్లాలో విస్తృత పర్యటన నిర్వహించి క్రీడలు, ఆరోగ్యం, విద్య రంగాల్లో కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సీఎం కప్ టార్చ్ ర్యాలీ ప్రారంభం నుంచి మెగా వైద్య శిబిరాలు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పరిశీలన వరకు మంత్రి పర్యటన ప్రజల్లో విశేష ఉత్సాహాన్ని నింపింది.
సిద్దిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ టార్చ్ ర్యాలీని మంత్రి పొన్నం ప్రభాకర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. విద్యార్థులు, యువకులు భారీగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "చదువుతో పాటు ఆటలు అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్. ప్రతిభ ఉన్న ప్రతి క్రీడాకారుడికి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు. క్రీడల్లో రాణిస్తే గ్రూప్–1 డీఎస్పీ ఉద్యోగాలు నేరుగా ఇచ్చే విధానం అమల్లో ఉందని గుర్తు చేస్తూ, క్రికెట్ ఆడిన సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ, అక్కన్నపేట మండలాల్లో మెగా వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. "అవసరమైతే హైదరాబాద్‌లో కూడా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా చికిత్స అందిస్తాం. కంటి అద్దాలు కూడా నేను ఇప్పిస్తాను" అని మంత్రి హామీ ఇచ్చారు. 18 మంది సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు సేవలందించగా, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకాలతో స్వాగతించారు. అలాగే కోహెడ మండలం తంగళపల్లి శివారులో 30 ఎకరాల్లో రూ.200 కోట్లతో నిర్మాణమవుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను మంత్రి పరిశీలించారు. భవనాలు, హాస్టళ్లు, ప్రహరీ, రోడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. "ఈ స్కూల్ గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందిస్తుంది" అని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా అక్కన్నపేటలో 41 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసి పేద కుటుంబాల్లో ఆనందాన్ని నింపారు. "అక్కన్నపేట ఆరోగ్య పేటగా మారాలి" "హుస్నాబాద్‌లో 250 పడకల ఆసుపత్రి, పీజీ మెడికల్ కాలేజీతో వైద్య సేవలు మరింత బలోపేతం అవుతాయి. డాక్టర్లు మన దగ్గరకే వస్తున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

# రైతన్నలకు కొత్త పథకాలు ప్రారంభం



● గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం ● రైతు మేళాలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన జీవిత లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి వ్యవసాయ పథకాలను మంత్రులు ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. దివంగత ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టులో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ డీపీఆర్‌లో లేదని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో కెనాల్స్‌కు నిధులు మంజూరు చేశామని తెలిపారు.

**గోదావరి నీళ్లు వస్తాయి..** : బీఆర్ఎస్ పాలనలో మూలనపడిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పునఃప్రారంభోత్సవం చేశామని తెలిపారు. 350 మంది రైతులకు రూ.1.07 కోట్లు విలువైన యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయ పథకం ప్రారంభించినట్లు వివరించారు. వ్యవసాయ ఉద్యాన పామాయిల్ సాగుపై శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించామని పేర్కొన్నారు. నాలుగో పంప్ హౌస్ నిర్మాణంతో దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు వస్తాయని వెల్లడించారు. ఆయిల్ ఫామ్‌లో అంతర పంటలుగా కోకో, జాజి, వక్క, మిరియం, సాగుతో రైతులకు అదనపు లాభాలు వస్తాయని తెలిపారు.

**దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..** : దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ రంగంలో అగ్ర భాగాన ఉండాలని తుమ్మల చెప్పుకొచ్చారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు తమ ప్రభుత్వం పట్టుదలగా ఉందని పేర్కొన్నారు. సన్నకారు రైతులకు మేలు చేయాలని వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పుకొచ్చారు. సంక్రాంతి పండుగ రోజు నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి 470 బిలియన్ డాలర్స్ వ్యవసాయ రంగం వాటా ఉండేలా తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఉందని వెల్లడించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఉత్తమ కళాశాలగా నిలవాలని సూచించారు. పామాయిల్ సాగుతో రైతులకు మహర్దశ వచ్చిందని తెలిపారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్‌ది కపట ప్రేమే...

● మీ మొసలి కన్నీరు చూసి తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది
● అప్పుడు 'అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీ' గుర్తుకు రాలేదా...? ● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఫైర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 'నిరుద్యోగుల గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. పదేళ్ల కాలంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి, నిరుద్యోగుల జీవితాలను అంధకారం చేసిన మీరు.. ఇవాళ మొసలి కన్నీరు కారుస్తుంటే మిమ్మల్ని చూసి యావత్తు తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది' అని శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎద్దేశా చేశారు. అశోక్ నగర్ లైబ్రరీ సాక్షిగా పదేళ్లు నిరుద్యోగులను వంచించిన చరిత్ర మీది కాదా...? నాడు నోటిఫికేషన్ల పేరుతో ఊరించి, పరీక్షల పేరుతో వేధించి, నిరుద్యోగుల యవ్వనాన్ని రోడ్ల పాలు చేసింది మీరు కాదా...? అధికారం పోగానే మీకు నిరుద్యోగులు గుర్తొచ్చారా...? రాజకీయం కోసం బురద చల్లడం మానేసి, మేము ఇచ్చిన అపాయింట్‌మెంట్ ఆర్డర్లను ఒకసారి లెక్కపెట్టుకోండి. అప్పుడు తెలుస్తుంది దమ్ము ఎవరిదో.. మోసం ఎవరిదో! టీజీపీఎస్సీ క్వశ్చన్ పేపర్లను పప్పుబెల్లాల్లా బజార్లో పెట్టి అమ్ముతుంటే... కళ్ళు అప్పగించి చూసింది మీరు కాదా? 'లీకేజీ'లతో లక్షలాది మంది నిరుద్యోగుల ఉసురు పోసుకున్న పాపం మీది కాదా? గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థత మీది. రెండు సార్లు ప్రిలిమ్స్ రద్దు కావడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు మానసిక వేదనకు గురయ్యారు. అప్పుడెందుకో మాట్లడలేదు...? మేము అధికారంలోకి రాగానే ఉద్యోగ భర్తీని మీలా 'లైట్‌గా తీసుకోలేదు. ఒక 'పవిత్ర కార్యం'గా తీసుకున్నాం. ఎక్కడా ఎలాంటి లీకేజీలకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఇప్పటికే 70 వేల మందికి ప్రభుత్వోద్యోగాలు కల్పించి.... 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం చేశాం. ప్రభుత్వోద్యోగాలు పొందిన వారిలో ఎక్కువ మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ మీకు చేతకాక చేతులెత్తేస్తే... మేం విజయవంతంగా నిర్వహించాం. అది వాస్తవం కాదా...? గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 4 అపాయింట్ మెంట్ ఆర్డర్లను ఇచ్చాం. ఇది వాస్తవం కాదా...? త్వరలోనే గ్రూప్ 3 అపాయింట్ ఆర్డర్లను కూడా ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అది నిరుద్యోగుల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న నా కమిట్ మెంట్. నిరుద్యోగ సోదరులకు విన్నపం చేస్తున్నానన్నారు. నేను శాసనమండలిలో అన్న మాటలను కొందరు కావాలనే పనిగట్టుకుని వక్రీకరిస్తున్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం మిమ్మల్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ... నేను ఆ మాట అన్నది మిమ్మల్ని తక్కువ చేయడానికి కాదు. తెలంగాణ భవిష్యత్తు మీరే. ప్రభుత్వోద్యోగాల భర్తీని మేం మొక్కుబడిగా తీసుకోలేదు. ఒక బాధ్యతగా తీసుకున్నాం. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు... మాట నిలబెట్టుకుంటున్నాం. ప్రభుత్వ ఉద్యోగాలను చిత్తశుద్ధితో భర్తీ చేస్తున్నాం. రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది నిరుద్యోగులున్నారు. ఓవైపు ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేస్తూనే... మరోవైపు పరిశ్రమల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించి ప్రైవేట్ రంగంలోనూ తెలంగాణ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నాం. 'జాబ్ క్యాలెండర్ల విషయంలో మా ప్రభుత్వం క్లియర్ కట్ గా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేదు. ఈ విషయంలో శాస్త్రీయబద్ధంగా ముందుకు వెళ్లాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం. నేను ఒక్కటే చెబుతున్నా.... మా ప్రభుత్వ చేతల్లో నిబద్ధత ఉంది. మీ పట్ల మాకు బాధ్యత ఉంది. మీ కష్టం విలువ మాకు తెలుసు. రాజకీయ నిరుద్యోగుల మాటలు నమ్మి మోసపోకండి. వారి ఊబిలో చిక్కి... వారి రాజకీయ క్రీనీడలో భాగస్వామ్యం కాకండి. మీ భవిష్యత్తుకు మాది భరోసా. కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఎప్పుడూ అండగా ఉంటుంది. అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

# రాజకీయ పార్టీలకు డెడ్ లైన్

● అక్టోబర్ 31 లోపు విరాళాల వివరాలు ఇవ్వాల్సిందే! ● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్ : రాజకీయాల్లో పారదర్శకతను పెంచేందుకు, నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలను కఠినతరం చేస్తోంది. ఇందులో భాగంగానే, తెలంగాణలోని గుర్తింపు లేని నమోదిత రాజకీయ పార్టీలు తమ ఆదాయ–వ్యయాల వివరాలను వెల్లడించడంలో నిర్లక్ష్యం వహిస్తుండటంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సీరియస్ అయ్యారు. చట్టబద్ధమైన గడువుల లోపు నివేదికలు ఇవ్వని పార్టీలపై వేటు వేసేందుకు రంగం సిద్ధం చేశారు.
ఆయా పార్టీలు తమ వార్షిక ఆర్థిక నివేదికలను నిర్ణీత గడువులోగా సమర్పించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని శుక్రవారం హైదరాబాద్‌లో స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ పారదర్శకత నిబంధనలు, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.
ప్రతి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వచ్చిన విరాళాల వివరాలను అక్టోబర్ 31వ తేదీలోపు ఎన్నికల కమిషన్‌కు నివేదించాల్సి ఉంటుంది. అలాగే, ఆడిట్ చేసిన వార్షిక ఖాతాలను ఆదాయపన్ను రిటర్న్ గడువు ముగిసిన నెల రోజుల్లోపు అందజేయాలని సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించి, అసెంబ్లీ ఎన్నికల పూర్తయిన 75 రోజుల్లోపు, లోక్‌సభ ఎన్నికల తర్వాత 90 రోజుల్లోపు నివేదికలు సమర్పించడం తప్పనిసరి అని గుర్తుచేశారు.
ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 29సీ ప్రకారం ఈ నివేదికలు సమర్పించిన పార్టీలకే ఆదాయపన్ను మినహాయింపులు లభిస్తాయని ఆయన వివరించారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే విరాళాల నివేదికలను ఎలాంటి ప్రయోజనాల కోసం పరిగణనలోకి తీసుకోబోమని సెక్షన్ 29సీ(3)ని ఉటంకిస్తూ స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక పార్టీలు నివేదికలు సమర్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని, ఈ ధోరణి వీడకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సీఈఓ హెచ్చరించారు.

# ఇదేనా ప్రజాపాలన..?

● పోలీసులను అడ్డం పెట్టుకుని రేవంత్ పాలన ● ఉద్యోగాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి
● నిరుద్యోగుల పట్ల వ్యాఖ్యలు అహంకారపూరితం ● శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తే దిగ్బంధనం దారుణం
● బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గత ఎన్నికల ముందు నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని అడిగితే రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడటం అన్యాయం అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులపై కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని చేసిన దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతను మోసం చేయడమే కాకుండా, పోలీసులతో బలప్రయోగం చేసే పతాకస్థాయికి దిగజారిపోయారు. అశోక్‌నగర్‌లోని చిక్కడపల్లి ప్రాంతంలో నిరుద్యోగులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి, రక్తం కారుతున్నా కూడా వారిని ఈడ్చిపారేశారు. నిరుద్యోగులను ఒక స్టేషన్ నుంచి మరో స్టేషన్‌కు తిప్పుతూ తీవ్ర వేధింపులకు గురిచేశారు.
కనీసం ఆడపిల్లలు అనే కనికరం కూడా లేకుండా, నిరుద్యోగ యువతులను రాత్రి 3 గంటలకు కూడా పోలీస్ స్టేషన్లకు లాక్కెళ్లడం అత్యంత దారుణ చర్య అని అన్నారు. గత ఎన్నికల ముందు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి స్వయంగా చిక్కడపల్లిలోని అశోక్‌నగర్ లైబ్రరీ వద్దకు వచ్చి నిరుద్యోగుల ముందు మోకరిల్లి, అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకున్నారన్నారు. అశోక్‌నగర్‌లో నిరుద్యోగులు కేవలం జాబ్ క్యాలెండర్ విడుదల చేయండి, ఉద్యోగాలు ఇవ్వండి అని అడిగినందుకే పోలీసులతో దిగ్బంధనం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ వైఖరికి నిదర్శనం అని అన్నారు.
నిరుద్యోగులపై కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని చేసిన దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఆయన అన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజంగా ధైర్యం ఉంటే, నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉంటే, అశోక్‌నగర్ లైబ్రరీకి వెళ్లి నిరుద్యోగుల సమస్యలను స్వయంగా విని పరిష్కరించాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.
జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు దిల్‌సుఖ్‌నగర్‌లో శాంతియుతంగా నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే షెడ్యూల్ ప్రకటించి ఉద్యోగాలు ఇవ్వాలని నిరుద్యోగుల సంఘం నాయకుడు మోతీలాల్ ఆధ్వర్యంలో నిరుద్యోగులు ర్యాలీగా దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తాకు చేరుకున్నారన్నారు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి అప్పులు చేసి కోచింగ్‌లు తీసుకుని ఉద్యోగ పరీక్షలకు సిద్ధమయ్యామని, సంవత్సరాలు గడుస్తున్నా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో తమ జీవితాలు రోడ్డున పడుతున్నాయని నిరుద్యోగులు వాపోయారు. అయితే రేవంత్ ప్రభుత్వం నిరుద్యోగులను అశాంతికి గురిచేస్తూ దుర్మార్గంగా అరెస్ట్ చేసి నాంపల్లి, చిక్కడపల్లి, మాదాపూర్, గాంధీనగర్ పోలీస్ స్టేషన్లకు తరలించింది.
ఇప్పటికీ పలువురు నిరుద్యోగులు పోలీస్ స్టేషన్లలోనే ఉన్నారన్నారు. బాధిత నిరుద్యోగులకు అండగా నిలుస్తూ బిజెవైఎం నాయకులతో కలిసి మేము అరెస్టయిన వారిని పరామర్శించాం అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయమని అడిగినందుకే తమపై పోలీసులతో దాడులు చేయించి అరెస్ట్ చేశారని నిరుద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.




### ప్రకృతి పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణలో
## అటవీ అధికారుల పాత్ర అత్యంత కీలకం

అటవీ చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి, అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సేవలందించే విధంగా అంకితభావంతో పనిచేయాలి : మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ప్రకృతి పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణలో అటవీ అధికారుల పాత్ర అత్యంత కీలకమని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. అటవీ చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి, అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సేవలందించే విధంగా అంకితభావంతో పనిచేయాలని యువ అధికారులకు మంత్రి సూచించారు. శుక్రవారం తెలంగాణ క్యాడర్‌లో జాయిన్ అయిన యువ ఐఎఫ్ఎస్ అధికారులు మంత్రి కొండా సురేఖను డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా యువ ఐఎఫ్ఎస్ అధికారుల నేపథ్యం, వారు పొందిన శిక్షణ వివరాలను మంత్రి సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీరికి ప్రత్యేకంగా తయారు చేయించిన పెన్నులను బహుమతిగా అందజేశారు. వీరి వెంట అటవీ దళాల ప్రధాన సంరక్షణాధికారిణి డాక్టర్ సి సువర్ణ, రత్నాకర్ జవహరీ ఉన్నారు.

### తెలంగాణలో భవిష్యత్తులో
## రాబోయేది బిజెపి ప్రభుత్వమే

● 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసం చేసింది
● నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారు ● ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలం ఇవ్వరా ● ఉత్తర తెలంగాణలో పర్యటించిన ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లోనైనా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం ముధోల్ అసెంబ్లీ నియోజకవర్గం భైంసా లోని ఎస్.ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "నూతనంగా గెలుపొందిన సర్పంచ్, ఉప–సర్పంచ్, వార్డ్ సభ్యుల – ఆత్మీయ సన్మాన సభలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మరెన్నోడు లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులు గెలుపొందారని భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో నైనా బిజెపి విజయం సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల ఆమె పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచిపోయారని విమర్శించారు. నిరుద్యోగ భృతి చెల్లించకుండా నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. ఉద్యమకారులకు ఇస్తానన్న 250 చదరపు గజాల స్థలం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత, నిర్మల్ శాసనసభ్యులు ఆలేటి మహేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్, అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నల్ల రమేష్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్, పట్టణ అధ్యక్షులు రావుల రాము, మండల అధ్యక్షులు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డ్ సభ్యులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ డీజీపీకి
## హైకోర్టులో ఊరట

● ఇన్‌చార్జ్ డీజీపీ వ్యవస్థపై స్పష్టమైన దిశానిర్దేశం
● నాలుగు వారాల్లో పూర్తి స్థాయి నియామక ప్రక్రియ
● పోలీస్ యంత్రాంగంలో స్థిరత్వానికి మార్గం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర పోలీస్ బాస్ (డీజీపీ) నియామకానికి సంబంధించి గత కొంతకాలంగా కొనసాగుతున్న న్యాయపరమైన సందిగ్ధతకు హైకోర్టు తీర్పుతో ఒక కీలక మలుపు లభించింది. ప్రస్తుత డీజీపీ నియామక ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వానికి ఊరటనిచ్చేలా కీలక నిర్ణయం తీసుకుంది. డీజీపీ నియామక ఉత్తర్వులను కొట్టివేసేందుకు న్యాయస్థానం నిరాకరించడమే కాకుండా, ఈ ప్రక్రియలో తక్షణమే జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. దీనివల్ల ప్రస్తుత డీజీపీ బాధ్యతల్లో కొనసాగడానికి ఉన్న చట్టపరమైన ఆటంకాలు ప్రస్తుతానికి తొలగిపోయినట్లయింది. అయితే, ఇదే సమయంలో రాష్ట్రంలో ఇన్–చార్జ్ డీజీపీ వ్యవస్థ కొనసాగడంపై న్యాయస్థానం స్పష్టమైన దిశానిర్దేశం చేసింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం.. రాష్ట్రంలో పూర్తి స్థాయి డీజీపీ నియామకం తప్పనిసరని గుర్తు చేస్తూ, ఆ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం , యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సమన్వయంతో పనిచేసి, రాబోయే నాలుగు వారాల వ్యవధిలో పూర్తి స్థాయి డీజీపీ నియామక ప్రక్రియను ముగించాలని గడువు విధించింది. అర్హులైన అధికారుల జాబితాను పంపడం నుంచి తుది నియామకం వరకు అన్ని చర్యలు ఈ గడువులోపు పూర్తి కావాలని కోర్టు స్పష్టం చేసింది.
ఈ నియామక ప్రక్రియలో జరుగుతున్న పురోగతిని పర్యవేక్షించేందుకు విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది. అప్పటికల్లా నియామకానికి సంబంధించిన స్పష్టమైన నివేదికను సమర్పించాలని ఆదేశించింది. హైకోర్టు తీసుకున్న ఈ నిర్ణయంతో అటు ప్రభుత్వానికి ఊరట లభించినట్లయింది, ఇటు పోలీస్ శాఖలో ఉన్నత స్థాయి నియామకానికి మార్గం సుగమమైంది. నాలుగు వారాల్లో పూర్తి స్థాయి డీజీపీ నియామకం జరిగితే, రాష్ట్ర పోలీస్ యంత్రాంగంలో మరింత పరిపాలనా పరమైన స్థిరత్వం వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




# సినిమా టికెట్ల రేట్లు పెంపుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల్లో స్టార్ హీరోల సినిమాలు రిలీజ్ సమయంలో టికెట్ల ధరలు పెంచడం సర్వసాధారణం అయ్యింది. అలాంటి సందర్భాల్లో రేట్ల పెంపకం వ్యవహారం హాట్ టాపిక్ గా మారుతుంటుంది. తాజాగా అలాంటిదే యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ నటించిన 'రాజాసాబ్ మూవీకి ఎదురైంది. ఈ మూవీ టికెట్ల రేట్ల పెంపు వ్యవహారం ఇండస్ట్రీలో చర్చకు దారి తీసింది. అయితే రాజాసాబ్ మూవీ టికెట్ల ధరల పెంపును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో నేడు విచారణ చేపట్టింది. పెద్ద సినిమాలు రిలీజ్ అయినప్పుడు నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారన్న న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్‌పై విచారణ చేసింది హైకోర్టు. టికెట్ పెంపు విషయంలో హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని కోర్టు దృష్టికి విజయ్ గోపాల్ తెచ్చారు.

జిల్లా స్థాయి కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు టికెట్ల ధరల పెంపు మోమోపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పెద్ద సినిమాల సమయంలో తెలివిగా ఎందుకు మెమోలు జారీ చేస్తున్నారని జీపీని ప్రశ్నించింది.

'ఇటీవల టికెట్ల ధరలు పెంచబోమని సంబంధిత మంత్రి స్వయంగా ప్రకటించారు. అయినా పదే పదే టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారు.

టికెట్ రేట్ల మెమో గురించి విచారణ జరగటం ఇది మొదటిసారి కాదు.. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన తీరు మారడం లేదు. 20 సంవత్సరాల క్రితం హైదరాబాద్ మొత్తం ఒకే టికెట్ ధర ఉండేది, కానీ ఇప్పుడు ప్రతిసారి టికెట్ ధరలు పెంచుతూ పోతున్నారు.

# కేటీఆర్‌పై గజ్జెల కాంతం షాకింగ్ కామెంట్స్

- ఒక హీరోయిన్‌కి కేటీఆర్ ఆడి కార్ కొనిచ్చాడు
- ముంబైలో తాజ్ కృష్ణా హోటల్ 328 రూం నెంబర్‌కు కేటీఆర్ ఒక హీరోయిన్‌ను పిలిచి విల్లా కొనిచ్చాడు
- దుబాయిలో తన బినామీని చంపితే ఆధారాలు పోతాయని కేటీఆర్ భ్రమపడ్డాడు
- నాలుగు రాష్ట్రాల్లో కేటీఆర్ మకాం వేసేవాడు
- 2022 జనవరి 24న కేటీఆర్ ఒక హీరోయిన్‌కి వంద కోట్ల రూపాయలు ఇచ్చాడు
- 35 కోట్ల 75 వేలతో ఒక హీరోయిన్‌కు కేటీఆర్ విల్లా కొనిచ్చాడు అని ఆరోపణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పీసీసీ తెలంగాణ జనరల్ సెక్రెటరీ గజ్జెల కాంతం సంచలన ఆరోపణలు చేశారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఓయు గిరిజన రాష్ట్రనేత డా. బి సంజీవ్ నాయక్ తో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. దుబాయ్‌లో తన బినామీని చంపితే ఆధారాలు పోతాయని కేటీఆర్ భ్రమపడ్డారని గజ్జెల కాంతం ఆరోపించారు. నాలుగు రాష్ట్రాల్లో కేటీఆర్ మకాం వేసేవారని తెలిపారు. 2022 జనవరి 24న ఒక హీరోయిన్‌కు కేటీఆర్ రూ.100 కోట్లు ఇచ్చారని.. ఒక కాంట్రాక్టర్, జ్యువెలరీ షాప్ యజమాని అకౌంట్ నుంచి ఆ మొత్తాన్ని ట్రాన్స్‌ఫర్ చేయించారని సంచలన ఆరోపణలు చేశారు.




**హీరోయిన్‌ను బెదిరించి మరీ..**

ముంబైలోని తాజ్ కృష్ణ హోటల్ 328వ గదికి ఒక హీరోయిన్‌ను పిలిపించి, రూ.35 కోట్ల 75 లక్షలతో విల్లా కొనిచ్చారని, ఆడి కారు కూడా బహుమతిగా ఇచ్చారని గజ్జెల ఆరోపించారు. 2022 మార్చి 3న ఢిల్లీలోని లలిత్ హోటల్ 770వ గదికి.. మైసూర్‌అబ్రిశ్రీలో షూటింగ్ చేస్తున్న హీరోయిన్‌ను బెదిరించి పిలిపించుకున్నారని, రూ.50 కోట్లు ఇస్తానని బెదిరింపులకు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ కుటుంబం అమెరికాలో రూ.40 వేల కోట్లు, దుబాయ్‌లో రూ.25 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిందన్నారు. దాదాపు 30 వేల ఎకరాల భూములు దోచుకున్నారని ఆరోపించారు. కేటీఆర్‌కు ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఇవన్నీ అబద్ధాలని తన కొడుకుపై ప్రమాణం చేయగలరా అని గజ్జెల కాంతం నిలదీశారు.

**రాహుల్ కాలి గోటికి సరిపోరు..**

కేసీఆర్‌కు ఎన్టీఆర్, చంద్రబాబు రాజకీయ భిక్ష పెట్టారని.. దొంగ పాస్‌పోర్టులు సృష్టించిన చరిత్ర కేసీఆర్‌దేనని గజ్జెల కాంతం విరుచుకుపడ్డారు. ఎన్నికల కోసం జగన్‌కు రూ. 200 కోట్లు.. మహారాష్ట్ర, బీహార్, పంజాబ్, ఢిల్లీకి కోట్లాది రూపాయలను కేసీఆర్ పంపారన్నారు. అఖిలేష్ యాదవ్, కుమారస్వామికి కేటీఆర్ డబ్బులు పంపారని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా, రాహుల్‌పై కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కుటుంబం వల్లే కేటీఆర్ మంత్రి అయ్యారని, రాహుల్ కాలి గోటికి కూడా కేటీఆర్ సరిపోరని వ్యాఖ్యానించారు.

**కేటీఆర్‌కు జ్ఞానం లేదు..**

రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిందని, కేటీఆర్ కుటుంబం ఏం త్యాగం చేసిందని గజ్జెల కాంతం ప్రశ్నించారు. చట్టాలు, రాజ్యాంగంపై కేటీఆర్‌కు గౌరవం, జ్ఞానం లేదని, చరిత్ర తెలియదని విమర్శించారు. రాహుల్ గాంధీ కుటుంబానికి సొంత ఇల్లు కూడా లేదని.. కేటీఆర్ లాగా రాహుల్, రేవంత్‌లు దోచుకోలేదని గజ్జెల కాంతం పేర్కొన్నారు.

# సమ్మక్క, సారలమ్మల సేవలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు

**ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ఆలయాలను సందర్శించిన ఎన్ రామచందర్ రావు**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సమ్మక్క సారలమ్మ లను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు శుక్రవారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా భూపాలపల్లి జిల్లా పబ్లిక్ మీటింగ్ లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మాట్లాడారు.

అనంతరం పరకాల చౌరస్తా నుండి మేడారం బయలుదేరిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు మొదటగా ఘట్టమ్మ తల్లి దర్శనం అనంతరం సమ్మక్క సారక్క దేవాలయం లో అమ్మ వార్లను దర్శనం చేసుకున్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ములుగు జిల్లాలోని ప్రసిద్ధ సమ్మక్క–సారక్క అమ్మవార్లను దర్శించుకునేందుకు వెళ్తూ, మార్గమధ్యంలో ఉన్న పవిత్ర గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. గట్టమ్మ ఆలయం వద్ద నన్ను భారీ ర్యాలీతో ఘనంగా స్వాగతించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు ఏం రామచంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మక్క సారక్క దేవాలయానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు అమ్మవార్లను దర్శించుకున్నారు.

**తెలంగాణ ప్రభుత్వం**
పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయం,
నీటిపారుదల శాఖ నెం.1, మహబూబ్‌నగర్

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**

**టెండరు ప్రకటన సంఖ్య. 11/2025/26,** **తేదీ: 08-01-2026**

పని పేరు: నీటి పారుదల శాఖ-లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రాజెక్టు యొక్క సర్వే మరియు దర్యాప్తు-అజిలాపూర్ గ్రామం, దేవరకద్ర మండలం, మహబూబ్‌నగర్ జిల్లా. పని విలువ: రూ. లక్షలు. 19.05 లక్షలు. టెండర్ స్వీకరించు చివరి తేది మరియు సమయం: 30-01-2026 సా॥ 5.00 గం॥లకు. చిరునామా మరియు ఫోన్ నెంబర్: టి. జగన్మోహన్ శర్మ, పర్యవేక్షక ఇంజనీర్, నీటిపారుదల వలయం నెం. 1, మహబూబ్‌నగర్ జిల్లా ఫోన్ నెం. 9100112251. తదుపరి తదుపరి వివరాలకు 'ఈ' ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ మార్కెట్ ప్లేస్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in నందు చడగలరు.

సం/- పర్యవేక్షక ఇంజనీర్, నీటిపారుదల వలయం నెం. 1, మహబూబ్‌నగర్

DIPR.RO.No.13347-PP/CL/Advt/1/2025-26 , Dt: 09-01-2026

# బీసీలు ఏకం కావాలి

- బీసీ సమాజం తుది పోరుకు సన్నద్ధం కావాలి
- రాజకీయ పార్టీల కుట్రలు తిప్పికొట్టాలి
- 42% రిజర్వేషన్ల అమలే లక్ష్యంగా ఉద్యమించాలి
- ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో వచ్చే ఎన్నికలే తుది పోరాటం
- జాతీయ బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః రాజ్యాధికారంలో వాటా కోసం బీసీలు తుది పోరాటానికి సన్నద్ధం కావాలని జాతీయ బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ పిలుపునిచ్చారు. బీసీల దళపతి, ఎంపీ ఆర్.కృష్ణన్న నేతృత్వంలో హక్కులకై తెగించి పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలక శక్తిగా ఉన్న బీసీ సమాజం ఇక మౌనంగా ఉండకూడదని తెలిపారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక బీసీల హక్కులను పక్కన పెట్టే రాజకీయ పార్టీల కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీలు ఏకం కావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. స్థానిక సంస్థల నుంచి శాసనసభ వరకు బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలంటే 42 శాతం రిజర్వేషన్ల అమలు తప్పనిసరి అని గవ్వల భరత్ స్పష్టం చేశారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనే కాకుండా అన్ని ఎన్నికల్లోనూ ఈ రిజర్వేషన్లు అమలవ్వాలన్న డిమాండ్‌తో ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. పార్టీల జెండాలు వేరు కావచ్చొ కానీ బీసీల లక్ష్యం ఒకటే. హక్కులు దక్కే వరకూ పోరాటమే మార్గం. వచ్చే ఎన్నికల్లో 42% రిజర్వేషన్లకు స్పష్టమైన హామీ ఇచ్చే పార్టీలకే మా మద్దతు" అని బీసీ



నాయకులు స్పష్టం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ సమావేశాలు, రౌండ్‌టేబుల్ సమావేశాలు, శాంతియుత ఆందోళనలు నిర్వహిస్తూ బీసీ సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రాజకీయ ఒత్తిడి పెంచి ప్రభుత్వాన్ని నిర్ణయాత్మక చర్యలకు నెట్టేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. బీసీ వ్యతిరేకులకు గుణపాఠం తప్పదని గవ్వల భరత్ కుమార్ హెచ్చరించారు.

# పెంచిన రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి

- బీసీ వ్యతిరేకులకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు
- ఎంపీటీసీ--జడ్పీటీసీ ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే
- జాతీయ బీసీ సంక్షమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: బీసీలకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నట్లు కనిపించడం లేదని జాతీయ బీసీ సంక్షమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ఆరోపించారు. ఒక వైపు సామాజిక వర్గాలకు చాంపియన్ అని చెప్పకుంటున్న ప్రభుత్వం రిజర్వేషన్ల అమలుకై ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఇక బీసీల రిజర్వేషన్ల అంశం పై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది.



హైకోర్టు ప్రభుత్వం బలమైన వాధన విని పించాలన్న తపన లోపించిందన్నారు. మరో వైపు ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికలకు సన్నద్ధమవు తోంది. ఇది బీసీల పై కుట్రే అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ఎలాగూ పార్టీ గుర్తు లేదన్న సంగతి జగమెరిగిన సత్యం. ఏ పార్టీ బలపరిచిన అభ్య ర్థి అయినా..కండువా కప్పగానే కాంగ్రెస్ ఖాతాలో పడ్డట్లు చేసుకున్న ప్రచారం అంతా ఇంతా కాదన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నెం. 27, మలక్‌పేట్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

**సంక్షిప్త టెండర్ నిట్ నెం.33/EE-27/Malakpet/CRZ/GHMC/2025-26,** **తేదీ: 09-01-2026**

**పని స్వభావం:** షబ్-ఎ-బరాత్ సందర్భంగా అడవిని శుభపరిచే పనులు మరియు రంజాన్ నిర్వహణ పనులు. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 64.22 లక్షలు.** క్ర.సంఖ్య 1 నుండి 8 వరకు **(షబ్-ఎ-బరాత్ పనులు)** బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం : 12-01-2026 మ॥ 3.00 గం॥ల నుండి బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 17-01-2026 మ॥ 3.00 గం॥ల వరకు. క్రమ సంఖ్య 9 నుండి 17 వరకు **(రంజాన్ పనులు)** డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 13-01-2026 మ॥ 3.00 గం॥ల నుండి బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది మరియుసమయం: 20-01-2026 మ॥ 3.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ షేక్ సనౌద్దిన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 27,మలక్‌పేట్, CRZ, GHMC, హైదరాబాద్, ఫోన్ నెం. :7993727669. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. **గమనిక: టెండర్ నోటీసు తేదీ తర్వాత 1% EMD పొందాలి.**

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-27, మలక్‌పేట్, ఛార్మినార్ జోన్, GHMC

DIPR.RO.No.13456-PP/CL/Advt/1/2025-26 , Dt: 09-01-2026

AU SMALL FINANCE BANK

**Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001. www.aubank.in**

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **09 February 2026** between **11:00 AM – 3:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)**

**NAGARKURNOOL -2566000537175 2566000437544 2566000556449 2566000478285 2566000869790 2566000507953 2566000365008|SIDDIPET -2566000567838 2566000504068 2566000538734 2566000489815 2566000538564 2566000569455|JOGIPET -2566000505846 2566000488636 2566000483445|KOTHAGUDEM -2566000400474 2566000373783|PEDDAPALLE -2566000429559 2566000455179 2566000388935|HYDERABAD- BANJARA HILLS -2566000988355|KODAD -2566000534161|JAGTIAL -2566000383504 2566000386518 2566000386938 2566000447215 2566000449451 2566000496621 2566001431197|HUSNABAD -2566000480621 2566000491510 2566000548635|WANAPARTHY -2566000571710 2566000498047 2566000552876|SATHUPALLI -2566000530988 2566000525838|HUZURABAD -2566000404726 2566000655553 2566001413332 2566001294104 2566001393987 2566001382098|NARAYANAPET -2566001444843 2566001402043|PARKAL -2566000898255 2566000953702 2566000496421 2566000404866 2566000508551 2566000471358 2566000622155|KHAMMAM -2566000511465 2566000522734 2566001468367 2566001448525|KONDAMALLEPALLI -2566000518962|RAMAYAMPET -2566000549743|ZAHEERABAD -2566000558805 2566000485362|GHANPUR -2566000499595 2566000529491 2566000517394|HANAMKONDA - WARANGAL -2566000571450 2566000452765 2566001074288 2566001087444|KARIMNAGAR -2566000538064 2566000457015|MOTHKUR -2566000661961 2566000565292 2566000666872|MADHIRA -2566000496541|VEMULAWADA -2566000527685 2566000488856 2566000697243 2566001508444|MEHBOOBNAGAR -2566001158921 2566000698891 2566001351657|GADWAL -2566000479234|SURYAPET -2566000555481|KORUTLA -2566000383514 2566000423010 2566001188714|THORRUR -2566000483565 2566000522064 2566000489605 2566000573646|BHUPALPALLY -2566000410895 2566000582449 2566000574475 2566001441968|NARSAMPET -2566000393115|KAMAREDDY -2566000458004 2566001499918|SANGAREDDY -2566000562027 2566000582329 2566000582389|THALLADA -2566000529421|NALGONDA -2566000503070 2566000533153|MANUGURU -2566000533553|VIKARABAD -2566000526336|JANGAON -2566000569835 2566000556779|SHADNAGAR -2566000489265|MIRIYALGUDA -2566000557477**

**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

**Sd/-**
**Manager**
**AU Small Finance Bank Limited**

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరింపజేస్తాం

**రిటైర్డ్ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రభుత్వ పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు అందించడంతో పాటు వారి ప్రధాన డిమాండ్ల సమస్యలను పరిష్కరింపజేసేందుకు ప్రభుత్వంతో సంప్రదిస్తామని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం శాసన మండలి లో తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ డైరీ 2026 మరియు క్యాలెండర్ ని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవిష్కరించారు. రిటైరైన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయడంలేదని ఆయన దృష్టికి తీసుకురాగా, ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లో రాష్ట్ర అధ్యక్షులు గుంతకండ్ల దామోదర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంగా రెడ్డి, బి.ప్రహ్లాద రావు, సంఘ భాద్యులు పాల్గొన్నారు.

THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND IS NOT AN ANNOUNCEMENT OF PROSPECTUS AND DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES UNDER THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED (SEBI ICDR REGULATIONS). THIS PUBLIC ANNOUNCEMENT IS NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION, DIRECTLY OR INDIRECTLY OUTSIDE INDIA.
INITIAL PUBLIC OFFERING OF EQUITY SHARES ON THE MAIN BOARD OF THE BSE LIMITED (BSE) AND THE NATIONAL STOCK EXCHANGE OF INDIA LIMITED ('NSE', AND TOGETHER WITH BSE, 'THE STOCK EXCHANGES') IN COMPLIANCE WITH CHAPTER II OF THE SEBI ICDR REGULATIONS.

**PUBLIC ANNOUNCEMENT**

(Please scan this QR Code to view this Addendum)

aarvee

**AARVEE ENGINEERING CONSULTANTS LIMITED**

Our Company was originally incorporated as *'Aarvee Associates Architects Engineers & Consultants Private Limited'*, at Hyderabad, Andhra Pradesh as a private limited company under the Companies Act, 1956 pursuant to a certificate of incorporation issued by the Registrar of Companies, Andhra Pradesh at Hyderabad on February 28, 2005. Subsequently, the name of our Company was changed to *'Aarvee Engineering Consultants Private Limited'* pursuant to a Board resolution dated December 5, 2024 and a special resolution passed by the shareholders of our Company on December 17, 2024 and a fresh certificate of incorporation was issued by the Registrar of Companies, Central Processing Centre on January 8, 2025. Thereafter, our Company was converted into a public company pursuant to a special resolution passed by the Shareholders of our Company on January 20, 2025, and the name of our Company was changed to its present name *'Aarvee Engineering Consultants Limited'*, pursuant to a fresh certificate of incorporation was issued by the RoC on February 6, 2025. For details of changes in the name and registered office of our Company, see *'History and Certain Corporate Matters'* on page 335 of the Draft Red Herring Prospectus dated September 25, 2025 **(DRHP)** read with the Corrigendum to the Draft Red Herring Prospectus dated December 16, 2025 and Addendum to the Draft Red Herring Prospectus dated December 26, 2025.

**Registered and Corporate Office:** 8-2-5 Ravula Residency, Srinagar Colony, Main Road, Hyderabad – 500 082, Telangana, India;
**Contact Person:** Sugandha Khandelwal, Company Secretary and Compliance Officer; **Tel:** +91 40 4848 3446; **E-mail:** cs@aarvee.net; **Website:** www.aarvee.com;
**Corporate Identification Number:** U74200TG2005PLC045491

**OUR PROMOTERS: VENKATACHALA CHAKRAPANI REDLA, SNEHA REDLA AND REDLA NAGARJUN**

**INITIAL PUBLIC OFFER OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 10 EACH (EQUITY SHARES) OF AARVEE ENGINEERING CONSULTANTS LIMITED (COMPANY) FOR CASH AT A PRICE OF ₹[●] PER EQUITY SHARE (INCLUDING A SHARE PREMIUM OF ₹[●] PER EQUITY SHARE) (OFFER PRICE) AGGREGATING UP TO ₹[●] MILLION (OFFER) COMPRISING A FRESH ISSUE OF UP TO [●] EQUITY SHARES AGGREGATING UP TO ₹2,025.00 MILLION BY OUR COMPANY (FRESH ISSUE) AND AN OFFER FOR SALE OF UP TO 6,750,000 EQUITY SHARES AGGREGATING UP TO ₹[●] MILLION BY THE PROMOTER SELLING SHAREHOLDER (OFFER FOR SALE). THE OFFER SHALL CONSTITUTE [●] % OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY.**

**THIS OFFER INCLUDES A RESERVATION OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹10 EACH, AGGREGATING UP TO ₹[●] MILLION (CONSTITUTING UP TO 5% OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL) FOR SUBSCRIPTION BY ELIGIBLE EMPLOYEES (EMPLOYEE RESERVATION PORTION). OUR COMPANY IN CONSULTATION WITH THE BOOK RUNNING LEAD MANAGERS (BRLMS), MAY OFFER A DISCOUNT OF ₹[●] TO THE OFFER PRICE TO ELIGIBLE EMPLOYEES BIDDING IN THE EMPLOYEE RESERVATION PORTION (EMPLOYEE DISCOUNT). THE OFFER LESS THE EMPLOYEE RESERVATION PORTION IS HEREINAFTER REFERRED TO AS THE "NET OFFER". THE OFFER AND THE NET OFFER WOULD CONSTITUTE [●]% AND [●]%, RESPECTIVELY, OF OUR POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL.**

**OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS, MAY CONSIDER A PRE-IPO PLACEMENT OF EQUITY SHARES, AS MAY BE PERMITTED UNDER THE APPLICABLE LAW, AGGREGATING UP TO ₹405.00 MILLION PRIOR TO FILING OF THE RED HERRING PROSPECTUS WITH THE ROC. THE PRE-IPO PLACEMENT, IF UNDERTAKEN, WILL BE AT A PRICE TO BE DECIDED BY OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS. IF THE PRE-IPO PLACEMENT IS COMPLETED, THE AMOUNT RAISED PURSUANT TO THE PRE-IPO PLACEMENT WILL BE REDUCED FROM THE FRESH ISSUE, SUBJECT TO COMPLIANCE WITH RULE 19(2)(B) OF THE SCRR. THE PRE-IPO PLACEMENT, IF UNDERTAKEN SHALL NOT EXCEED 20% OF THE SIZE OF THE FRESH ISSUE. PRIOR TO THE COMPLETION OF THE OFFER, OUR COMPANY SHALL APPROPRIATELY INTIMATE THE SUBSCRIBERS TO THE PRE-IPO PLACEMENT, PRIOR TO ALLOTMENT PURSUANT TO THE PRE-IPO PLACEMENT, THAT THERE IS NO GUARANTEE THAT OUR COMPANY MAY PROCEED WITH THE OFFER OR THAT THE OFFER MAY BE SUCCESSFUL AND WILL RESULT INTO LISTING OF THE EQUITY SHARES ON THE STOCK EXCHANGES. FURTHER, RELEVANT DISCLOSURES IN RELATION TO SUCH INTIMATION TO THE SUBSCRIBERS TO THE PRE-IPO PLACEMENT (IF UNDERTAKEN) SHALL BE APPROPRIATELY MADE IN THE RELEVANT SECTIONS OF THE RED HERRING PROSPECTUS AND PROSPECTUS.**

**THE FACE VALUE OF EQUITY SHARES IS ₹10 EACH. THE OFFER PRICE IS [●] TIMES THE FACE VALUE OF THE EQUITY SHARES. THE PRICE BAND AND THE MINIMUM BID LOT WILL BE DECIDED BY OUR COMPANY IN CONSULTATION WITH THE BOOK RUNNING LEAD MANAGERS AND WILL BE ADVERTISED IN ALL EDITIONS OF THE [●], AN ENGLISH LANGUAGE NATIONAL DAILY WITH WIDE CIRCULATION, ALL EDITIONS OF [●], A HINDI LANGUAGE NATIONAL DAILY WITH WIDE CIRCULATION, AND [●] EDITION OF [●], A TELUGU LANGUAGE DAILY NEWSPAPER WITH WIDE CIRCULATION (TELUGU BEING THE REGIONAL LANGUAGE OF HYDERABAD, TELANGANA WHERE OUR REGISTERED OFFICE IS LOCATED), AT LEAST 2 WORKING DAYS PRIOR TO THE BID/OFFER OPENING DATE AND SHALL BE MADE AVAILABLE TO THE BSE LIMITED (BSE) AND THE NATIONAL STOCK EXCHANGE OF INDIA LIMITED (NSE, AND TOGETHER WITH THE BSE, THE STOCK EXCHANGES) FOR THE PURPOSE OF UPLOADING ON THEIR RESPECTIVE WEBSITES, IN ACCORDANCE WITH THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED (SEBI ICDR REGULATIONS).**

**NOTICE TO INVESTORS: ADDENDUM TO THE DRAFT RED HERRING PROSPECTUS**

Potential Bidders may note the following:

1. The DRHP, in particular the section titled '*Outstanding Litigation and Other Material Development*' beginning on page 498 of the DRHP, inadvertently did not include details of the following litigations involving one of our Independent Directors i.e., Padala Subbi Reddy:
   i. Padala Subbi Reddy, one of our Independent Directors, (**Petitioner**) had filed a Writ Petition bearing number 2719 of 2025 before the High Court of Judicature at Bombay (**Court**) against SEBI and Central Depository Services (India) Limited (**CDSL**) which was through an order of the Court dated December 8, 2025, disposed of as withdrawn. The Writ Petition was filed against (i) a letter issued by SEBI to the Petitioner dated September 11, 2019 alleging certain governance issues at CDSL during the Petitioners' tenure which were not in accordance with SEBI (Depositories and Participants) Regulations, 2018 and asking CDSL to initiate appropriate action against the Petitioner including invoking malus and clawback clause of the compensation policy of CDSL and holding back the deferred portion of variable component payable to the Petitioner for Fiscal 2019; and (ii) a letter issued by CDSL to the Petitioner *inter alia* informing the Petitioner that pursuant to directions received from SEBI, CDSL has decided to hold back the deferred portion of variable component payable to the Petitioner for Fiscal 2019 aggregating ₹ 2.86 million. The Writ Petition also *inter alia* alleges that Petitioner had sought various documents and information from CDSL to submit reply to these letters, however, these information and documents were not provided to the Petitioner and the Petitioners' request for re-consideration of the matter was also not addressed. The Petitioner in the Writ Petition *inter alia* prayed that the Court (i) issue a writ of mandamus or any other appropriate writ to quash and set aside letters dated October 13, 2020 and March 12, 2025 issued by SEBI; (ii) issue a writ of mandamus or any other appropriate writ to SEBI and CDSL to provide the documents sought in the matter (iii) issue a writ of mandamus or any other appropriate writ to SEBI and CDSL to provide an opportunity of hearing; and (iv) direct CDSL to deposit the Petitioners' deferred payment of variable compensation along with interest thereon with the Court. Subsequently, the Petitioner sought leave from the Court to withdraw the Writ Petition on the ground that CDSL has offered the Petitioner a personal hearing in relation to the grievances set out in the Writ Petition through email dated November 21, 2025. Accordingly, through an order of the Court dated December 8, 2025, the Writ Petition was disposed of as withdrawn.
   ii. Multi Commodity Exchange of India Limited (**MCX**) had awarded a software contract to a London-based firm, PSEB (also referred to as, PESB in certain documents) for a sum of approximately ₹ 190 million to develop software for spot trading platform. PSEB initiated arbitration proceedings before the Singapore International Arbitration Centre (**SIAC**) against MCX on the grounds of outstanding invoices, which was amicably settled and closed on December 21, 2021. A Writ Petition bearing number 2356 of 2022 was filed by Manoj K. Sheth (**Petitioner**) before the High Court of Madras at Chennai against MCX (**Respondent 1**), Mr. Saurabh Chandra (**Respondent 2**), one of our Independent Directors, Padala Subbi Reddy (**Respondent 3**) and SEBI (**Respondent 4**) (together, the **Respondents**) which is ongoing and currently at the hearing stage. The Writ Petition was filed alleging that there was fraud and misrepresentation in awarding the software contract to PSEB. The Petitioner, who was also shareholder of MCX, had addressed a letter to MCX containing six queries that he wished to be addressed at the Annual General Meeting (**AGM**) of which one query related to the arbitration proceeding that was initiated by PSEB before the SIAC. It is alleged against Padala Subbi Reddy, that he misrepresented the facts to shareholders at the AGM through his statement "all is well" in relation to the query. The Petitioner in the Writ Petition *inter alia* prayed that the Court (i) maintain status quo with every aspect concerning the software contract; (ii) interim order directing MCX to withhold 50% of the salary payable to Padala Subbi Reddy; (iii) interim order directing MCX not to bear the legal costs and litigation expenses of R2 and Padala Subbi Reddy; and (iv) issue a Writ of Mandamus or any appropriate writ directing SEBI to appoint an external audit agency. The Respondents have filed a joint reply in relation to the Writ Petition. The matter is currently pending before the Hon'ble High Court.

   The DRHP should be read to include the details of these 2 litigations as set out above.
2. Our Company has decided to remove the object '*Investment in our Subsidiary in India viz., SRA OSS India Private Limited (**SRA OSS**) towards further developing geospatial solutions and digital engineering technologies (Investment in SRA OSS) - Rent for office premises*' as disclosed in the '*Objects of the Offer*' beginning on page 123 of the DRHP and described more particularly on page 140 of the DRHP. Accordingly, the references of this object i.e., '*Investment in SRA OSS - Rent for office premises*' stands deleted from the relevant places in the DRHP.

   The information in this Addendum supersedes the information in the DRHP, to the extent inconsistent with the information in the DRHP. The DRHP stands amended to the extent above. The above changes should be read in conjunction with the DRHP.

   This Addendum does not reflect the changes that have occurred between the date of filing of the DRHP with the SEBI and the Stock Exchanges and the date hereof, and accordingly, does not include all the changes and / or updates that will be included in the Red Herring Prospectus and the Prospectus. The DRHP will be suitably updated, pursuant to the aforementioned changes, in the Red Herring Prospectus and the Prospectus, as and when filed with the RoC, the SEBI and the Stock Exchanges. All capitalized terms used in this Addendum shall, unless the context otherwise requires, have the same meaning as ascribed in the DRHP.

| BOOK RUNNING LEAD MANAGERS TO THE OFFER | | REGISTRAR TO THE OFFER |
|---|---|---|
| CENTRUM | AMBIT Acumen at work | KFINTECH |
| **Centrum Capital Limited**<br>Level -9, Centrum House, C.S.T. Road, Vidyanagari Marg, Kalina,Santacruz (E), Mumbai City, Mumbai – 400 098, Maharashtra, India.<br>**Telephone:** +91 22 4215 9000<br>**E-mail:** ipo.aarvee@centrum.co.in<br>**Investor grievance e-mail:** igmbd@centrum.co.in<br>**Website:** www.centrum.co.in<br>**Contact Person:** Sooraj Bhatia / Tarun Parmani<br>**SEBI Registration number:** INM000010445 | **Ambit Private Limited**<br>Ambit House, 449, Senapati Bapat Marg, Lower Parel, Mumbai – 400 013, Maharashtra, India.<br>**Telephone:** + 91 22 6623 3030<br>**Email:** aarvee.ipo@ambit.co<br>**Investor grievance e-mail:** customerservicemb@ambit.co<br>**Website:** www.ambit.co<br>**Contact Person:** Miraj Sampat/ Palak Mundra<br>**SEBI registration number:** INM000010585 | **KFin Technologies Limited**<br>Selenium Tower B, Plot No.31 & 32, Financial District Nanakramguda, Serilingampally, Hyderabad, Rangareddi – 500 032, Telangana, India.<br>**Tel:** +91 40 6716 2222/180 0309 4001<br>**E-mail:** aarvee.ipo@kfintech.com<br>**Website:** www.kfintech.com<br>**Investor grievance e-mail:** einward.ris@kfintech.com<br>**Contact Person:** M. Murali Krishna<br>**SEBI Registration Number:** INR000000221 |

For **AARVEE ENGINEERING CONSULTANTS LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
**Sugandha Khandelwal**
Company Secretary and Compliance Officer

Place: Hyderabad, Telangana
Date: January 9, 2026

**AARVEE ENGINEERING CONSULTANTS LIMITED** is proposing, subject to receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offering of its Equity Shares and has filed the DRHP dated September 25, 2025, with SEBI and the Stock Exchanges on September 26, 2025. The DRHP is available on the website of SEBI at www.sebi.gov.in, as well as on the websites of the Stock Exchanges i.e. BSE and NSE at www.bseindia.com and www.nseindia.com, respectively, on the website of the Company at www.aarvee.com; and on the websites of the BRLMs, i.e. Centrum Capital Limited and Ambit Private Limited at www.centrum.co.in and www.ambit.co, respectively. Any potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, see *'Risk Factors'* on page 35 of the DRHP and the RHP, when available. Potential investors should not rely on the DRHP for making any investment decision.

This announcement does not constitute an offer of the Equity Shares for sale in any jurisdiction, including the United States, and the Equity Shares may not be offered or sold in the United States absent registration under the US Securities Act of 1933 or an exemption from registration. Any public offering of the Equity Shares to be made in the United States will be made by means of a prospectus that may be obtained from the Company and that will contain detailed information about the Company and management, as well as financial statements. However, the Equity Shares are not being offered or sold in the United States.

Adfactors 726/26

## చమురు సుంకాల సెగ!

రష్యా నుంచి ముడి చమురును కొనుగోలు చేస్తున్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత కఠినమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. రష్యాతో ఇంధన వ్యాపారాన్ని కొనసాగిస్తున్న భారత్, చైనా వంటి దేశాల నుంచి అమెరికాకు వచ్చే వస్తువులపై ఏకంగా 500 శాతం సుంకాలు (టారిఫ్‌లు) విధించేలా రూపొందించిన "శాంక్షనింగ్ రష్యా యాక్ట్ 2025" బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉక్రెయిన్ యుద్ధానికి రష్యా చేస్తున్న ఖర్చును అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ ద్వైపాక్షక బిల్లును సెనేటర్ లిండ్సే గ్రాహం ప్రతిపాదించారు. అమెరికా మార్కెట్‌లోకి ప్రవేశించే ఇతర దేశాల ఉత్పత్తులపై ఇంత భారీ స్థాయిలో పన్నులు విధించడం అంతర్జాతీయ వాణిజ్య చరిత్రలోనే అతిపెద్ద పరిణామంగా మారుతోంది. ఈ 500 శాతం సుంకాల నిర్ణయం ప్రపంచ వాణిజ్య క్రమాన్ని అతలాకుతలం చేసే అవకాశం ఉంది. రష్యా ఇంధనంపై ఆధారపడే దేశాలు ఇప్పుడు అమెరికా మార్కెట్‌ను కోల్పోతాయా లేక ఇంధన కొరతను ఎదుర్కోవాలా అనే సంకటంలో పడ్డాయి. దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా సరఫరా గొలుసులు దెబ్బతినడమే కాకుండా, వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయి. ముఖ్యంగా అమెరికాకు ఎగుమతులు చేస్తున్న దేశాలు తమ ఆర్థిక ప్రయోజనాల కోసం రష్యాను దూరం పెట్టక తప్పని పరిస్థితిని ట్రంప్ సృష్టిస్తున్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కొత్త తరహా "ట్రేడ్ వారు (వాణిజ్య యుద్ధం) కు దారితీసే ప్రమాదం ఉంది.

భారత్ విషయానికి వస్తే, ఈ నిర్ణయం మన దేశానికి ఒక పెద్ద షాక్ అని చెప్పవచ్చు. భారత్ ప్రస్తుతం తన అవసరాల కోసం రష్యా నుండి పెద్ద ఎత్తున రాయితీ ధరకే చమురును దిగుమతి చేసుకుంటోంది. ఇప్పటికే భారత్ నుంచి అమెరికాకు వెళ్లే కొన్ని వస్తువులపై 50 శాతం వరకు టారిఫ్‌లు ఉన్నాయి, ఇప్పుడు అవి 500 శాతానికి పెరిగితే భారత్ నుంచి అమెరికాకు జరిగే ఐటీ సేవలు, ఫార్మా, టెక్స్‌టైల్స్ మరియు ఇతర ఎగుమతులు పూర్తిగా ఆగిపోయే ప్రమాదం ఉంది. అమెరికా భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి కావడంతో, ఈ సుంకాలు అమలులోకి వస్తే భారత స్టాక్ మార్కెట్లు కుప్పకూలడమే కాకుండా లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరయ్యే అవకాశం ఉంది. రష్యా నుంచి ముడి చమురును కొనుగోలు చేసే దేశాలపై 500 శాతం సుంకాలు విధిస్తామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం భారత్‌కు అత్యంత క్లిష్టమైన సవాలుగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో భారత్ తన దౌత్యపరమైన వ్యూహాలను మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మొదటిగా, భారత్ అమెరికాతో అత్యున్నత స్థాయి దౌత్య చర్చలు ప్రారంభించాలి. అమెరికా కొత్త రాయబారి సెర్గియో గోర్ మరియు ఇతర కీలక అధికారులతో సంప్రదింపులు జరిపి, 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఇంధన భద్రత ఎంత ముఖ్యమో వివరించాలి. భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండాలంటే చౌకగా లభించే చమురు అవసరమని, దీనిని కేవలం రాజకీయ కోణంలో చూడకూడదని అమెరికాను ఒప్పించాల్సి ఉంటుంది. అదే సమయంలో, కేవలం రష్యాపైనే ఆధారపడకుండా భారత్ తన ముడి చమురు వనరులను వైవిధ్యీకరించుకోవాలి. మధ్యప్రాచ్యం లేదా ఇతర ఉత్పత్తి దేశాల నుంచి సరఫరాను పెంచుకోవడం ద్వారా అమెరికా ఆగ్రహానికి గురికాకుండా జాగ్రత్తపడాలి. ఇప్పటికే రిలయన్స్ వంటి ప్రధాన సంస్థలు రష్యా నుంచి కొనుగోళ్లను తగ్గించడం వంటి చర్యలు భారత్ తన వాణిజ్య ప్రయోజనాలను కాపాడుకునే దిశగా అడుగులు వేస్తోందని సూచిస్తున్నాయి. కేవలం చమురు దిగుమతులు మాత్రమే కాకుండా, ఎగుమతుల విషయంలో కూడా భారత్ తన మార్కెట్‌ను విస్తరించుకోవాలి. అమెరికాపై అతిగా ఆధారపడటం వల్ల ఇటువంటి ఆంక్షలు తలెత్తినప్పుడు ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉంది, కాబట్టి యూరప్, ఆఫ్రికా మరియు ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం అత్యవసరం.

అంతేకాకుండా, అంతర్జాతీయ వేదికపై భారత్ తన వైఖరిని మరింత స్పష్టంగా మరియు ధైర్యంగా ప్రకటించాల్సిన సమయం ఆసన్నమైంది. సందిగ్ధంగా వ్యవహరించడం వల్ల అమెరికా ఒత్తిడి మరింత పెరిగే అవకాశం ఉన్నందున, జాతీయ ప్రయోజనాలే పరమావధిగా నిర్ణయాలు తీసుకోవాలి. ఈ పరిణామాలు భారత్–అమెరికా మధ్య దశాబ్దాలుగా ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఒక పెద్ద పరీక్షగా మారాయి. ఒకవైపు రష్యాతో ఉన్న చారిత్రక బంధాన్ని కాపాడుకుంటూనే, మరోవైపు అమెరికా వంటి అగ్రరాజ్యం విధించే భారీ ఆర్థిక ఆంక్షల నుండి దేశాన్ని రక్షించుకోవడంలో భారత విదేశాంగ మేధస్సు ప్రతిభ కనబరచాల్సి ఉంటుంది. ముమ్ముందు భారత్ ఎదుర్కొనే మరో ప్రధాన సవాలు చమురు ధరల పెరుగుదల వల్ల కలిగే ద్రవ్యోల్బణం. ఒకవేళ అమెరికా తన మొండి వైఖరిని వీడకుండా ఈ భారీ సుంకాలను అమలు చేస్తే, భారత్ తన దేశీయ మార్కెట్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. పునరుత్పాదక ఇంధన వనరులైన సౌర మరియు పవన విద్యుత్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయడం ద్వారా ఇంధన పరంగా స్వావలంబన సాధించడం భారత్ ముందున్న ఏకైక దీర్ఘకాలిక పరిష్కారం. ఈ సంక్షభాన్ని ఒక అవకాశంగా మార్చుకుని, ప్రపంచ దేశాల మధ్య తటస్థంగా ఉంటూనే తన ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకోవడమే భారత్ ముందున్న మార్గం.

ఇది కేవలం ఒక హెచ్చరిక మాత్రమే కాదు, ఇప్పటికే అమలులో ఉన్న 50 శాతం టారిఫ్‌లకు అదనం. దీనివల్ల భారతీయ ఐటీ కంపెనీలు, వస్త్ర పరిశ్రమ, మరియు ఫార్మా రంగాలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. ఉదాహరణకు, భారతీయ ఎగుమతిదారులు అమెరికా మార్కెట్‌లో వియత్నాం లేదా బంగ్లాదేశ్ వంటి దేశాలతో పోటీ పడలేరు. ఈ పరిస్థితుల్లో భారత స్టాక్ మార్కెట్లు ఇప్పటికే ఆందోళన చెందుతున్నాయి, ముఖ్యంగా ఎగుమతులపై ఆధారపడే కంపెనీల షేర్లు భారీగా పడిపోతున్నాయి. మరోవైపు, భారత్ ఈ ఒత్తిడికి తలొగ్గకుండా తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తోంది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మరియు ఉన్నతాధికారులు ఇప్పటికే అమెరికా సెనేటర్లతో చర్చలు జరుపుతున్నారు. రష్యా నుంచి ముడి చమురు దిగుమతులు ఇప్పటికే గణనీయంగా తగ్గాయని, డిసెంబర్ నాటికి ఈ దిగుమతులు గత మూడేళ్లలో కనిష్ట స్థాయికి చేరుకున్నాయని భారత్ దౌత్యపరంగా వివరిస్తోంది. రిలయన్స్ వంటి పెద్ద సంస్థలు ఇప్పటికే రష్యా నుంచి కొనుగోళ్లు ఆపివేయడం ద్వారా అమెరికాకు ఒక సానుకూల సంకేతాన్ని పంపే ప్రయత్నం చేస్తున్నాయి. అయినప్పటికీ, రష్యాతో ఉన్న చారిత్రక సంబంధాలను పూర్తిగా తెంచుకోవడం భారత్‌కు ఇష్టం లేదు. ఈ అంతర్జాతీయ రాజకీయ చదరంగంలో భారత్ ఇప్పుడు 'బ్యాలెన్సింగ్ యాక్ట్ చేస్తోంది. ఒకవైపు రష్యా నుంచి చమురు కొనుగోళు తగ్గిస్తూనే, మరోవైపు అమెరికా నుంచి ముడి చమురు దిగుమతులను పెంచుకుంటోంది. ఇది అమెరికాను సంతృప్తి పరచడమే కాకుండా, మన దేశ అవసరాలకు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా చూపిస్తుంది. ఈ 500 శాతం సుంకాల ముప్పు ముమ్ముందు భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందాలపై కూడా ప్రభావం చూపనుంది. అమెరికా తన మొండి వైఖరిని వీడకపోతే, భారత్ ఇతర ఐరోపా దేశాలు మరియు ఆగ్నేయాసియా మార్కెట్ల వైపు మళ్లక తప్పదు.

ఈ సంక్షభం భారత్‌కు ఒక పాఠాన్ని నేర్పుతోంది. కేవలం ఒక దేశం లేదా ఒక వనరుపై ఆధారపడటం ప్రమాదకరమని అర్థమవుతోంది. భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీ, సోలార్ ప్రాజెక్టులు మరియు స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయడం ద్వారా మాత్రమే భారత్ ఇటువంటి అంతర్జాతీయ ఆంక్షల నుండి శాశ్వతంగా బయటపడగలదు. ట్రంప్ విధిస్తున్న ఈ కఠిన ఆంక్షలు భారత్‌ను ఆర్థికంగా కొంత ఇబ్బంది పెట్టినప్పటికీ, భారత్ తన దౌత్య నైపుణ్యంతో ఈ సంక్షభాన్ని అధిగమించి, తన ఆర్థిక స్వయంప్రతిపత్తిని కాపాడుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# కృత్రిమ మేధ'కు పరిశోధన నిధులే శ్రీరామరక్ష!

- అగ్రశ్రేణి కృత్రిమ మేధ ఆవిష్కర్తలతో మోడీ సమావేశం
- దేశాన్ని ప్రపంచ సాంకేతిక కేంద్రంగా మార్చాలన్నదే లక్ష్యం
- భారత ఆర్థిక వ్యవస్థలో కీలకం కాబోతున్న సాంకేతికత
- కృత్రిమ మేధ రంగంలో నిరంతర ఆవిష్కరణలకు ప్రోత్సాహం
- ప్రతిభావంతులైన యువతను ఈ రంగం వైపు ఆకర్షించేలా స్కాలర్‌షిప్‌లివ్వాలి


తేజస్విని
హైదరాబాద్


భారతదేశాన్ని ప్రపంచ సాంకేతిక కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలోని అగ్రశ్రేణి కృత్రిమ మేధ ఆవిష్కర్తలతో సమావేశమయ్యారు. వచ్చే నెలలో జరగనున్న అంతర్జాతీయ కృత్రిమ మేధా సదస్సును పురస్కరించుకుని జరిగిన ఈ భేటీ, రాబోయే దశాబ్ద కాలంలో భారత ఆర్థిక వ్యవస్థలో ఈ సాంకేతికత పోషించబోయే కీలక పాత్రను స్పష్టం చేసింది. మన దేశంలోని యువ మేధస్సు ప్రపంచానికి దిక్సూచిగా నిలవాలని ప్రధాని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ప్రధానంగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడంపై సుదీర్ఘ చర్చలు జరిగాయి. విదేశీ సాఫ్ట్‌వేర్‌లపై ఆధారపడకుండా, భారతీయ భాషలు మరియు సంస్కృతికి అనుగుణంగా ఉండే సొంత మేధో నమూనాలను అభివృద్ధి చేయాలని ఆవిష్కర్తలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ క్రమంలో భారత ప్రభుత్వం కేవలం మార్గదర్శిగా మాత్రమే కాకుండా, ఒక బలమైన భాగస్వామిగా మద్దతు ఇస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు.

అయితే, ఈ మహత్తర ఆశయం నెరవేరాలంటే పరిశోధన రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టడం అనివార్యమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కృత్రిమ మేధ అనేది కేవలం ఒక సాఫ్ట్‌వేర్ మార్పు మాత్రమే కాదు, అది ఒక కొత్త పారిశ్రామిక విప్లవం. ఈ విప్లవంలో భారత్ అగ్రగామిగా నిలవాలంటే, ప్రభుత్వం మరియు ప్రైవేట్ సంస్థలు కలిసి పరిశోధన మరియు అభివృద్ధి నిధులను భారీగా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**పరిశోధన నిధుల పెంపు: ఎందుకు ? ఎలా?** కృత్రిమ మేధ రంగంలో నిరంతర ఆవిష్కరణలు జరగాలంటే మౌలిక సదుపాయాల కల్పన అత్యంత కీలకం. నేడు ప్రపంచవ్యాప్తంగా వాడుతున్న శక్తివంతమైన కంప్యూటర్లు మరియు చిప్ సెట్లు చాలా ఖరీదైనవి. మన దేశంలోని స్టార్టప్‌లు మరియు పరిశోధకులు అంతర్జాతీయ స్థాయి ప్రతిభను కలిగి ఉన్నప్పటికీ, సరైన వనరులు లేక వెనుకబడిపోతున్నారు. అందుకే ప్రభుత్వం నేరుగా నిధులు కేటాయించడం ద్వారా వారికి అవసరమైన యంత్ర సామగ్రిని అందుబాటులోకి తీసుకురావాలి. పరిశోధన నిధులను కేవలం ప్రభుత్వ బడ్జెట్ ద్వారానే కాకుండా, ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్య నమూనాల ద్వారా కూడా సమకూర్చవచ్చు. పెద్ద కార్పొరేట్ సంస్థలు తమ లాభాల్లో కొంత భాగాన్ని విశ్వవిద్యాలయాలలోని పరిశోధన కేంద్రాలకు మళ్లించేలా ప్రోత్సాహకాలు అందించాలి. దీనివల్ల అకడమిక్ పరిశోధనలకు మరియు పారిశ్రామిక అవసరాలకు మధ్య ఉన్న దూరం తగ్గుతుంది. విద్యార్థులు తరగతి గదుల్లో చేసే ప్రయోగాలు నేరుగా మార్కెట్లోకి వచ్చే ఉత్పత్తులుగా మారుతాయి.

మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం. మన దేశానికి ఉన్న ప్రత్యేకమైన సవాళ్లు, అంటే వ్యవసాయంలో దిగుబడి పెంచడం, మారుమూల ప్రాంతాలకు నాణ్యమైన వైద్యం అందించడం వంటి రంగాల్లో కృత్రిమ మేధను ఎలా వాడాలనే దానిపై పరిశోధనలు జరగాలి. దీనికోసం ప్రత్యేకంగా గ్రాంట్లు మరియు స్కాలర్‌షిప్‌లు ప్రకటించడం ద్వారా ప్రతిభావంతులైన యువతను ఈ రంగం వైపు ఆకర్షించవచ్చు.

దేశాల వారీగా మొత్తం పరిశోధన మరియు అభివృద్ధి ఖర్చు (అక్షరాల మొత్తం) ఈ పట్టిక ఒక దేశం పరిశోధనల కోసం ఖర్చు చేస్తున్న మొత్తం నగదును (బిలియన్ డాలర్లలో) సూచిస్తుంది.

| దేశం పేరు | మొత్తం పరిశోధన ఖర్చు (బిలియన్ డాలర్లలో) |
|---|---|
| అమెరికా | $823.4 |
| చైనా | $723.0 |
| జపాన్ | $183.5 |
| జర్మనీ | $131.5 |
| దక్షిణ కొరియా | $121.3 |
| యునైటెడ్ కింగ్‌డమ్ | $88.2 |
| భారతదేశం | $71.3 |
| ఫ్రాన్స్ | $ 64.7 |

అమెరికా మరియు చైనాలు ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్నాయి. ఈ రెండు దేశాలే ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధన వ్యయంలో అత్యధిక భాగాన్ని ఆక్రమిస్తున్నాయి. భారతదేశం కూడా ఈ జాబితాలో మొదటి పది దేశాల్లో ఉండటం గమనార్హమే అయినా ప్రస్తుత పోటీ ప్రపంచంలో అది సరిపోదు అన్నది కూడా ఒప్పుకోవాల్సిన సత్యమే.

**జీడీపీ శాతంగా పరిశోధన పెట్టుబడి (తీవ్రత) :** ఒక దేశం తన మొత్తం ఆర్థిక వ్యవస్థ (జిడిపి ) పరిమాణంతో పోల్చినప్పుడు ఎంత శాతం పరిశోధనలకు కేటాయిస్తుందో ఈ పట్టిక వివరిస్తుంది. ఇది ఆ దేశపు ఆవిష్కరణల పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది.

దేశం యొక్క ఆర్థిక పరిమాణంతో పోల్చినప్పుడు ఇజ్రాయెల్ ప్రపంచంలోనే అత్యధికంగా 6.3% నిధులను పరిశోధనలకు వెచ్చిస్తోంది. అంటే ఆ దేశం ఆవిష్కరణలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అర్థం. దక్షిణ కొరియా మరియు తైవాన్ వంటి ఆసియా దేశాలు కూడా ఈ జాబితాలో ముందున్నాయి. ప్రైవేట్ రంగం పాత్ర: ఈ పెట్టుబడులలో కేవలం ప్రభుత్వం మాత్రమే కాకుండా, ప్రైవేట్ రంగం కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా ఇజ్రాయెల్‌లో 92% పెట్టుబడులు ప్రైవేట్ సంస్థల నుండే వస్తున్నాయి. అమెరికాలో కూడా ప్రైవేట్ రంగమే పరిశోధనలకు ప్రధాన చోదక శక్తిగా ఉంది. భారత్ పరిస్థితి: మొత్తం ఖర్చులో భారత్ ఏ71.3 బిలియన్లతో మెరుగైన స్థానంలో ఉన్నప్పటికీ, జీడీపీ శాతంగా చూస్తే ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఆర్థిక వృద్ధి: ఏ దేశమైనా భవిష్యత్తులో అగ్రగామిగా ఎదగాలంటే పరిశోధన మరియు అభివృద్ధిపై

| దేశం పేరు | జీడీపీలో పరిశోధన ఖర్చు శాతం |
|---|---|
| ఇజ్రాయెల్ | 6.3% |
| దక్షిణ కొరియా | 5.0% |
| తైవాన్ | 4.0% |
| స్వీడన్ | 3.6% |
| అమెరికా | 3.4% |
| జపాన్ | 3.4% |
| బెల్జియం | 3.3% |
| స్విట్జర్లాండ్ | 3.3% |

పెట్టుబడులు పెంచడం అత్యంత ఆవశ్యకమని ఈ గణాంకాలు నిరూపిస్తున్నాయి.

**పరిశోధన నిధుల కేటాయింపు –లక్ష్యాలు** భారతదేశం ప్రస్తుతం తన జీడీపీలో దాదాపు 0.7% శాతం మాత్రమే పరిశోధనలకు వెచ్చిస్తోంది. అయితే, 2030 నాటి కి దీనిని కనీసం 2% శాతానికి పెంచాలనేది నిపుణుల సూచన. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన లక్ష కోట్ల రూపాయల పరిశోధన మరియు ఆవిష్కరణల నిధి ఈ దిశగా ఒక విప్లవాత్మక అడుగు. ఈ నిధిని కేవలం ప్రభుత్వ సంస్థలకే కాకుండా, ప్రైవేటు రంగంలోని లోతైన సాంకేతిక స్టార్టప్‌లకు తక్కువ వడ్డీతో దీర్ఘకాలిక రుణాల రూపంలో అందించాలి. నిధుల కేటాయింపులో పారదర్శకత ఉండాలి. అమెరికాలోని రక్షణ పరిశోధన సంస్థల తరహాలో, మన దేశంలో కూడా జాతీయ పరిశోధన ఫౌండేషన్ ద్వారా నిధులను నేరుగా ప్రతిభావంతులైన పరిశోధకులకు చేరవేయాలి. అధిక నష్టభయం ఉన్నప్పటికీ, సమాజంపై ఎక్కువ ప్రభావం చూపే ప్రాజెక్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మనం ప్రపంచ స్థాయి ఆవిష్కరణలను సొంతం చేసుకోవచ్చు. ఇది మన దేశ ఇంధన, రక్షణ రంగాలలో స్వయం సమృద్ధికి దోహదపడుతుంది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, పరిశోధన నిధులను కేవలం మెట్రో నగరాలకే పరిమితం చేయకుండా, ద్వితీయ మరియు తృతీయ శ్రేణి నగరాల్లోని విశ్వవిద్యాలయాలకు కూడా మళ్లించాలి. దీనివల్ల దేశవ్యాప్తంగా ఉన్న యువ మేధస్సుకు సరైన వేదిక లభిస్తుంది. ప్రభుత్వం ప్రతి ఏటా ఈ నిధుల వినియోగంపై ఒక బహిరంగ నివేదికను విడుదల చేయడం ద్వారా జవాబుదారీతనాన్ని పెంచవచ్చు మరియు ప్రజల్లో ఆవిష్కరణల పట్ల అవగాహన కల్పించవచ్చు.

**ప్రైవేట్ రంగం భాగస్వామ్యం – ప్రోత్సాహకాలు:**
ఇజ్రాయెల్ మరియు అమెరికా వంటి దేశాల్లో పరిశోధన నిధులలో అత్యధిక భాగం ప్రైవేట్ రంగం నుండే వస్తుంది. భారత్‌లో కూడా ఇదే సంస్కృతిని తీసుకురావాలి. కంపెనీలు పరిశోధనల కోసం చేసే ఖర్చుపై పన్ను మినహాయింపులను 200% శాతానికి పెంచడం ద్వారా కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించవచ్చు. దీనివల్ల కంపెనీలు తమ లాభాలను విదేశీ సాంకేతికతను కొనడానికి బదులు, స్వదేశీ ఆవిష్కరణలపై పెట్టుబడిగా పెడతాయి. పరిశ్రమలు మరియు విద్యాసంస్థల మధ్య సమన్వయం లోపించడం మన దేశంలో ఒక పెద్ద సమస్య. ఐఐటీలు వంటి విద్యాసంస్థల్లో జరిగే పరిశోధనలు నేరుగా పరిశ్రమల అవసరాలను తీర్చే విధంగా ఉండాలి. దీనికోసం పరిశ్రమలే స్వయంగా విశ్వవిద్యాలయాల్లో పరిశోధన ప్రయోగశాలలను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం భూమి మరియు విద్యుత్ రాయితీలను అందించాలి. ఈ సహకారం వల్ల సరికొత్త ఉత్పత్తులు త్వరగా మార్కెట్లోకి వస్తాయి. చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేక పరిశోధన గ్రాంట్లు మంజూరు చేయాలి. వీటికి భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టే శక్తి ఉండదు కాబట్టి, ప్రభుత్వం ఇచ్చే నిధులు వారిని కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేసేలా పురికొల్పుతాయి. పేటెంట్ నమోదు ప్రక్రియలో అయ్యే ఖర్చును ప్రభుత్వం భరించడం ద్వారా మరింత మంది యువకులు ఆవిష్కరణల వైపు అడుగులు వేస్తారు. ఇది ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి తోడ్పడుతుంది.

**మానవ వనరుల అభివృద్ధి –మౌలిక సదుపాయాలు :** సాంకేతికత ఎంత ఉన్నా, దానిని నడిపించే మేధస్సు లేకపోతే ప్రయోజనం ఉండదు. అందుకే ప్రభుత్వం ఉన్నత విద్య మరియు పరిశోధన చేసే విద్యార్థులకు ఇచ్చే ఫెలోషిప్ మొత్తాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పెంచాలి. దీనివల్ల మన దేశంలోని మేధావులు విదేశాలకు వెళ్లకుండా ఇక్కడే ఉండి పరిశోధనలు చేస్తారు. ప్రపంచ వ్యాప్తంగా పని చేస్తున్న భారతీయ శాస్త్రవేత్తలను తిరిగి దేశానికి పిలిపించి, వారికి ఇక్కడ అత్యాధునిక సౌకర్యాలు కల్పించాలి. మౌలిక సదుపాయాల విషయానికి వస్తే, కృత్రిమ మేధ పరిశోధనలకు అవసరమైన భారీ కంప్యూటర్లు మరియు గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రస్తుతం చాలా తక్కువగా ఉన్నాయి. ప్రభుత్వం ఇండియా ఏఐ మిషన్ ద్వారా భారీ ఎత్తున కంప్యూటింగ్ యూనిట్లను కొనుగోలు చేయాలని నిర్ణయించడం శుభపరిణామం. ఈ వనరులను ఒక జాతీయ క్లౌడ్ ద్వారా పరిశోధకులకు ఉచితంగా లేదా రాయితీ ధరకు అందుబాటులోకి తీసుకురావాలి. చివరగా, పాఠశాల స్థాయి నుండే ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంచాలి. అటల్ టింకరింగ్ ల్యాబ్స్ వంటి కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి, పిల్లలకు చిన్నతనం నుండే సమస్యలను పరిష్కరించే తత్వాన్ని అలవాటు చేయాలి. పరిశోధన అనేది కేవలం ల్యాబ్ లకే పరిమితం కాకుండా, ఒక జాతీయ సంస్కృతిగా మారినప్పుడే భారతదేశం ఆర్థికంగా మరియు సాంకేతికత పరంగా ప్రపంచ అగ్రగామిగా నిలుస్తుంది.




పరిశోధన నిధులను కేవలం సాంకేతిక రంగానికే పరిమితం చేయకుండా, సామాన్య ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక రంగాలకు మళ్లించాలి. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధను ఉపయోగించి నేల స్వభావం, వాతావరణ మార్పులు మరియు చీడపీడల గుర్తింపుపై పరిశోధనలు చేయాలి. దీనికోసం ప్రత్యేకంగా 'వ్యవసాయ–ఏఐ నిధి'ని ఏర్పాటు చేసి, రైతులకు ఉపయోగపడే చౌకైన సాంకేతికతను అభివృద్ధి చేయాలి. ఇది దేశ ఆహార భద్రతను పటిష్టం చేస్తుంది.

వైద్య రంగంలో కృత్రిమ మేధ వినియోగంపై నిధులను భారీగా పెంచాలి. తక్కువ ఖర్చుతో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో టెలి–మెడిసిన్ ద్వారా నాణ్యమైన చికిత్స అందించడం వంటి అంశాలపై దృష్టి సారించాలి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేలా మన దేశీయ డేటాతో పనిచేసే నమూనాలను రూపొందించాలి. దీనివల్ల సామాన్యుడికి ఆధునిక వైద్యం చేరువవుతుంది. విద్య మరియు నైపుణ్యాభివృద్ధికి నిధులను మళ్లించడం ద్వారా భవిష్యత్ తరాలను సిద్ధం చేయవచ్చు. ప్రతి విద్యార్థి యొక్క నేర్చుకునే సామర్థ్యాన్ని బట్టి పాఠ్యాంశాలను మార్చే 'వ్యక్తిగతీకరించిన అభ్యాస' సాధనాలను రూపొందించడానికి పరిశోధకులను ప్రోత్సహించాలి. దీనివల్ల చదువు మధ్యలో ఆపేసే వారి సంఖ్య తగ్గుతుంది మరియు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

**డేటా సార్వభౌమత్వం – నైతిక ప్రమాణాలు :** కృత్రిమ మేధ పరిశోధనల్లో నిధుల కంటే కీలకమైనది డేటా. మన దేశానికి చెందిన సమాచారం విదేశీ సర్వర్లలో నిక్షిప్తం కాకుండా, దేశీయంగానే భద్రపరచడానికి 'నేషనల్ డేటా సెంటర్ల' ఏర్పాటుకు నిధులు కేటాయించాలి. పరిశోధకులు తమ ప్రయోగాల కోసం నాణ్యమైన డేటాను పొందేలా 'డేటా ఎక్స్చేంజ్' విధానాన్ని తీసుకురావాలి. ఇది స్వదేశీ ఏఐ నమూనాల అభివృద్ధిని వేగవంతం చేస్తుంది.

అయితే, సాంకేతికత పెరిగేకొద్దీ దానివల్ల కలిగే ప్రమాదాలను కూడా అంచనా వేయాలి. కృత్రిమ మేధ వినియోగంలో నైతికత, పక్షపాతం లేని నిర్ణయాలు మరియు గోప్యతను కాపాడటానికి ప్రత్యేకంగా ఒక 'ఏఐ నైతిక మండలి'ని ఏర్పాటు చేయాలి. దీనిపై పరిశోధనలు చేయడానికి కూడా ప్రభుత్వం నిధులను కేటాయించాలి. సాంకేతికత మానవ విలువల పరిధిలోనే ఉండేలా చూడటమే ఈ పరిశోధనల ముఖ్య ఉద్దేశ్యం. తప్పుడు సమాచారం మరియు సైబర్ దాడులను అడ్డుకోవడానికి అత్యాధునిక రక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేయాలి. మన దేశ రక్షణ వ్యవస్థల్లో కృత్రిమ మేధను అంతర్భాగం చేయడం ద్వారా సరిహద్దు భద్రతను మరింత కట్టుదిట్టం చేయవచ్చు. ఇందుకోసం రక్షణ శాఖ మరియు ఐఐటీల మధ్య నిరంతర సమన్వయం ఉండేలా ప్రత్యేక నిధుల ఒప్పందాలు కుదుర్చుకోవాలి.

**'విశ్వగురు' భారత్ – ఒక విజన్ :** భారతదేశం 2047 నాటికి 'వికసిత్ భారత్‌'గా ఎదగాలంటే, కృత్రిమ మేధ రంగంలో మనం కేవలం వినియోగదారులుగా కాకుండా ఆవిష్కర్తలుగా మారాలి. నిన్నటి ప్రధాని మోదీ సమావేశం ఈ దిశగా ఒక స్పష్టమైన దిశా నిర్దేశం చేసింది. మేధో వలసను అరికట్టి, దేశీయ మేధస్సును దేశాభి వృద్ధికే వాడుకునేలా ఒక అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడం ఇప్పుడు మన ముందున్న తక్షణ కర్తవ్యం. ప్రపంచానికి భారత్ ఒక రోల్ మోడల్‌గా నిలవాలంటే, మన సాంకేతికత "అందరికీ అందుబాటులో, అందరికీ ప్రయోజనకారిగా" ఉండాలి. నిధుల పెంపు, ప్రైవేట్ భాగస్వామ్యం మరియు మౌలిక సదుపాయాల కల్పన అనే మూడు సూత్రాలతో ముందుకు వెళ్తే, భారతీయ ఏఐ విప్లవం ప్రపంచ ముఖచిత్రాన్ని మార్చేస్తుంది. వచ్చే నెలలో జరగబోయే సదస్సులో ఈ అంశాలపై మరిన్ని కీలక నిర్ణయాలు వెలువడతాయని దేశం ఆశిస్తోంది.

# వికసిత భారత్ శిక్ష అధిష్ఠాన్ బిల్ : అడుగు ముందుకు మూడు అడుగులు వెనక్కి

- స్వతంత్రత, ప్రాంతీయ వైవిధ్యం విద్యకు ప్రవేశం పై చర్చలకు అవకాశం
- మూడు ప్రత్యేక కౌన్సిళ్ళను విబిఎస్ఏ ప్రతిపాదించడం విశేషం
- ఉన్నత విద్యా సంస్థల కోసం కనీస విద్యా ప్రమాణాలపై దృష్టి సారింపు
- ప్రభుత్వ విధానాలకు అనుకూలం కాని విద్యా సంస్థలకు ఆర్థిక మద్దతు కరువు
- ప్రాంతీయ వైవిధ్యం మరియు స్థానిక అవసరాలు అణగారిపోతాయని ఆందోళన


డా. ముచ్చుకోట . సురేష్ బాబు,
9989988912


డిసెంబరు2025లో, భారత ప్రభుత్వం వికసిత భారత్ శిక్ష అధిష్ఠాన్ బిల్, 2025 ను ప్రవేశపెట్టింది. ఈ ప్రతిపాదన భారతదేశం యొక్క ఉన్నత విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి రూపొందించబడింది. ఈ బిల్, దేశవ్యాప్తంగా గవర్నెన్స్‌ను కేంద్రీకరించడానికి, నియంత్రణ ప్రక్రియలను సరళీకరించడానికి, విద్యా అత్యున్నత నిర్ధారించడానికి ఏకైక నియంత్రణ సంస్థను సృష్టించాలని లక్ష్యంగా ఉంటుంది. ఇది విద్యా దృశ్యాన్ని మార్చే ఆలోచనను ఇచ్చినప్పటికీ, ఈ బిల్ స్వతంత్రత, ప్రాంతీయ వైవిధ్యం విద్యకు ప్రవేశం పై చర్చలను ప్రేరేపించింది.

**వికసిత భారత్ శిక్ష అధిష్ఠాన్ బిల్ ఏమిటి?**
వికసిత భారత్ శిక్ష అధిష్ఠాన్ ఒక కొత్త అప్‌పెక్స్ బాడీగా స్థాపించబడుతుంది, ఇది మూడు కీలక నియంత్రణ సంస్థలు అయిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, మరియు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ పాత్రలను సమ్మిళితం చేస్తుంది. ఈ సమ్మిళిత నిర్ణయం ప్రస్తుతం ఉన్న నియంత్రణ వ్యవస్థ యొక్క క్లిష్టతను తగ్గించడానికి, కార్యాచరణలను సరళీకరించడానికి ఉద్దేశించబడింది. ఈ బిల్ మూడు ప్రత్యేక కౌన్సిళ్ళను విబిఎస్ఏ ప్రతిపాదిస్తుంది:వికసిత భారత్ శిక్ష వినియమాన్ పరిషత్ – విద్యా ప్రమాణాలను సమన్వయ పరచడం, నిర్వహించడం.వికసిత భారత్ శిక్ష గుణవత్తా పరిషత్ – స్వతంత్ర సంస్థగా, విద్యా ప్రమాణాలపై ఆధారపడి సంస్థలు గుర్తించడమే కాకుండా అంగీకారం ఇస్తుంది. వికసిత భారత్ శిక్ష మానక్ పరిషత్ ఉన్నత విద్యా సంస్థల కోసం కనీస విద్యా ప్రమాణాలను సెట్ చేయడం.ఈ కొత్త రూపకల్పన ప్రకారం, విద్యా సంస్థలు ప్రభుత్వ నియంత్రణ కు అనుగుణంగా పనిచేయడానికి సింగిల్ విండో ఇంటరాక్టివ్ సిస్టమ్ ను ఉపయోగించేందుకు టెక్నాలజీ ని ప్రోత్సహిస్తుంది, ఇది వారి విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించడంలో సహాయపడుతుంది.

**ఈ బిల్ ఎందుకు అవసరం?**
ప్రభుత్వం ప్రకారం, ఈ బిల్ భారతదేశంలో ఉన్నత విద్యా వ్యవస్థను 2020 జాతీయ విద్యా విధానంతో అనుగుణంగా మార్చడానికి అవసరమని చెబుతుంది. ఎన్ఇపి విద్యా స్వతంత్రత, అంతరికేత పాఠ్య కోర్సులు, పరిశోధన ఆధారిత విద్యను ప్రోత్సహిస్తుంది. యూజీసీ, ఏఐసిటీఈ, ఎన్సిటీఈ ను విబిఎస్ఏ లో విలీనం చేయడం భారతదేశంలో ఉన్నత విద్యా వ్యవస్థను మరింత సమన్వయ పరచడానికి, మళ్లీ కిందట ఉండే విధానాలకు సమర్థతను పెంచడానికి, పరిశోధన ఆవిష్కరణలు ప్రోత్సహించడానికి ఒక దశగా చూడబడుతుంది. అయితే, విమర్శకులు ఈ సమ్మిళితీకరణ వల్ల అధిక కేంద్రీకరణ వల్ల విద్యా సంస్థలు మరియు రాష్ట్ర ప్రభుత్వాల స్వతంత్రత బలహీనపడుతుందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్ విద్యా వ్యవస్థలో కార్పొరేటీకరణకి తోడ్పడేలా ఉండవచ్చని కూడా వారు ఆందోళన చెందుతున్నారు, ఎందుకంటే ఇది విద్యా సంస్థలను ప్రభుత్వ ప్రమాణాలను అనుసరించడానికి ప్రేరేపిస్తుంది, వీటి కారణంగా ప్రాంతీయ వైవిధ్యం మరియు స్థానిక అవసరాలు అణగారిపోతాయి.

**కేంద్రీకరణపై ఆందోళనలు:**
ఈ బిల్ ప్రభుత్వ నిర్వహణను సరళీకరించడానికి అని చెబుతున్న, దీని వల్ల కేంద్రీకృత శక్తి ఇతర రాష్ట్రాల ప్రాంతీయ విద్యా వ్యవస్థల ప్రత్యేక అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా వాటిని నిర్లక్ష్యం చేసే అవకాశం ఉంది. ఒకే పాఠ్యాంశం ఒకే పరీక్ష వ్యవస్థ అమలు చేయాలని ప్రతిపాదన, ప్రాంతీయ వైవిధ్యాన్ని లేకుండా ఒకే విధమైన విధానాన్ని అమలు చేసే అవకాశం కల్పిస్తుంది. ఇక్కడ, స్థానిక చరిత్ర, సంస్కృతి భాషలపై ప్రాధాన్యత తగ్గిపోతుంది. ఇది వివిధ రాష్ట్రాల విద్యా అవసరాలు పరిగణించకుండా ఒక సాధారణ పాఠ్యాంశాన్ని కేవలం అన్ని విద్యా సంస్థలపై అమలు చేయడం వివాదాస్పదంగా మారింది. ఈ బిల్ స్వయం నిధులు గల విద్యా సంస్థలు ఉండే అవకాశం కల్పిస్తుంది, దీని వల్ల ఫీజులు పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ నిధుల పర్యవేక్షణ కేంద్రీకరించబడడం, ప్రభుత్వ విధానాలకు అనుకూలం కాని విద్యా సంస్థలకు ఆర్థిక మద్దతు తగ్గుతుంది. క్రమంగా విద్యను ప్రవేటు ఆధీనంలోకి పంపి ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నారు. ఇది ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో నిధుల నష్టం పెరిగే ప్రమాదాన్ని కలిగిస్తుంది.




**భారతదేశంలోని ఉన్నత విద్యా వ్యవస్థలో సవాళ్లు:**
భారతదేశం ప్రపంచంలో మూడవ అత్యధిక ఉన్నత విద్యా వ్యవస్థను కలిగి ఉన్నప్పటికీ, పలు సవాళ్లను ఎదుర్కొంటుంది. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేటు దాదాపు 28% మాత్రమే ఉంది, ఇది జీ20 దేశాలలో టి కనిష్టమైనది. ఐఐటి, ఐఐఎం ప్రతిష్ఠాత్మక సంస్థలు తీవ్రమైన అధ్యాపకుల కొరతను ఎదుర్కొంటున్నాయి. భారతదేశం పరిశోధన వ్యయం 0.7% మాత్రమే, చైనా (2.4%) అమెరికాకు (3.5%) కంటే చాలా తక్కువ. భారతదేశ పరిశోధన రంగంలో అంగీకరించిన దేశాలతో పోటీ చేయడం లో సవాళ్లను ఎదుర్కొంటుంది. వికసిత భారత్ అధిష్ఠాన్ బిల్ ప్రభుత్వ నిర్వహణను సరళీకరించగలిగినప్పటికీ, కేంద్రీకరణ, కార్పొరేటీకరణ అంశాలు తీవ్ర ఆందోళనలను కలిగిస్తున్నాయి. రాష్ట్రాల స్వతంత్రతను అణచివేసి, ప్రైవేటీకరణని పెంచేలా ఉంటుంది. సమాన విద్యావకాశాలు దెబ్బతిని, ఫీజుల మోతతో నాణ్యమైన విద్య లేక నిర్వీర్యం లేని విద్య వ్యవస్థకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వికసిత భారత్ అధిష్ఠాన్ బిల్ గందరగోళంగా మారనున్నది.

## కోట్ల కొద్దీ ఓట్ల గల్లంతు సబబేనా?

ఎన్నికల సంఘం రాష్ట్రాల వారీగా ఓటర్ల జాబితాల్ని సవరించే కార్యక్రమం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరిట మొదలుబెట్టింది. ఇప్పుడు నడుస్తున్న రెండవ దశ లో ఒక్క ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోనే రెండున్నర కోట్ల మంది పేర్లు ముసాయిదా జాబితా నుంచి మాయమయ్యాయి. ఇంకో నెలరోజుల పాటు వాటిపై పునః పరిశీలన, అప్పీల్ జరిగి అసలు జాబితా తయారౌతుంది. ఇంతవరకూ రివిజన్ జరిగిన 12 రాష్ట్రాల్లో రద్దయిన ఓట్లు కోట్లలో ఉన్నాయి. అందులో, సంఖ్య పరంగా చూస్తే ఉత్తర ప్రదేశ్ మొదటి స్థానం, శాతాల పరంగా అయితే 18 శాతం తో రెండోస్థానం. దొంగ ఓట్లను, అనర్హుల ఓట్ల ను జాబితా నుంచి తొలగించడం మంచి పనే కానీ ఈ స్థాయిలో తొలగింపుల్లో తప్పులు దొర్లవంటే నమ్మడం కష్టం. ముఖ్యంగా ఈ రివిజన్ ప్రక్రియ కు కేటాయిస్తున్న టైమ్ తక్కువ. హడావిడిగా జరుగుతోంది. తొలగించబడిన అర్హులైన ఓటరు తన అర్హతను తానే నిరూపించుకుని ఓటు హక్కు పొందాల్సి ఉంటుంది. ఆ అవగాహన లేకపోయినా, సమయానికి అందుబాటులో లేకపోయినా ఆ వ్యక్తి అన్యాయంగా ఓటు హక్కు కోల్పోవడం జరుగుతుంది. కాబట్టి ఈ ప్రక్రియ ని సరళతరం చెయ్యాల్సిన అవసరం ఉంది. టైమ్ పెంచి, ఓటరు తాను నిరూపించుకునే బాధ్యతను తగ్గించి అధికారుల బాధ్యతను పెంచాలి. ఈ ప్రక్రియ కు సంబంధించిన వ్యాజ్యం సుప్రీంకోర్టు లో నడుస్తుంది. తమ వాదన ని బలపర్చుకుంటూ ఎన్నికల కమిషన్ చెప్పిందేమిటంటే పౌరుడు కాని విదేశీ ఎవరూ పొరపాటునైనా ఓటు హక్కు పొందకుండా చూడడం తమ రాజ్యాంగ విధి అని. నిజమే. కానీ ఆ పేరుతో కార్యక్రమం హడావిడిగా జరిగి, అర్హుడైన పౌరుడికి ఆ హక్కు దూరం కావడం కూడా రాజ్యాంగ స్ఫూర్తి కి వ్యతిరేకమే. లొసుగులుల్లేని ఓటర్ల జాబితా కోసం అనుసరించే ప్రక్రియ లోపరహితంగా, పౌరులకు సులభమైన రీతిలో ఉండాలి. ఒక పౌరుడు, ఒక ఓటు, ఒక విలువ అన్న రాజకీయ సమానత్వానికి అదే మొదటి మెట్టు.


డా.డీ.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931.

# బిజినెస్

## హైదరాబాద్‌లో వీకేర్ ఆధునిక సౌందర్య కేంద్ర ప్రారంభం



హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో వీకేర్ సంస్థ అత్యాధునిక కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించింది. ప్రముఖ నటి నివేతా పేతురాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా దక్షణ భారత విస్తరణలో కీలక ముందడుగు పడింది. భారతదేశపు తొలి మహిళా ట్రైకాలజిస్టు ఈ కరోలిన్ ప్రభా నేతృత్వంలో, ప్రధాన కార్యనిర్వాహకుడు ముకుందన్ సత్యనారాయణన్ మార్గదర్శకత్వంలో ఈ కేంద్రం వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన, శాస్త్రీయ ఆధారిత సౌందర్య సంరక్షణను అందించనుంది. కొరియన్ ప్రేరణతో రూపొందించిన ఒకే రోజులో ఫలితాలు చూపే ముఖ నిర్మాణ విధానం, కృత్రిమ మేధ ఆధారిత చర్మ విశ్లేషణ, లోతైన కొల్లాజెన్ ఉత్తేజం వంటి ఆధునిక పద్ధతులతో ఈ కేంద్రం దేశవ్యాప్తంగా సౌందర్య చికిత్సలకు కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతోంది.

## ప్రవాస భారతీయ దినోత్సవం ఘనంగా నిర్వహణ



జనవరి తొమ్మిదవ తేదీన భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా ప్రవాస భారతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విదేశాల్లో నివసిస్తున్న భారతీయులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశానికి మరియు ప్రపంచానికి మధ్య ప్రవాస భారతీయులు బలమైన వారధిగా వ్యవహరిస్తున్నారని వారు పేర్కొన్నారు. జెనీవా, సాంప్లో, భూటాన్ తదితర ప్రాంతాల్లో భారత దౌత్య కార్యాలయాలు వివిధ కార్యక్రమాలు నిర్వహించి, భారతీయుల సేవలను గుర్తించాయి. మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుంచి భారతకు తిరిగివచ్చిన సందర్భాన్ని స్మరిస్తూ జరుపుకునే ఈ రోజు, దేశ అభివృద్ధిలో ప్రవాస భారతీయుల పాత్రను గౌరవిస్తూ, వారి ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక కృషిని స్మరించుకునే విశిష్ట సందర్భంగా నిలుస్తోంది.

## ఐఐటీ బాంబే జనరేటివ్ ఏఐ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం




బెంగళూరులో జనవరి తొమ్మిదవ తేదీన భారతీయ సాంకేతిక సంస్థ బొంబాయి, అనువర్తిత కృత్రిమ మేధ కేంద్రం ఆధ్వర్యంలో జనరేటివ్ కృత్రిమ మేధపై ఐదు నెలల ఆన్‌లైన్ ధ్రువపత్ర కోర్సును ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. సంస్థ అధ్యాపకులే రూపకల్పన చేసిన ఈ కార్యక్రమం ప్రాయోగిక దృక్పథంతో కృత్రిమ మేధ మౌలికాంశాలు, భాషా నమూనాలు, ఆదేశాల రూపకల్పన, స్వంత సమాచారంతో నమూనాల అనుసరణ, కార్యప్రవాహ సాధనాల అభివృద్ధి వంటి అంశాలపై లోతైన అవగాహన కల్పిస్తుంది. వాస్తవ సమస్యలపై ప్రాజెక్టుల ద్వారా శిక్షణ అందించే ఈ కోర్సు పూర్తి చేసిన వారికి సంస్థ ధ్రువపత్రం అందజేయబడుతుంది. సాఫ్ట్‌వేర్ నిపుణులు, సమాచార విశ్లేషకులు, సాంకేతిక రంగ వృత్తిపరులు మరియు ఏ విభాగంలోనైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ కార్యక్రమానికి అర్హులు కాగా, భవిష్యత్తు వృత్తి అవకాశాలను విస్తరించే దిశగా ఇది కీలకంగా నిలవనుంది.

## హిమాలయ బేబీకేర్ కొత్త డీవీసీ ఆవిష్కరణ




హిమాలయ బేబీకేర్ శిశువుల తొలి శీతాకాలంలో కొత్త డిజిటల్ వీడియో కమర్షియల్ (డీవీసీ)ని ఆవిష్కరించింది. చలికాలంలో చల్లని, పొడి వాతావరణ నేపథ్యంతో రూపొందించిన ఈ ప్రచార చిత్రం తల్లిదండ్రులు తమ బిడ్డ మృదువైన చెంపలు, సున్నితమైన చర్మాన్ని ఎలా కాపాడుకుంటారో భావోద్వేగంగా చూపిస్తుంది. హమ్ హోనే హీ నహీ దేంగే అంటే ఎంత కఠినమైన వాతావరణం అయినా తన బిడ్డ చెంపలు మృదువుగానే ఉంటాయని ఇచ్చే ఒక భరోసా. భావోద్వేగాలు, రోజు వారీ జీవితానికి దగ్గరగా సహజత్వంతో రూపొందించిన ఈ చిత్రం హిమాలయ జెంటిల్ బేబీ లోషన్, జెంటిల్ బేబీ క్రీమ్ శిశువుల కోసం శీతాకాలంలో అవసరమైన ఉత్పత్తులు అన్న విషయాన్ని మరింత బలంగాఅబశ్రీశ్రీ చూపిస్తుంది. ఈ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ కంపెనీ బేబీకేర్ డైరెక్టర్ ఎన్వీ చక్రవర్తి మాట్లాడుతూ ఒక బిడ్డకు వచ్చే తొలి శీతాకాలం తల్లిదండ్రులలో ఎన్నో సందేహాలు, ఆందోళనలు కలిగిస్తాయన్నారు. ఈ డీవీసీ తల్లిదండ్రుల మనస్సులో ఉన్న భావోద్వేగాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు ఈ క్యాంపెయిన్ ద్వారా నెంబర్ వన్ డాక్టర్లు సూచించే బ్రాండ్ హిమాలయ బేబీకేర్ తల్లిదండ్రులకు ఒక నమ్మదగిన భాగస్వామిగా నిలుస్తుందని భరోసా ఇవ్వాలనుకుంటున్నామని తెలిపారు.

## ఆసియా తలసీమియా సదస్సు హైదరాబాద్‌లో నిర్వహణ




హైదరాబాద్‌లో జనవరి పది మరియు పదకొండు తేదీల్లో ఆసియా తలసీమియా సదస్సు నిర్వహించనున్నారు. తలసీమియా మరియు సికిల్ సెల్ సంస్థతో పాటు కమల ఆసుపత్రి పరిశోధనా కేంద్రం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, దేశం మరియు ఆసియా అంతటినుంచి వైద్యులు, ప్రజారోగ్య నిపుణులు, విధాన రూపకర్తలు, పరిశోధకులు, స్వచ్ఛంద సంస్థలు, రోగుల సంఘాలను ఒకే వేదికపైకి తీసుకొస్తోంది. తలసీమియా నివారణకు ప్రాధాన్యతనిస్తూ, ముందస్తు పరీక్షలు, జన్యు సలహాలు, రక్తదాన వ్యవస్థ బలోపేతం, గ్రామీణ ప్రాంతాల్లో చికిత్స అందుబాటు వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి మద్దతు ప్రకటించగా, దేశాన్ని రెండువేల ముప్పై ఐదిలోపు తలసీమియా రహితంగా మార్చాలనే దీర్ఘకాల లక్ష్యంతో ఈ సదస్సు కీలకంగా నిలవనుంది.

## ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ పండుగ పొదుపుల ప్రారంభం

ఫ్లిప్‌కార్ట్ సమూహానికి చెందిన హోల్‌సేల్ విభాగం తన సభ్యుల కోసం మకర సంక్రాంతి మరియు లోహ్రీ పండుగల సందర్భంగా ప్రత్యేక విక్రయోత్సవాన్ని జనవరి నాలుగవ తేదీ నుంచి జనవరి పదిహేనవ తేదీ వరకు నిర్వహిస్తోంది. ఈ పండుగ విక్రయాలు హోల్‌సేల్ మొబైల్ వినియోగ వేదికతో పాటు భౌతిక దుకాణాల్లో అందుబాటులో ఉండి, కిరాణా భాగస్వాములు మరియు వ్యాపార సభ్యులకు ఆహార పదార్థాలు, పానీయాలు, వ్యక్తిగత సంరక్షణ, గృహ సంరక్షణ మరియు దైనందిన అవసరాల వస్తువులపై ఎనభై శాతం వరకు పొదుపును అందిస్తున్నాయి. ఒకటి కొంటే ఒకటి ఉచితం, ప్రత్యేక ధర ఆఫర్లు, నగదు తిరిగి పొందే అవకాశాలు మరియు బహుమతి ఎంపికలతో ఈ విక్రయాలు రూపొందించబడి, తక్కువ పరిమాణాల్లోనే ఎక్కువ లాభాలు పొందేలా సభ్యులను శక్తివంతం చేస్తూ పండుగ కాలంలో వ్యాపార వృద్ధికి దోహదపడుతున్నాయి.

# బీఎస్ఈ మార్కెట్ భారీ నష్టాలతో ముగింపు



భారత స్టాక్ మార్కెట్‌లో బీఎస్ఈ సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. మార్కెట్ విలువ సుమారు రూ.7.69 లక్షల కోట్లు తగ్గి రూ.472.25 లక్షల కోట్లకు చేరింది. విదేశీ సంస్థాగత మదుపర్ల (ఎఫ్ఐఐ) అమ్మకాలు పెరగడం, అంతర్జాతీయ మార్కెట్లు ప్రతికూలంగా ఉండడం ప్రధాన కారణాలు. అమెరికా 500% సుంకాల బిల్లు, రష్యా ముడిచమురు ఆపకపోవడం వలన మార్కెట్‌పై 'బేర్' ప్రభావం చూపింది.

సెన్సెక్స్ 84,180.96 పాయింట్ల వద్ద, నిఫ్టీ 25,876.85 వద్ద ముగిసాయి. కొన్ని సూచీలు 26,000 స్థాయిని దిగువకు తాకాయి. ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, బీఎల్ వంటి కొన్ని కంపెనీలే లాభాల్లో ముగిశాయి.

టెక్, స్టీల్, ఎనర్జీ రంగంలో కూడా కొన్ని షేర్లు వృద్ధి సాధించాయి, కానీ మొత్తం మార్కెట్ నష్టంతో ఉంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ నాలుగురోజుల్లో సుమారు 8% నష్టపోయింది. భారీ యంత్రపరికరాల కంపెనీల షేర్లను చైనా నుండి పోటీ ఎదురవుతుందనే ఆందోళన డీలా చేసింది.

భెల్, ఏబీబీ ఇండియా, సీమెన్స్, ఎల్అండ్‌టీ, హిటాచీ వంటి కంపెనీలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎగుమతి ఆధారిత కంపెనీలు అమెరికా 500% సుంకాల హెచ్చరికల కారణంగా అమ్మకాలు తగ్గించాయి. గోకల్‌దాస్ ఎక్స్‌పోర్ట్స్, కేపీఆర్ మిల్, పెరల్ గ్లోబల్, అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్, అవంతి ఫుడ్స్ వంటి కంపెనీల షేర్లు 4--8% వరకు కుదలే ఉన్నాయి. మార్కెట్‌పై అంతర్జాతీయ, స్థానిక, మరియు విధాన పరమైన ఒత్తిడి ఒకేసారి ప్రభావం చూపింది.

భారీ యంత్రపరికరాల రంగం కూడా నష్టాల నుండి తప్పలేదు. భెల్, ఏబీబీ ఇండియా, సీమెన్స్, ఎల్అండ్‌టీ, హిటాచీ ఎనర్జీ షేర్లు 3--10% వరకు కుదలకుపోయాయి. చైనా కంపెనీల పై ఉన్న ఆంక్షలు తొలగించబడే అవకాశాలు ఉండటం, పోటీ పెరగడం పెట్టుబడిదారుల నమ్మకాన్ని ప్రభావితం చేసింది. ఇలాంటి పరిస్థితులు ఇతర ఎగుమతి ఆధారిత కంపెనీలకు కూడా ప్రభావం చూపాయి. కేపీఆర్ మిల్ 4.01%, పెరల్ గ్లోబల్ ఇండస్ట్రీస్ 7.9%, అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ 8.01%, అవంతి ఫుడ్స్ 8.49% వరకు నష్టపోయాయి. పెట్టుబడిదారులు అంతర్జాతీయ విధానాలపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉంది. రూపాయి విలువ కూడా డాలరుతో పోలిస్తే 7 పైసలు తగ్గి 89.94 వద్ద ముగిసింది. బ్రెంట్ ముడిచమురు ధర 2.55% పెరిగి 61.49 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. ఆసియా మార్కెట్లు దక్షణ కొరియా మినహా మిగతావన్నీ నష్టాల్లో ముగిశాయి.

ఈ అంతర్జాతీయ పరిస్థితులు భారత మార్కెట్‌పై నెగటివ్ ప్రభావం చూపాయి.

## యువతకు సాంకేతిక శిక్షణ కోసం శాంసంగ్-విశ్వవిద్యాలయ సహకారం



సమ్సంగ్ ఇండియా, మద్రాస్ యూనివర్సిటీతో భాగస్వామ్యమై, తమిళనాడులో సమ్సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రారంభించింది. ఈ కార్యక్రమం రాష్ట్ర యువతకు భవిష్యత్ సాంకేతిక నైపుణ్యాలు కల్పించడంలో లక్ష్యంగా ఉంది. ప్రారంభ కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు, డీన్లు, రిజిస్ట్రార్లు పాల్గొన్నారు. సాంకేతిక నైపుణ్యాల్లో యువతకు శిక్షణ ఇవ్వడానికి ఈ కార్యక్రమం ప్రత్యేకంగా ఏఐ, ఐఓటీ, బిగ్ డేటా, కోడింగ్ & ప్రోగ్రామింగ్ వంటి విభాగాలను కవర్ చేస్తుంది. 2025 నాటికి 10 రాష్ట్రాల్లో 20,000 మంది విద్యార్థులను శిక్షణ ఇవ్వడం లక్ష్యంగా పెట్టింది. తమిళనాడులో ఈ ఏడాదే 5,000 మంది విద్యార్థులు శిక్షణ పొందుతారు. మొదటి దశలో మద్రాస్ యూనివర్సిటీ లో 500 మంది విద్యార్థులు శిక్షణ పొందుతారు, తర్వాత యూనివర్సిటీకి అనుబంధ కళాశాలల నుండి 1,500 మంది విద్యార్థులు శిక్షణ పొందుతారు. కార్యక్రమం సామాజికంగా వెనుకబడిన మరియు సెమీ-అర్బన్ సమాజాలను లక్ష్యంగా చేసుకుని విస్తరిస్తుంది.

సమ్సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రారంభం 2022లో, 2024 నాటికి 6,500 మంది విద్యార్థులను శిక్షణ ఇచ్చింది. 2025 వరకు మొత్తం 26,500 మంది విద్యార్థులు లాభం పొందారు. కార్యక్రమంలో 44% మంది మహిళలు పాల్గొని, సాంకేతికతలో సమానత్వాన్ని ప్రోత్సహిస్తోంది.

సాంకేతిక శిక్షణతో పాటు, విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్, ప్లేస్‌మెంట్ సపోర్ట్ కూడా అందజేయబడుతుంది. శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో మరియు శామ్‌సంగ్ దోస్త్ వంటి కార్యక్రమాలతో సమ్సంగ్, యువతను నూతన సాంకేతికతకు సిద్ధం చేసే దిశలో దీర్ఘకాలికంగా కృషి చేస్తోంది.

# భవిష్యత్ ఫ్యాషన్‌ను ఊపిరి పీల్చిన సంచలనం



బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ 2025 గురుగ్రామ్, జైపూర్, కోల్‌కతా నగరాల్లో ఘనంగా ముగిసింది. ఈ టూర్ ప్రతి నగరంలో ఫ్యాషన్ అనుభవాలను కొత్త విధానంలో ప్రదర్శించి, ప్రేక్షకులను ఆకర్షించింది. గురుగ్రామ్‌లో 'భవిష్యత్ ఫ్యాషన్ల మానవీయ రోబోట్లు, హోలోగ్రాఫిక్ టెక్నాలజీ మరియు కౌచర్ కలయికతో ఒక భవిష్యత్తు దృశ్యాన్ని సృష్టించింది.

జైపూర్‌లో 'హై-ఒక్టేన్ కౌచర్ద ద్వారా మోటార్‌స్పోర్ట్ సౌందర్యాలను ఆధునిక దుస్తులతో మేళవించి, క్రోమ్ కారు రన్‌వే అనుభవం ద్వారా ప్రత్యేక ఆకర్షణ ఏర్పరిచారు. మిస్ యూనివర్స్ హరనాజ్ సందూ మరియు రాపర్ రాఫ్తార్ పాల్గొని, వేగవంతమైన ఫ్యాషన్ అనుభవాన్ని ప్రేక్షకులకు అందించారు. కోల్‌కతా సమాప్తిలో 'భవిష్యత్ క్రాఫ్ట ద్వారా సంప్రదాయ శిల్పకళలను ఆధునిక నమూనాల్లో పరిణమింపజేసి, హూగ్లీ నది పక్కన ఫ్యాషన్ థియేటర్ ను రూపొందించారు. అనామిక ఖన్నా మరియు ఇషాన్ అక్తర్ ప్రధాన ఆకర్షణ, ఫ్యాషన్ ఆలోచనలు కొత్త ప్రామాణికతగా మారుస్తూ, స్థానిక సాంప్రదాయాన్ని ఆధునికతతో సమన్వయించారు.

బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ద్వారా 2100కంటే ఎక్కువ ప్రేక్షకులు, ప్రముఖ డిజైనర్లు, సినీ, సాంస్కృతిక, సోషల్ మీడియా నాయకులు ఒక ప్రత్యేక వేదికకు చేరారు. ఈ టూర్ ద్వారా ఫ్యాషన్ కేవలం ప్రదర్శన కాదు, అది ముందుకు సాగే ఒక చలనశీల శక్తిగా మారిందని స్పష్టం చేసింది.

# హైదరాబాద్‌లో విజ్ఞానంతో శరీర రూపకల్పన క్లినిక్



వెక్యూరా రీస్కల్ప్ట్, శరీర రూపకల్పనలో ఒక కొత్త యుగాన్ని ప్రారంభిస్తూ, కూకట్‌పల్లి, హైదరాబాద్‌లో తన ఆధునిక క్లినిక్‌ను ప్రారంభించింది. ప్రముఖ నటీమణి, టెలివిజన్ వ్యక్తిత్వం డింపుల్ హయతి ముఖ్య అతిధిగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చెన్నైలో విజయవంతమైన ప్రవేశం తర్వాత, హైదరాబాద్‌లో వ్యూహాత్మకంగా ప్రవేశించడం వలన తదుపరి బెంగళూరులో విస్తరణకు దారితీస్తుంది.

వెక్యూరా రీస్కల్ప్ట్‌లో శాస్త్రప్రధాన దృష్టికోణం ప్రధానంగా ఉంటుంది. ప్రతి శరీర మార్పు, వ్యక్తిగత, సురక్షతమైన మరియు శాస్త్రీయంగా ఉండాలి అని వారు నమ్ముతారు. క్లినిక్‌లోని ప్రతి సాంకేతిక పరిజ్ఞానం ఎఫ్డిఏ ఆమోదం పొందినది, సిఇ సర్టిఫికేషన్ కలిగినది మరియు గ్లోబల్ క్లినికల్ ఫలితాలను పరిశీలించి ఎంచబడింది.

క్లినిక్ శాస్త్రీయ, రోగి-కేంద్రిత విధానంతో శరీర రూపకల్పనను మళ్లీ నిర్వచిస్తోంది. ఫ్యాట్ తగ్గింపు, మసిల్ టోనింగ్, చర్మం కట్టడం మరియు లింపాటిక్ ఆరోగ్యం వంటి అంశాలను 360 డిగ్రీల విధానంలో, వైద్య పరీక్షల ఆధారంగా నిర్వహిస్తుంది. హైదరాబాద్ క్లినిక్‌లో సెక్ఏ ఎంబీసీఏ 555, కూల్‌స్కల్ప్టింగ్, టెస్లా ఫార్మర్, ఎవాల్వ్ ఎక్స్, వీనస్ లెగసీ వంటి ఆధునిక పరికరాలు వినియోగించబడుతున్నాయి, ఇవన్నీ రోగి సౌకర్యం, సురక్షతత మరియు వ్యక్తిగత లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తాయి.

హైదరాబాద్‌లో ప్రారంభం ద్వారా, వెక్యూరా రీస్కల్ప్ట్ వైద్య నిబద్ధత, సాంకేతిక ఆధారిత డయాగ్నోస్టిక్స్, మరియు నాన్-సర్జికల్ ఆహ్లాదకర చికిత్సలో కొత్త ప్రమాణాన్ని సృష్టిస్తోంది. దక్షణ భారతదేశంలో విస్తరిస్తూ, శాస్త్రం, నిపుణ్యత మరియు రోగి భద్రతపై ఆధారపడి, శరీర రూపకల్పనలో క్రాంతి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుంది.

# గ్రాన్యూల్స్ ఏఎఫ్డీఏ ప్రత్యేక అనుమతితో ఎడిహెచ్‌డి ఔషధం

హైదరాబాద్ ఆధారిత గ్రాన్యూల్స్ ఫార్మాస్యూటికల్స్,ఇంక్., డైనవెల్ ఎక్స్ఆర్ జనరిక్ ఆంఫెటమైన్ ఎక్స్‌టెండెడ్-రిలీజ్ టాబ్లెట్ల కోసం యు.ఎస్.ఎఫ్డిఏ నుండి తాత్కాలిక అనుమతి పొందింది. ఎఫ్డిఏ 180-రోజుల ప్రత్యేక అనుమతిని కూడా ఈ ఉత్పత్తికి మంజూరు చేసింది, ఇది గ్రాన్యూల్స్ యొక్క అమెరికా మార్కెట్‌లో సంక్లిష్ట జనరిక్ ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో సామర్థ్యాన్ని సబబుగా నిర్ధారిస్తుంది. ఈ ఉత్పత్తి ఎడిహెచ్‌డి చికిత్సలో ఉపయోగించబడుతుంది మరియు అంచనానుసారంగా సుమారు 41 మిలియన్ డాలర్ల మార్కెట్ ఉంది.

గ్రాన్యూల్స్ ఇప్పటికే అడ్జెనిస్ ఎక్స్ఆర్-ఓడిటి జనరిక్ టాబ్లెట్ల కోసం ఎఫ్డిఏ నుండి తాత్కాలిక అనుమతి పొందిన విషయం, ఈ కొత్త అనుమతిని మరింత బలంగా నిర్ధారిస్తుంది. ఈ ఉత్పత్తికి ఒక్కమాత్రం ఒక అనుమతించబడిన జనరిక్ మరియు ఒక అధికారం పొందిన జనరిక్ మాత్రమే ఉన్నందున, మార్కెట్‌లో పెద్ద భాగాన్ని పొందే అవకాశాన్ని ఇస్తుంది. గణనీయమైన రెండు అనుమతులు కొద్ది వారాల మధ్య గ్రాన్యూల్స్ సబ్సిడియరీ నుండి లభించడం గొప్ప విజయంగా భావించవచ్చు.

డాక్టర్ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి, చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్, గ్రాన్యూల్స్ ఇండియా, ఎల్టీడీ., ఈ అభివృద్ధిపై వ్యాఖ్యానిస్తూ, 180-రోజుల ప్రత్యేక అనుమతితో ఉత్పత్తి, కంపెనీ యొక్క సంక్లిష్ట జనరిక్‌ల పోర్ట్‌ఫోలియో నిర్మాణంలో దీర్ఘకాలిక వ్యూహాన్ని నిర్ధారిస్తుందని చెప్పారు. ఇది సెంట్రల్ నర్వస్ సిస్టమ్ వైద్య రంగంలో స్థిరమైన స్థానాన్ని సాధించడంలో సహాయపడుతుంది.

గ్రాన్యూల్స్ తన తయారీ, నాణ్యత నియంత్రణ, మరియు గ్లోబల్ మార్కెట్లలో విస్తరణ ద్వారా సంక్లిష్ట ఫార్ములేషన్ అభివృద్ధిలో సామర్థ్యాన్ని చూపుతోంది. భారతదేశం, యుఎస్ఏ, స్విట్జర్లాండ్‌లో ఉన్న 11 ఉత్పత్తి కేంద్రాలు, ఎఫ్డిఏ, ఇయు జిఎంపి, డబ్ల్యూహెచ్ఓ జిఎంపి వంటి అనేక నియంత్రక అనుమతులతో, గ్రాన్యూల్స్ తన ఉత్పత్తులను 80o దేశాలకు పంపిస్తోంది. ఈ ఎఫ్డిఏ అనుమతితో, ఎడిహెచ్‌డి చికిత్సలో మరింత ప్రాముఖ్యత సాధించడానికి గ్రాన్యూల్స్ సిద్ధమవుతుంది.

## అనంతపుర్ణ స్టూడియోస్‌లో ఆసియాకు ప్రసిద్ధి కలిగిన రంగోలి నిపుణుడు చేరిక



నాగార్జున అక్కినేని నాయకత్వంలో ఉన్న అనపూర్ణ స్టూడియోస్ తన సృజనాత్మక బృందంలో ఆండ్రియాస్ బ్రూక్ల్ ను చేరుస్తోంది. జైలర్, సాక్రెడ్ గేమ్స్, ఢిల్లీ క్రైమ్ వంటి ప్రాజెక్టలతో ప్రసిద్ధి పొందిన బ్రూక్ల్, యూరోప్ మరియు ఆసియాలో 20 ఏళ్లకు పైగా అనుభవం కలిగి ఉన్న ప్రముఖ రంగోలి నిపుణుడు. అతను ఆధునిక రంగోలి పనితీరులలో పయనకారుడు, ఆసియాలో ఏసెస్ ను పెద్ద పిమానా మీద ప్రవేశపెట్టిన మొదటి రంగోలి నిపుణుడు.

బ్రూక్ల్ ఇండియాలోని మొదటి హెచ్‌డిఆర్ డాల్బీ విజన్ ఫీచర్ ఫిల్మ్‌ను నెట్‌ఫ్లిక్స్ కోసం రంగోలి చేసాడు. సీన్-రెఫర్డ్ రంగోలి విధానాన్ని ఉపయోగించి, దీర్ఘ-రూపకథల కోసం ఆధునిక హెచ్‌డిఆర్ మరియు కలర్-మ్యానేజ్డ్ పైప్‌లైన్‌లను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించాడు. అతని శ్రద్ధతో, పాతాల లోక్, జైలర్, సాక్రెడ్ గేమ్స్, మైదాన్, ఢిల్లీ క్రైమ్, దాకూ మహారాజ్ వంటి ప్రాజెక్టలలో సినిమాటిక్ టెక్స్చర్‌లను సమర్థంగా రూపొందించాడు, ఇది తర్వాత ఇండస్ట్రీలో విస్తృతంగా పాటించబడింది.

ఆండ్రియాస్ బ్రూక్ల్ చేరడం ద్వారా అనపూర్ణ స్టూడియోస్ తన ప్రపంచ-స్థాయి విజువల్ నైపుణ్యాన్ని, ఆధునిక ఇమేజింగ్ పనితీరులను, మరియు సృజనాత్మకతను మరింత బలోపేతం చేస్తుంది. స్టూడియో 50 ఏళ్ళ సినిమాటిక్ వారసత్వాన్ని సెలబ్రేట్ చేస్తూ, ప్రీమియం భారతీయ మరియు అంతర్జాతీయ ప్రొడక్షన్‌లకు సాంకేతిక మరియు సృజనాత్మక హబ్‌గా స్థానం పెంచుతుంది.

సుప్రియా యార్లగడ్డ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ, “అనపూర్ణ స్టూడియోస్‌లో సృజనాత్మక నైపుణ్యానికి మేము కట్టుబడి ఉన్నాము. ఆండ్రియాస్ బ్రూక్ల్ ను బృందంలోకి స్వాగతించడం గర్వంగా ఉంది,” అన్నారు. సిటిఓ సివి రావు, “అంతర్జాతీయ మరియు భారతీయ ప్రాజెక్టలలో ఉన్న అనుభవంతో అతను మా సృజనాత్మక దృష్టిని విస్తరించడంలో సహాయపడతాడు,” అని పేర్కొన్నారు.

# మహీంద్రా మానులైఫ్ నూతన ఇన్నోవేషన్ అవకాశాల ఫండ్

మహీంద్రా మానులైఫ్ మ్యూచువల్ ఫండ్, మహీంద్రా ఫైనాన్స్ మరియు మానులైఫ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ భాగస్వామ్యంతో, 'మహీంద్రా మానులైఫ్ ఇన్నోవేషన్ అవకాశాల ఫండ్ష ను ప్రారంభించింది. ఈ ఓపెన్-ఎండెడ్ ఈక్విటీ ఫండ్ ప్రధానంగా విప్లవాత్మక మరియు విఘాతం కలిగించే ఇన్నోవేషన్ అంశాలను అనుసరించే కంపెనీలలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలను అందించడమే లక్ష్యంగా ఉంది. న్యూ ఫండ్ ఆఫర్ జనవరి 9, 2026 నుండి ప్రారంభం, జనవరి 23, 2026 వరకు కొనసాగుతుంది. ఫండ్ ఫిబ్రవరి 2, 2026 నుండి సేల్స్ మరియు రీపర్చేజ్ కోసం తిరిగి తెరవబడుతుంది. ఫండ్ ప్రధానంగా ఇన్నోవేషన్ థీమ్‌ను అనుసరించే కంపెనీల ఈక్విటీ మరియు ఈక్విటీ-సంబంధిత సాధనాలలో 80%-100% పెట్టుబడులు చేస్తుంది. ఫండ్ విఘాతం కలిగించే మార్పులు మరియు ఉత్పత్తి, ప్రక్రియ, సేవ ఇన్నోవేషన్ ద్వారా పరిశ్రమలను మారుస్తున్న సంస్థలపై దృష్టి సారిస్తుంది. 0-20% పెట్టుబడులు ఇన్నోవేషన్ థీమ్‌కు చెందని కంపెనీలలో, అలాగే రియిట్‌లు, విదేశీ సెక్యూరిటీలు మరియు ఇన్విఐటి యూనిట్లలో పెట్టుబడులు చేయవచ్చు. ఫండ్ మేనేజ్‌మెంట్ శ్రీమతి. కిర్తి దాల్వి మరియు శ్రీ.రెంజిత్ శివరామ్ రాధాకృష్ణన్ చేపడతారు, వీరి 15-20 ఏళ్ల ఈక్విటీ పరిశోధన మరియు ఫండ్ మేనేజ్‌మెంట్ అనుభవం ఉంది. తయారీ, ఆర్థిక సేవలు, ఆరోగ్యం, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు మరియు స్వచ్ఛమైన శక్తి రంగాలలో ఇన్నోవేషన్ చేయు కంపెనీలు దీర్ఘకాలిక వృద్ధి సాధించగలవు. ఫండ్ ఈ విధమైన స్కేలబుల్, దీర్ఘకాలిక పొటెన్షియా ఉన్న సంస్థలను గుర్తించడంలో సహాయపడుతుంది.

## లక్నోలో అశోక్ లేలాండ్ హరిత కర్మాగారం ప్రారంభం



ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో అశోక్ లేలాండ్ సంస్థ పర్యావరణహిత రవాణాపై దృష్టి సారించిన అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ వాణిజ్య వాహన కర్మాగారాన్ని ప్రారంభించింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం, రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపునిచ్చింది. విద్యుత్ వాహనాల తయారీ ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కర్మాగారం సంవత్సరానికి వేలాది వాహనాలను ఉత్పత్తి చేయగల సామర్థ్యంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి దోహదపడనుంది. సౌరశక్తి వినియోగం, నీటి సంరక్షణ, శూన్య వ్యర్థ విధానాలతో రూపొందిన ఈ కేంద్రం, దేశంలో స్థిరమైన మరియు భవిష్యత్తు సిద్ధమైన రవాణా వ్యవస్థ నిర్మాణంలో అశోక్ లేలాండ్ నిబద్ధతను ప్రతిబింబిస్తోంది.

## శీతాకాలంలో ఆరోగ్యకరమైన దంత సంరక్షణ మార్గదర్శకం




శీతాకాలంలో చలి గాలి, తేమ లోపం మరియు నీటి వినియోగం తగ్గడం వల్ల దంత సున్నితత్వం, నోరు పొడిబారడం, చిగుళ్ల వాపు వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. చల్లని వాతావరణం ఎనామెల్‌ను సంకోచింపజేసి లోపలి సున్నితమైన భాగాలను ప్రభావితం చేస్తుంది. ఈ సమయంలో సరిపడా నీరు త్రాగడం, మృదువుగా బ్రష్ చేయడం, అతిగా వేడి పానీయాలను నివారించడం, నాలుక శుభ్రపరిచే అలవాటు పాటించడం ఎంతో అవసరం. ఆయుర్వేద మూలికలతో తయారైన దంత మంజనం శీతాకాలంలో ప్రత్యేకంగా ఉపయుక్తంగా ఉంటుంది, ఎందుకంటే అవి వాపును తగ్గించి, బ్యాక్టీరియా నియంత్రణలో సహాయపడుతూ నోటికి సహజ రక్షణను అందిస్తాయి. క్రమమైన సంరక్షణతో శీతాకాలంలో కూడా దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

## సుజుకి తొలి విద్యుత్ స్కూటర్ బుకింగ్స్ ప్రారంభం



సుజుకి మోటార్ సైకిల్ ఇండియా సంస్థ భారతదేశంలో తన తొలి విద్యుత్ స్కూటర్‌ను బుకింగ్స్‌కు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ స్కూటర్ నమ్మకమైన పనితనం, దీర్ఘకాలిక బ్యాటరీ జీవితం, సాఫీ వేగవృద్ధి మరియు నాణ్యమైన నిర్మాణంతో వినియోగదారులకు అనుకూలంగా రూపకల్పన చేయబడింది. ఆధునిక సాంకేతికతతో రూపొందిన ఈ వాహనం పర్యావరణహిత రవాణా దిశగా సంస్థ తీసుకున్న కీలక అడుగుగా నిలుస్తోంది. వివిధ ఆకర్షణీయ రంగుల ఎంపికలు, విస్తృత విక్రయ మరియు సేవా కేంద్రాలు, సౌకర్యవంతమైన ఛార్జింగ్ సదుపాయాలతో ఈ స్కూటర్ విద్యుత్ వాహనాలను ఎంచుకునే వినియోగదారులకు విశ్వాసాన్ని అందిస్తోంది. అదనంగా దీర్ఘకాల వారంటీ, కొనుగోలు హామీ, విశ్వాస బహుమతులు వంటి ప్రయోజనాలతో ఈ కొత్త స్కూటర్ భారత విద్యుత్ రవాణా రంగంలో కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తోంది.

## యశోభూమిలో ఐటీసీ హొటల్స్ లాంగ్-టర్మ్ లీజ్

న్యూఢిల్లీ, యశోభూమిలోని ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎక్సిబిషన్ సెంటర్ లిమిటెడ్ ద్వారా ఐటీసీ హొటల్స్‌కు భూమి దీర్ఘకాల లీజు ఆధారంగా కేటాయించబడింది. ఈ భూలో భాగంలో 5 స్టార్ హొటల్, ఆధునిక విందుల సదుపాయాలు, ప్రత్యేక భోజన కార్యక్రమాలు అభివృద్ధి చేయబడనున్నాయి. ఐటీసీ హొటల్స్ సుప్రసిద్ధ వంటకాలు మరియు సర్వీసు నాణ్యత ద్వారా అంతర్జాతీయ మైస్ పరిశ్రమలో యశోభూమి ప్రాధాన్యతను మరింత పెంపొందించేందుకు ఈ హొటల్ ప్రధాన పాత్ర పోషించనుంది. న్యూఢిల్లీ ఎన్‌సీఆర్‌లో ఇప్పటికే 10 హొటల్స్, 1599 గదులు కలిగి ఉన్న ఐటీసీ ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా గ్లోబల్ గెస్ట్‌లకు అద్భుతమైన అనుభవం అందించనుంది.

## రూ. 25 లక్షల బహుమతితో కోటక్ ఆల్ట్స్ కాటలిస్ట్ అవార్డ్స్ ప్రారంభం

ముంబైలో కోటక్ ఆల్టర్నేట్ ఆస్తి మేనేజర్స్ లిమిటెడ్ భారతదేశంలోని ఉత్తమ ఆర్థిక పోడ్‌కాస్ట్‌లను గౌరవిస్తూ రూ. 25 లక్షల బహుమతితో కోటక్ ఆల్ట్స్ కాటలిస్ట్ అవార్డ్స్ ప్రారంభించింది. ఈ అవార్డు యువ మరియు మొదటిసారి పెట్టుబడిదారులకు ఆర్థిక విషయాలను సులభంగా అర్థమయ్యేలా, నాణ్యమైన, విశ్వసనీయ కంటెంట్ సృష్టించే పోడ్‌కాస్ట్‌లను ప్రోత్సహించడానికి మరియు ఆర్థిక అవగాహనను పెంపొందించడానికి రూపొందించబడింది. అర్హత పొందిన కంటెంట్ యూట్యూబ్‌లో 2025 సంవత్సరంలో విడుదలైన ఎపిసోడ్‌లను 31 జనవరి 2026లోపు సమర్పించవలసి ఉంటుంది. జ్యూరీ ప్యానల్ సృజనాత్మకత, నాణ్యత మరియు ప్రేక్షకుల భాగస్వామ్యత ఆధారంగా విజేతలను ఎంచుకుంటుంది, తద్వారా భారతీయ పెట్టుబడి సంస్కృతిలో నాణ్యతకు కొత్త ప్రమాణాన్ని సృష్టిస్తుంది.

## హారియర్, సఫారీ కొత్త పెట్రోల్ ఇంజన్ ప్రారంభం




టాటా మోటార్స్ ప్రయాణికుల వాహనాలు హారియర్ మరియు సఫారీకి 1.5ఎల్ హైపెరియన్ టర్బో-జిడిఐ పెట్రోల్ ఇంజన్ తో కొత్త పెట్రోల్ వేరియంట్‌లను ప్రారంభించింది. హారియర్ ₹12.89 లక్షల నుండి, సఫారీ ₹13.29 లక్షల నుండి ప్రారంభమవుతోంది (ఎక్స్-షోరూం, న్యూ ఢిల్లీ). ఈ ఎస్‌యూవీలు అత్యుత్తమ ఇంధన సామర్థ్యాన్ని, నిశ్శబ్దమైన క్యాబిన్, ప్రీమియం డిజైన్, అధునాతన టెక్నాలజీ మరియు భద్రతతో (5-స్టార్ భారత్ ఎన్‌సిఎపి) అందిస్తాయి. 36.9 సెం.మీ. సినిమా ఇన్ఫోటైన్మెంట్, డాల్బీ అట్మాస్ ఆడియో, విజన్-ఎక్స్ ఇన్టిగ్రేటెడ్ డ్యాష్‌క్యామ్, విజన్‌సింక్ ఓఆర్‌విఎంలు వంటి ఫీచర్లు ప్రయాణాన్ని సౌకర్యవంతం చేస్తాయి. హైపర్-ఇఫీషియెంట్ పెట్రోల్ ఇంజన్ శక్తి, పనితీరు, ఇంధన సామర్థ్యం సమతౌల్యం కలిగి, సిటీ మరియు హైవే డ్రైవ్‌లకు సరిపోతుంది. ఇవి కొత్త వేరియంట్లు ప్రీమియం ఎస్‌యూవీ విభాగంలో హారియర్ మరియు సఫారీని ఆధునిక, ప్రీమియం, సాంకేతికంగా నిండి ఉన్న ఎంపికగా నిలిపాయి.

# ఖేలో ఇండియా బీచ్ గేమ్స్ 2026



ఖేలో ఇండియా బీచ్ గేమ్స్ 2026 లో సెపక్టక్రా ఫైనల్లో హర్యానా మహిళలు, ఢిల్లీ పురుషులు బంగారు పతకాలు గెలిచారు, బీహార్ రజతం సాధించింది. మహిళల బీచ్ సాకర్‌లో ఒడిశా, గుజరాత్ ఫైనల్‌లో సపర్ధిస్తాయి. బీచ్ వాలీబాల్‌లో తమిళనాడు మహిళలు, పురుషులు గోల్డ్ మెడల్ కోసం పోటీగా ఉన్నాయి. ఈ రెండో ఎడిషన్‌లో 1100 మంది క్రీడాకారులు వాలీబాల్, సాకర్, సెపక్టక్రా, కబడ్డీ, పెంచక్ సిలాట్, ఓపెన్ వాటర్ స్విమ్మింగ్, మల్లాఖంబ్, తగ్ ఆఫ్ వార్ వంటి ఎనిమిది క్రీడల్లో పాల్గొన్నారు. ఈ గేమ్స్‌లో మొత్తం 32 బంగారు పతకాలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

# సాయి ఉర్జా ఇండో వేంచర్స్ ఐపిఓ

నాగ్‌పూర్ కేంద్రంగా పనిచేసే సాయి ఉర్జా ఇండో వేంచర్స్ లిమిటెడ్ బీఎస్ఈ ఎస్ఎమ్ఈ ఎక్స్చేంజ్ నుంచి ప్రాథమిక ఐపిఓ ఆమోదం పొందింది. కంపెనీ 30,66,000 న్యూ షేర్లు మరియు 3,12,000 షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ద్వారా మొత్తం ఫండ్స్ సేకరించబోతోంది. ఈ నిధులను 8 కోట్లు వర్కింగ్ క్యాపిటల్, 6 కోట్లు రుణాల ముందస్తు చెల్లింపుకు, మిగిలినవి ఇతర కార్పొరేట్ అవసరాలకు ఉపయోగిస్తారు. 2012లో ప్రారంభమైన సంస్థ విద్యుత్, ఉక్కు, రసాయన పరిశ్రమలలో ఆపరేషన్ మరియు నిర్వహణ సేవలు అందిస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ₹65.52 కోట్లు ఆదాయం, ₹3.14 కోట్లు లాభం సాధించింది. కంపెనీ 2,469 మంది ఉద్యోగులతో 10 రాష్ట్రాల్లో సేవలందిస్తోంది.






# కాలుష్యం కోరల్లో భారత్

● 44 శాతం నగరాల్లో విషతుల్యమైన గాలి ● సీఆర్‌ఈఏ నివేదికలో సంచలన నిజాలు! ● టాప్ ప్లేస్‌లో అసోం, ఢిల్లీ
● ఎన్‌సీఏపీ జాబితాలో లేని మెజారిటీ నగరాలు ● రోడ్ల దుమ్ము దులపడానికే నిధులు ఖర్చు ● పరిశ్రమలను గాలికి వదిలేసిన వైనం

న్యూఢిల్లీ : భారతదేశంలో గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. దేశంలో ఏకంగా 44 శాతం నగరాలు దీర్ఘకాలికంగా తీవ్రమైన కాలుష్య కోరల్లో చిక్కుకున్నాయి. అయితే, ఇంతటి విపత్కర పరిస్థితుల్లోనూ కేవలం 4 శాతం నగరాలకు మాత్రమే 'జాతీయ స్వచ్ఛ గాలి కార్యక్రమం' కింద రక్షణ లభిస్తోందని 'సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ణ తన తాజా నివేదికలో పేర్కొంది. ఇది కేవలం తాత్కాలిక సమస్య కాదని, దేశంలో కాలుష్యం అనేది ఒక నిర్మాణాత్మకమైన సమస్యగా మారిపోయిందని ఆ సంస్థ హెచ్చరించింది.

సగం నగరాలు డేంజర్ జోన్‌లో

శాటిలైట్ డేటా ఆధారంగా సీఆర్‌ఈఏ దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించింది. దేశంలోని మొత్తం 4,041 నగరాల్లోని గాలి నాణ్యతను (పీఎం2.5 లెవల్స్) నిశితంగా పరిశీలించింది. ఇందులో ఏకంగా 1,787 నగరాలు ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు తేలింది. కరోనా ప్రభావిత 2020ని మినహాయించి, గత ఐదేళ్లుగా (2019-2024) ఈ నగరాల్లో కాలుష్యం జాతీయ ప్రమాణాలను మించిపోయింది. అంటే దేశంలోని 44 శాతం నగరాల ప్రజలు ప్రతిరోజూ విషాన్ని పీల్చుకుంటున్నారు.

అఋఘ్రస్తవ.జూఅస్త్ర

టాప్-3 కాలుష్య నగరాలు ఇవే

2025 అంచనాల ప్రకారం దేశంలో అత్యంత కాలుష్య నగరాల జాబితాను నివేదిక విడుదల చేసింది. దేశంలోనే అత్యంత కాలుష్య నగరంగా బైర్నిహాట్ (అసోం) నిలిచింది(100 ' ). దేశ రాజధాని ఢిల్లీ రెండో స్థానంలో ఉంది (96 'స్త్ర/ఎట). ఘజియాబాద్ (ఉత్తర్ ప్రదేశ్) మూడో స్థానంలో నిలిచింది (93 'స్త్ర/ఎట). వీటి తర్వాత నోయిడా, గురుగ్రామ్, గ్రేటర్ నోయిడా, భివాడి, హాజీపూర్, ముజఫర్‌నగర్, హాపూర్ నగరాలు టాప్-10లో ఉన్నాయి.

ప్రభుత్వ పథకం విఫలం?

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ణ క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని నివేదిక స్పష్టం చేసింది. కాలుష్యం బారిన పడ్డ 1,787 నగరాల్లో, ఎన్‌సీఏపీ జాబితాలో ఉన్నవి కేవలం 67 మాత్రమే. అంటే 96 శాతం కాలుష్య నగరాలను ఈ పథకం పట్టించుకోవడం లేదు. మొత్తం మీద కేవలం 130 నగరాలను మాత్రమే ఎన్‌సీఏపీ కవర్ చేస్తోంది. మెజారిటీ నగరాలు క్లీన్ ఎయిర్ యాక్షన్ ప్లాన్ పరిధికి దూరంగా ఉండిపోయాయి.

ఉత్తర్ ప్రదేశ్ పరిస్థితి దారుణం

రాష్ట్రాల వారీగా చూస్తే యూపీలో పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉంది. అత్యధికంగా 416 కాలుష్య నగరాలు ఉత్తర్ప్రదేశ్‌లోనే ఉన్నాయి. ఆ తర్వాత రాజస్థాన్ (158), గుజరాత్ (152), మధ్యప్రదేశ్ (143) ఉన్నాయి. పంజాబ్, బీహార్‌లలో చెరో 136 నగరాలు, పశ్చిమ బెంగాల్‌లో 124 నగరాలు కాలుష్యంలో మగ్గుతున్నాయి.

దుమ్ము దులపడానికే నిధులు

నిధుల వినియోగంలోనూ భారీ లోపాలు ఉన్నట్లు సీఆర్‌ఈఏ ఎత్తిచూపింది. ఎన్‌సీఏపీ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు రూ.13,415 కోట్లు విడుదల చేశారు. ఇందులో 74 శాతం నిధులు (రూ.9,929 కోట్లు) ఖర్చు చేశారు. కానీ ఇందులో 68 శాతం డబ్బును కేవలం రోడ్ల మీద దుమ్మును తొలగించడానికే వాడారు. వాహనాల కాలుష్య నివారణకు 14 శాతం, చెత్త దహన నివారణకు 12 శాతం వాడారు. అసలైన కాలుష్య కారకాలైన పరిశ్రమలు, ఇళ్లలో వాడే ఇంధనాల నియంత్రణకు 1 శాతం నిధులు కూడా కేటాయించలేదు.

పీఎం10లో ఢిల్లీనే టాప్

పీఎం10 కాలుష్యం విషయంలో ఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. ఢిల్లీలో జాతీయ ప్రమాణాల కంటే మూడు రెట్లు ఎక్కువ కాలుష్యం (197 'స్త్ర/ఎట) నమోదైంది. ఘజియాబాద్, గ్రేటర్ నోయిడా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఎన్‌సీఏపీ వల్ల కేవలం 23 నగరాల్లో మాత్రమే 40 శాతం మేర కాలుష్యం తగ్గింది. మరో 23 నగరాల్లో కాలుష్యం తగ్గకపోగా, బాగా పెరిగింది.

ఇలా చేస్తేనే మార్పు

సీఆర్‌ఈఏ విశ్లేషకుడు మనోజ్ కుమార్ పలు కీలక సూచనలు చేశారు. "శాస్త్రీయ పద్ధతిలో సంస్కరణలు తేవాలి. కేవలం దుమ్ము మీద కాకుండా, సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్ వంటి వాయువుల నియంత్రణపై దృష్టి పెట్టాలి. ఎన్‌సీఏపీ జాబితాను సవరించాలి. పరిశ్రమలు, విద్యుత్ కేంద్రాలపై కఠినమైన ఆంక్షలు విధించాలి" అని ఆయన సూచించారు.

# నా దగ్గర అమిత్‌షా పెన్‌డ్రైవ్‌లు ఉన్నాయ్

● ఏం చేయాలో బాగా తెలుసు ● నిరసన మార్చ్‌లో బిజేపీపై మమత నిప్పులు!



కోల్‌కతా పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో అనూహ్యం పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఐప్యాక్ కార్యాలయంలో ఈడీ సోదాలకు నిరసనగా, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జాదవ్‌పూర్ 8బీ నుంచి హజ్రా వరకు నిరసన మార్చ్‌లో పాల్గొన్నారు. హజ్రాలో మార్చ్ ముగిసిన తర్వాత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై మమత తీవ్రంగా విమర్శలు గుప్పించారు.

మమత మాట్లాడుతూ, 'బెంగాల్ మేల్కొంది, ప్రజల మద్దతు లభిస్తోంది. కార్యకర్తలే దగ్గరుండీ ఆందోళనలను నడిపించారు.

గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. రక్తం వచ్చేలా లాఠీ దెబ్బలు తిన్నాం. ఈ హజ్రాలోనే నేను కూడా దెబ్బలు తిన్నాను. నేను చాలాసార్లు దెబ్బలు తిన్నాను, శరీరమంతా గాయాలతోనే పని చేశాను. నన్ను ఎవరైనా కొట్టిన రోజున నేను పునర్జన్మ పొందుతాను' అని అన్నారు.

సర్ గురించి కూడా కేంద్రంపై మమత విమర్శలు గుప్పించారు. ఆమె మాట్లాడుతూ, 'హ×= విచారణకు పిలుస్తున్నారు, సమాచారం తీసుకుని రసీదు ఇవ్వడం లేదు, నాట్ ఫౌండింగ్ అని రాస్తున్నారు. 90 ఏళ్ల వృద్ధురాలిని ఎందుకు పిలుస్తున్నారు, సిగ్గు లేదా, జుమ్లా పార్టీ, అణచివేత పార్టీ, వ్యభిచార పార్టీ. బెంగాలీలో మాట్లాడితే బంగ్లాదేశీ అని అంటున్నారు, ఇక్కడ ఒక్క రోహింగ్యా కూడా కనిపించలేదు, మరి బెంగాల్‌పై దాడి ఎందుకు? ఎన్నికల సంఘంతో ఓట్లు దొంగిలించి ఇతర రాష్ట్రాల్లో గెలిచారు, ఎన్నికల సంఘాన్ని కూడా వదిలిపెట్టరు' అని అన్నారు.

అనంతరం బీజేపీకి మమత హెచ్చరికలు జారీ చేశారు.

ఆమె మాట్లాడుతూ, 'ఆరోగ్యంగా ఉన్న పులి కంటే గాయపడిన పులి ప్రమాదకరం. దేశ డబ్బును బయటకు తీసుకెళ్లారు, కానీ గ్రామస్తులకు డబ్బు ఇవ్వలేదు. నా డబ్బు నాకు ఇవ్వండి, ఇది పశ్చిమ బెంగాల్ డబ్బు. 4 సంవత్సరాలుగా ఆవాస్, నీరు, సర్వశిక్ష అభియాన్, మధ్యాహ్న భోజనం నిలిపివేశారు. ఒకరిని ఎన్నికల సంఘంలో కూర్చోబెట్టారు, ఆ వ్యక్తి కేంద్ర హోంమంత్రి కింద పనిచేశారు. ఢిల్లీలో మా ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు, పోలీసులు వారిని తీసుకెళ్లారు, ఇక్కడ ఎర్ర తివాచీలు పరిచారు' అని అన్నారు.

ఐ ప్యాక్ కార్యాలయంలో ఈడీ సోదాలను మమత అంగీకరించడం లేదు. ఆమె మాట్లాడుతూ, 'అన్ని ఏజెన్సీలను ఆక్రమించారు,

మహారాష్ట్ర, హర్యానా, బీహార్లను బలవంతంగా ఆక్రమించారు, ఇప్పుడు బెంగాల్‌ను కూడా బలవంతంగా ఆక్రమించాలని చూస్తున్నారు. పశ్చిమ బెంగాల్ పేరును భరించలేకపోతున్నారు, బెంగాల్ అంటే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, గుజరాత్‌లో కొడుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో హిందీ మాట్లాడే వారిపై దాడి జరగలేదు, మేము ఎప్పుడూ చేయలేదు.

మేము ఈ బీజేపీకి మర్యాద ఇస్తున్నాము, లేకపోతే నోటితో చెప్పను, నేను ఏమి చేస్తానో మీకు తెలుసు. మేము చేస్తే చాలా చేయగలం. బొగ్గు డబ్బు అమిత్ షా తింటారు, దేశద్రోహుల ద్వారా డబ్బు వెళుతుంది,

బీజేపీకి చెందిన దొంగ జగన్నాథ్ కూడా ఉన్నారు. జగన్నాథ్ ద్వారా, శుభేందు ద్వారా డబ్బు అమిత్ షా దగ్గరకు వెళుతుంది. నా దగ్గర అన్ని పెన్ డ్రైవ్‌లు ఉన్నాయి, అన్నీ బయటపెడతాను' అని అన్నారు.



# 'భారత విదేశాంగ విధానం ఊగిసలాడుతోంది'

● చైనా కంపెనీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల యోచనపై ఖర్గే ఫైర్ ● గల్వాన్‌లో అమరులైన సైనికులను మోడీ అవమానించారు
● చైనాకు భారత ప్రధాని క్లీన్‌చిట్ ఇచ్చారు ● ఇప్పుడు చైనా కంపెనీలకూ రెడ్ కార్పెట్ పరుస్తున్నారు ● ధ్వజమెత్తిన కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ : మోదీ సర్కారు విదేశాంగ విధానం ఊగిసలాడుతోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. విదేశాంగ విధానంలో స్థిరత్వం లేకపోవడం వల్ల దేశ ప్రజలు మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తోందని ఆయన మండిపడ్డారు. భారత ప్రభుత్వ కాంట్రాక్టుల కోసం చైనా కంపెనీలు బిడ్స్ దాఖలు చేయకుండా ఐదేళ్ల క్రితం అమల్లోకి తెచ్చిన పరిమితులను తొలగించాలనే కేంద్రం యోచనను ఖర్గే తప్పుపట్టారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ చేశారు.

మోదీ చెప్పిన దానికి భిన్నంగా పరిస్థితి

'దేశాన్ని తలవంచనివ్వను' అని ప్రధాని మోదీ చెప్పగా, ప్రస్తుత పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా కనిపిస్తోందని ఖర్గే ఫైర్ అయ్యారు. రెండు తాజా ఉదాహరణలను చూస్తే, చైనా కంపెనీలకు భారత ప్రభుత్వ కాంట్రాక్టుల కేటాయింపుపై ఐదేళ్లుగా ఉన్న బ్యాన్‌ను ఎత్తేసే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. చైనాకు క్లీన్ చిట్ ఇవ్వడం ద్వారా గల్వాన్‌లో భారత్ కోసం ప్రాణాలిచ్చిన వీర సైనికులను అవమానించేలా మోదీ వ్యవహరించారని విమర్శించారు. ఇప్పుడు చైనా కంపెనీలను భారత్‌లోకి ఆహ్వానించేందుకు మోదీ రెడ్ కార్పెట్ వేస్తున్నారన్నారు. ఈ విధమైన చర్యల ద్వారా చైనాపై తన ఆగ్రహం వట్టిదేనని ప్రధాని నిరూపించుకున్నారని ఖర్గే తెలిపారు.

ట్రంప్ వ్యాఖ్యలపై మోదీ మౌనం సరికాదు!

"రష్యా నుంచి భారత్ చమురును కొంటున్న అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోదీ మౌనం వహించడం సరికాదు. సరెండర్ అయ్యారు అనేందుకు అదొక సంకేతం లాంటిది. ట్రంప్ కళ్లలోకి కళ్లు పెట్టి మోదీ చూడలేకపోతున్నారు. అమెరికా అధ్యక్షుడిని 'సర్ణ అని భారత ప్రధాని సంబోధించడం కూడా సరెండర్ కావడం లాంటిదే. మా దృష్టిలో విదేశాంగ విధానం అంటే అన్నింటి కంటే దేశ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం. భారతదేశ అలీన విధానం, వ్యూహాత్మక స్వతంత్ర విదేశాంగ విధానాలకు నష్టాన్ని కలిగించేలా మోదీ సర్కారు వ్యవహరిస్తోంది. గడియారంలోని పెండ్యులమ్‌లా ఓసారి ఇటువైపునకు, మరోసారి అటువైపునకు భారత విదేశాంగ విధానం ఊగిసలాడుతోంది" అని ఖర్గే పేర్కొన్నారు.

గల్వాన్ నుంచి టియాన్‌జిన్ దాకా

2020 జూన్ 15న గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఆ ఘటనలో పలువురు భారత సైనికులు అమరులయ్యారు. దీంతో భారత ప్రభుత్వ కాంట్రాక్టుల కోసం బిడ్లు దాఖలు చేయకుండా చైనా కంపెనీలపై బ్యాన్‌ను అమల్లోకి తెచ్చారు. అమెరికాలో 2025 సంవత్సరం ఆరంభంలో ట్రంప్ సర్కారు ఏర్పడింది. అది వరుసపెట్టి భారత్‌పై దిగుమతి సుంకాలను బాదింది. దీంతో అమెరికాకు భారతదేశ దిగుమతులు బాగా పడిపోయాయి. ఈ నేపథ్యంలో 2024 అక్టోబరు 23న రష్యాలోని కజన్ నగరం వేదికగా భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ భేటీ అయ్యారు.

సరిహద్దు వివాదానికి తెరదించాలని, సైనిక ఉద్రిక్తతలను తగ్గించాలని ఇరువురు నిర్ణయించారు. గత సంవత్సరం(2025 ఆగస్టు 31 - సెప్టెంబరు 1) చైనాలోని టియాన్‌జిన్ వేదికగా షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) సదస్సుకు కూడా ప్రధాని మోదీ హాజరయ్యారు.

భారత్ వైఖరిలో మార్పునకు దారితీసిన పరిణామాలు

గత ఐదేళ్లలో ఈ విధంగా చోటుచేసుకున్న పరిణామాల ప్రభావం భారత విదేశాంగ విధానంపై పడిందని అంతర్జాతీయ వ్యవహారాల పరిశీలకులు అంటున్నారు. ఒకప్పుడు అమెరికాకు అత్యంత సన్నిహితంగా భారత్ మెలిగేది. కానీ ట్రంప్ సర్కారు వైఖరి కారణంగా సీన్ మారిపోయింది. ఆనాడు అమెరికాకు చేరువయ్యే ప్రయత్నంలో చైనా విషయంలో భారత్ కఠిన వైఖరిని తీసుకుంది.

ఇప్పుడు భారత్ స్నేహానికి విలువ ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా ట్రంప్ సర్కారు వ్యవహరిస్తుండటంతో మోదీ సర్కారు సైతం తన వైఖరిని మార్చుకుంది. చైనాతో వైరం కంటే స్నేహమే ప్రయోజనకరమనే భావనకు వచ్చింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వ కాంట్రాక్టుల కోసం పోటీపడే అవకాశాన్ని మళ్లీ చైనా కంపెనీలకు కల్పించాలనే అంశాన్ని మోదీ సర్కారు పరిశీలిస్తోంది.

# ట్రంప్‌ను సంతోషపరిచేందుకు నాశనమవుతున్నారు

● ఇరాన్ సుప్రీం ఖమేనీ ప్రసంగం ● ఇరాన్‌లో ఆందోళనలు ఉద్ధృతం- 45మంది మృతి
● ఆందోళనల నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం ఇంటర్‌నెట్, టెలిఫోన్ సేవలు బంద్

న్యూఢిల్లీ : ఇరాన్‌వ్యాప్తంగా జరుగుతున్న ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో టెహ్రాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ ప్రసంగాన్ని ప్రభుత్వ టీవీ ప్రసారం చేసింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను సంతోషపరిచేందుకు ఆందోళనకారులు తమ సొంత వీధులను నాశనం చేసుకుంటున్నారని మండిపడ్డారు. ఇరాన్ ప్రభుత్వ వర్గాలు ఆందోళనలు ఎంత తీవ్రంగా పరిగణిస్తున్నాయో ఖమేనీ ప్రసంగంతో వెల్లడైంది. ఈ ఆందోళనల నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం ఇంటర్‌నెట్, టెలిఫోన్ సేవలను నిలిపివేసింది. ఇరాన్ బహిష్కృత యువరాజు పిలుపు మేరకు గురువారం రాత్రి నుంచి ఈ ఉదయం వరకు ఆందోళనకారులు ర్యాలీ నిర్వహించారు. అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన ఉగ్రవాద ఏజెంట్లు పలు వాహనాలకు నిప్పు పెట్టడంతోపాటు హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని ఇరాన్ అధికారిక టీవీ ఛానల్ పేర్కొంది. ఈ ఘటనల్లో కొంతమంది చనిపోయినట్లు తెలిపింది.

ప్రభుత్వ వాహనాలు దహనం

మరోవైపు ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతోన్న నిరసనలు రోజురోజుకి తీవ్ర రూపం దాల్చుతున్నాయి. ప్రస్తుత పాలనకి వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపడుతున్నారు. గత వారం రోజులుగా ఉద్రిక్తతలు కొనసాగుతుండడంతో ప్రధాన నగరాలు అట్టుడికిపోతున్నాయి. ఈ ఆందోళనల్లో యువత చురుగ్గా పాల్గొంటున్నారు. అమెరికాలో తలదాచుకుంటున్న యువరాజు రెజా పహ్లావి పిలుపుతో నిరసనలు మరింత ఉధృతంగా మారాయి. ప్రభుత్వ వాహనాలను దహనం చేస్తున్నారు.

45మంది మృతి- 2వేల 270 మందికి గాయాలు

ఈ క్రమంలో ఇస్ఫాహాన్‌లోని ఇరాన్ ప్రభుత్వ మీడియా సంస్థ ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ బ్రాడ్‌కాస్టింగ్ భవనానికి ఆందోళనకారులు నిప్పంటించారు. కొన్నిచోట్ల రోడ్లను నిర్బంధించారు. ఈ నిరసనల్లో ఓ మహిళ నోటి నుంచి రక్తం కారుతున్నా ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తున్నట్లు ఉన్న వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఇరానియన్- అమెరికన్ జర్నలిస్ట్ మాసిహ్ అలీనెజాద్ ఈ వీడియోను పంచుకున్నారు. ప్రభుత్వానికి తాను భయపడనని గత 47 ఏళ్లుగా జీవచ్ఛవంలా బతుకుతున్నట్లు మహిళ ఆ వీడియోలో చెబుతున్నారు. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 45 మంది ప్రాణాలు కోల్పోగా 2వేల 270 మందికి పైగా నిరసనకారులను భద్రతాధికారులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఈ నిరసనల దృష్ట్యా ఇరాన్ ప్రభుత్వం ఇంటర్నెట్, అంతర్జాతీయ ఫోన్‌కాల్స్‌ను నిలిపివేసింది.

ప్రైవేటు కార్లు, ద్విచక్ర వాహనాలకు నిప్పు

తమ భవనంపై జరిగిన దాడిపై ఇరాన్ ప్రభుత్వ మీడియా స్పందించింది. అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన ఉగ్రవాదులు తమ భవనానికి నిప్పంటించారని ఆరోపించింది. నిరసనకారులను వారే రెచ్చగొడుతున్నారని ఆక్షేపించింది. ఆందోళనల్లో ప్రభుత్వ వాహనాలతో పాటు ప్రైవేటు కార్లు, ద్విచక్ర వాహనాలకు నిరసనకారులు నిప్పంటించారని మండిపడింది. పెరిగిన ధరలకు తోడు రికార్డు స్థాయిలో కరెన్సీ విలువ పతనం కావడంతో ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజధాని టెహ్రాన్‌లో ప్రారంభమైన ఆందోళనలు వివిధ ప్రాంతాలకు విస్తరించాయి. ర్యాలీల్లో ఇరాన్



సుప్రీంనేత ఖమేనీకి వ్యతిరేకంగా ప్రజలు నినాదాలు చేస్తున్నారు.

ఇరాన్కు ట్రంప్ వార్నింగ్

అంతకుముందు ఈ అల్లర్లపై మరోసారి స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు పంపారు. ఆందోళనలు అణిచివేసేందుకు నిరసనకారులను చంపాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్ హెచ్చరించారు. అలాంటి పరిస్థితి వస్తే అమెరికా తీవ్ర చర్యలు తీసుకుంటుందన్నారు. ఇరాన్‌లో ఆందోళనలు చెలరేగినప్పుడు ఆ దేశాధికారులు వాటిని అణగదొక్కాలనుకోవడం సాధారణమన్న ట్రంప్, ఈసారి కూడా అలాగే చేస్తే తాము జోక్యం చేసుకుంటామన్నారు. ఈ ఆందోళనలు కారణంగా సంభవించిన మరణాలను ప్రస్తావించిన ట్రంప్, అవి నిరసనల సమయంలో తొక్కిసలాట వల్ల జరిగినవని పేర్కొన్నారు. ఇందుకు ఎవరినీ బాధ్యులను చేయలేమని వెల్లడించారు.



# వచ్చే వారం అమెరికాకు వెనెజువెలా విపక్ష నేత

మచాడో వాషింగ్టన్‌కు రానున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడి

వెనుజులా : వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కోరినా మచాడో వచ్చే వారం వాషింగ్టన్ డీసీలో పర్యటించే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఈ పర్యటనలో తాను మరియా మచాడోను కలుస్తానని వెల్లడించారు. ఓ న్యూస్ ఛానల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "వెనెజువెలా విపక్ష నాయకురాలు మరియా మచాడో వచ్చే వారంలో వాషింగ్టన్ డీసీకి వస్తున్నారు. ఆమెను కలవడానికి నేను ఎదురుచూస్తున్నాను. ఆమె కూడా నన్ను కలవాలనుకుంటున్నారని విన్నాను. మచాడోతో జరగబోయే ఈ సమావేశం తమ మధ్య జరిగే మొదటి సంభాషణ అవుతుంది. గతేడాది అక్టోబర్‌లో మచాడో నోబెల్ శాంతి బహుమతి పొందిన తర్వాత ఆమె నాతో మాట్లాడలేదు. ఈ విషయాన్ని ఆమే స్వయంగా చెప్పారు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

అయితే ఇటీవలే విలేకరుల సమావేశంలో వెనెజువెలాలో మచాడో రాజకీయ స్థానంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. మచాడోను ట్రంప్ చాలా మంచి మహిళగా అభివర్ణించారు. కానీ వెనెజువెలాను నడిపించడానికి అవసరమైన మద్దతు, గౌరవం గానీ ఆ దేశంలో ఆమెకు లేదన్నారు. ఇప్పుడు తాజాగా వాషింగ్టన్కు రానున్న మచాడో తాను కలుస్తానని ట్రంప్ వ్యాఖ్యానించడం గమనార్హం.

ఆ దేశంలో కుప్పకూలిన ప్రజాస్వామ్య వ్యవస్థలు : ట్రంప్

వెనిజువెలాలో ప్రజాస్వామ్య వ్యవస్థలు కుప్పకూలాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభిప్రాయపడ్డారు. కాబట్టి ఆ దేశాన్ని పునర్ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం వెనెజువెలాలో ఎన్నికలు నిర్వహించే పరిస్థితులు లేవని అన్నారు. శుక్రవారం వైట్ హౌస్లో చమురు కార్యనిర్వాహకులతో సమావేశమవుతానని చెప్పారు. వెనెజువెలా చమురు పరిశ్రమను పునరుద్ధరించడంలో ఇంధన కంపెనీలకు కీలక పాత్ర ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు. వెనిజువెలా ఇంధన మౌలిక సదుపాయాలను పునరుద్ధరించే బాధ్యత ఇంధన కంపెనీలదేనని స్పష్టం చేశారు. "ఇంధన కంపెనీలు మొత్తం చమురు మౌలిక సదుపాయాలను పునర్నిర్మిస్తారు. అందుకోసం కనీసం 100 బిలియన్ డాలర్లు ఖర్చు చేయబోతున్నాయి" అని ట్రంప్ స్పష్టం చేశారు. అలాగే మంగళవారం కూడా ట్రంప్ వెనెజువెలాలోని చమురు గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. వెనెజువెలా అమెరికాకు 30- 50 మిలియన్ బ్యారెళ్ల చమురును అప్పగించనుందని, ప్రస్తుత ధరల ప్రకారం ఈ ఒప్పందం విలువ 2.8 బిలియన్ డాలర్ల వరకు ఉండవచ్చని పేర్కొన్నారు.

# అమెరికాతో పరస్పర ప్రయోజనకర ట్రేడ్ డీల్‌కు రెడీ

● గతేడాది ఫిబ్రవరి 13 నుంచి ఇరుదేశాలు చర్చలు
● కొన్నిసార్లు ఒప్పందం ఖరారు దశ దాకా చేరామన్న విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ : పరస్పర ప్రయోజనకరంగా ఉండే వాణిజ్య ఒప్పందాన్ని అమెరికాతో కుదుర్చుకునేందుకు భారత్ సిద్ధమని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. దీనిపై గతేడాది ఫిబ్రవరి 13 నుంచి ఇరుదేశాలు చర్చలు జరుపుతున్నాయని, కొన్నిసార్లు ఒప్పందం ఖరారు దశ దాకా చేరామని ఆయన తెలిపారు. ఈ చర్చలకు తప్పుడు వ్యాఖ్యానాన్ని జోడిస్తూ దుష్ప్రచారం జరిగిందన్నారు. శుక్రవారం రోజు ఢిల్లీలో భారత విదేశాంగ శాఖ వారాంతపు మీడియా సమావేశంలో ఈ వివరాలను రణధీర్ జైస్వాల్ చెప్పారు.

సమతూకంగా, పరస్పర ప్రయోజనకరంగా ఉండే వాణిజ్య ఒప్పందం కోసం గత ఏడాది కాలంగా వివిధ విడతల్లో అమెరికా, భారత్ సంప్రదింపులు జరుపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దీర్ఘకాలిక అనుబంధాన్ని కలిగిన భారత్, అమెరికా ఆర్థిక వ్యవస్థల మధ్య వీలైనంత త్వరగా ట్రేడ్ డీల్ జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. 2025లో వివిధ సందర్భాల్లో 8 సార్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని మోదీ ఫోన్ కాల్ సంభాషణల్లోనూ వాణిజ్య ఒప్పందంలోని పలు అంశాలు చర్చకు వచ్చాయని రణధీర్ జైస్వాల్ తెలిపారు. ద్వైపాక్షిక భాగస్వామ్యం బలోపేతంపైనా వారు చర్చించారన్నారు.

# 500 అడుగుల లోయలో పడ్డ బస్సు

● హిమాచల్‌ప్రదేశ్ సిర్మౌర్ జిల్లాలో ఘటన
● 9 మంది మృతి- 40 మందికి పైగా గాయాలు



షిల్లాంగ్ : హిమాచల్‌ప్రదేశ్ సిర్మౌర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేట్ బస్సు లోయలో పడి 9 మంది మృతి చెందారు. 40 మందికిపైగా గాయపడ్డారు. శిమ్లా నుంచి కుప్వికి వెళ్తున్న బస్సు హరిపుర్‌ధర్ దగ్గర అదుపుతప్పి 500 అడుగుల లోయలో పడింది.

ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రులను బస్సు లోపల నుంచి బయటకు తీశారు. అనంతరం అక్కడికి చేరుకున్న సహాయక సిబ్బంది గాయపడ్డ వారిని సమీప ఆస్పత్రులకు తరలించారు. ఈ ఘటనపై హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# 'హేజల్‌నట్'తో ఉక్రెయిన్‌లో అలజడి..

అత్యాధునిక క్షపణిని ప్రయోగించిన రష్యా



మాస్కో: రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్రమయ్యాయి. ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులకు పాల్పడినట్లు క్రెమ్లిన్ తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా మాస్కో తాజాగా ఉక్రెయిన్ పై అత్యాధునిక ఒరెష్నిక్ క్షపణితో విరుచుకుపడింది. ధ్వని కంటే 10 రెట్లు వేగంగా ప్రయాణించగల ఈ క్షపణిని ( గురువారం అర్ధరాత్రి పశ్చిమ లివివ్ ప్రాంతంపై ప్రయోగించింది. పుతిన్ నివాసంపై దాడికి ప్రతీకారంగానే ఈ క్షపణిని ప్రయోగించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ క్షపణితో కీలక మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. అయితే కచ్చితంగా ఏ ప్రదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ మిస్సైల్‌ను ప్రయోగించిందన్న వివరాలను మాస్కో వెల్లడించలేదు కానీ.. ఉక్రెయిన్ భూగర్భ సహజ వాయువు నిల్వలపై ఈ దాడి జరిగినట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఈ పరిణామాలపై ఉక్రెయిన్ అధికారులు స్పందించారు. రష్యా జరిపిన దాడిలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. 22 మంది గాయపడినట్లు తెలిపారు. ఒరెష్నిక్‌తో పాటు మొత్తం 36 క్షపణులు, 242 డ్రోన్లను రష్యా ప్రయోగించినట్లు కీవ్ ఆరోపించింది. నాటో సరిహద్దుకు సమీపంలో ఒరెష్నిక్ పడిందని, ఐరోపా భద్రతకు ఇది పెనుముప్పు అని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి అన్నారు.

ఐరోపా మొత్తాన్ని టార్గెట్ చేసేలా..

రష్యా అత్యాధునిక క్షపణుల్లో ఒరెష్నిక్ ఒకటి. రష్యన్ భాషలో దీనర్థం హేజల్‌నట్ చెట్టు. సాధారణంగా మాస్కో అభివృద్ధి చేసే క్షపణులకు చెట్ల పేర్లను పెట్టడం ఆనవాయితీ. ఒరెష్నిక్ మధ్య స్థాయి క్షపణి. ఇది గంటకు 13,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. అంటే ధ్వని వేగం కంటే 10 రెట్లు వేగంగా దూసుకెళు_ంది. యూరప్‌లోని అన్ని దేశాలు ఈ మిస్సైల్ పరిధిలోకి వస్తాయని రష్యా మిస్సైల్ ఫోర్సెస్ చీఫ్ వెల్లడించారు. ఇప్పటివరకు ఈ క్షపణిని అడ్డుకునే సామర్థ్యం గల ఆయుధమేదీ లేదని పేర్కొన్నారు.

తొలిసారిగా ఈ క్షపణిని 2024 నవంబరులో ఓ ఉక్రెయిన్ ఫ్యాక్టరీ మీద ప్రయోగించారు. అప్పట్లో అది ఇంకా అభివృద్ధి దశలోనే ఉంది. ఇటీవలే దీన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేశారు. రష్యా మిత్రదేశమైన బెలారస్‌కు ఈ మిస్సైల్‌ను తరలించినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఈ క్షపణి అణు బాంబులతో పాటు అనేక వార్‌హెడ్‌లను మోసుకెళ్లగలదు.

# ట్రంప్ - మోడీ ఎనిమిది సార్లు మాట్లాడుకున్నారు

భారత విదేశాంగ శాఖ



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా మాట్లాడకపోవడమే వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చకపోవడానికి కారణమని అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. ఇరుదేశాలకు సంబంధించి వివిధ అంశాల్లో గతేడాది ప్రధాని మోదీ, ట్రంప్ ఎనిమిది సార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. రష్యా చమురు కొనుగోలు చేసే దేశాలపై అమెరికా అదనపు ఆంక్షలు విధించే బిల్లుపైనా అవగాహన ఉందని, పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది.

కట్టుబడి ఉన్నాం.. "అమెరికా వాణిజ్య మంత్రి వ్యాఖ్యలు చూశాం. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించేందుకు గతేడాది ఫిబ్రవరి 13 నాటికే ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయి. అప్పటి నుంచి పరస్పర ప్రయోజనం చేకూరే వాణిజ్య ఒప్పందం కోసం ఇరుపక్షాలు పలుమార్లు సంప్రదింపులు జరిపాయి. వీటి గురించి అమెరికా వాణిజ్య మంత్రి వ్యాఖ్యల్లో స్పష్టత లేదు. అనేకసార్లు ఒప్పందానికి దగ్గరగా వచ్చాం. ఇప్పటికీ దీనిపై ముందుకు వెళ్లేందుకు ఆసక్తిగా ఉన్నాం. గతేడాది ఎనిమిది సందర్భాల్లో ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఫోన్‌లో సంభాషించుకున్నారు" అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

మైనార్టీల్లో మరింత భయం.. "బంగ్లాదేశ్‌లో మైనార్టీలు, వారి ఇళ్లు, వ్యాపారాలపై వరుస దాడులు జరుగుతున్నాయి. ఈ అంశాన్ని గతంలోనే ప్రస్తావించాం. వీటిని వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# జగన్ రాయలసీమ బిడ్డ కాదు... అభివృద్ధిని అడ్డుకునే క్యాన్సర్ గడ్డ

● రాయలసీమ ఎత్తిపోతల పథకం సుప్రీంకోర్టు తీర్పువల్లనే ఆగింది. ● తెలంగాణ సిఎం చేసిన వ్యాఖ్యలు వాస్తవం కాదు.
● వాటిని ఆధారం చేసుకుని వైసీపీ అల్లరి చేయడం దిగజారుడుతనానికి నిదర్శనం



మాజీ ఎమ్మెల్యే బీటెక్ రవి ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ "నేను ఒత్తిడి తెచ్చి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపాను" అని చెప్పడం హాస్యాస్పదమని మాజీ ఎమ్మెల్యే బీటెక్ రవి అన్నారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిజానికి ఆ ప్రాజెక్టు ఆగిపోయింది తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడం వల్లనే అని అప్పటి తెలంగాణ మంత్రి హరీష్ రావు స్వయంగా చెప్పారు. కేవలం రాజకీయ ప్రచారం కోసం పక్క రాష్ట్ర సీఎం మాటలను పట్టుకుని వైసీపీ నాయకులు ఇప్పుడు గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. "మేము ఒత్తిడి తెచ్చి ఆపాం" అని చెప్పిన వారికి ఒకటే ప్రశ్న, మీకు అంత ప్రభావం ఉంటే, పోలవరం మల్లన్న సాగర్ విషయంలో సుప్రీం కోర్టుకు ఎందుకు వెళ్లారు? అక్కడ కూడా ఒత్తిడి చేసి ఆపొచ్చు కదా? చట్టపరమైన అనుమతులు తెచ్చుకోకుండా, కేవలం కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి, గ్రీన్ ట్రిబ్యునల్ ద్వారా రాష్ట్రానికి రూ. 2.60 కోట్ల జరిమానా పడేలా చేసింది గత ప్రభుత్వమే. "పులివెందులకు నీళ్లు ఎవరి హయాంలో వచ్చాయో ఒకసారి ఆలోచించుకోవాలి. రాజశేఖర్ రెడ్డి గారు చనిపోయిన తర్వాత.. 2009 నుండి 2014 వరకు రోశయ్య గారు, కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవు. అప్పట్లో జగన్ సొంత పార్టీ పెట్టే వరకు అంతా సజావుగానే ఉంది. కానీ, అధికారంలోకి వచ్చాక జగన్ తన అసమర్థతతో రాయలసీమ ప్రాజెక్టులను గోదావరిలో కలిపారు. 1978 నుంచి ఎమ్మెల్యేలుగా ఉన్నా పులివెందులకు తాగునీరు ఇవ్వలేకపోయారు. "రాయలసీమలో ఏ ప్రాజెక్టు చూసినా అది తెలుగుదేశం పార్టీ పుణ్యమే. బృహత్తర ప్రాజెక్టులకు డిజైన్ చేసి, శ్రీకారం చుట్టిన స్ఫూర్తిదాత నందమూరి తారక రామారావు ఆనాడు ఎన్టీఆర్ గండికోట, వంటి ప్రాజెక్టులు తీసుకురాకపోతే ఈరోజు రాయలసీమ ఎడారిగా ఉండేది. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ చంద్రబాబు నాయుడు గారు గండికోట ముంపు వాసులకు రూ. 475 కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి, అవుకు టన్నెల్ దగ్గర స్వయంగా పడుకుని పనులు పూర్తి చేయించి పులివెందులకు కృష్ణా జలాలు తెచ్చారు.

ఇది టీడీపీకి ఈ ప్రాంతంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. మన ప్రాంతానికి ఎంతో కీలకమైన మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును దాదాపు రూ. 1200 కోట్లతో గతంలోనే ప్లాన్ చేయడం జరిగింది. అయితే, జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పనులు చేస్తున్న మేఘా సంస్థకు బిల్లులు చెల్లించకుండా వేధించారు. చివరికి ఆ సంస్థ డబ్బులు రాక చాప చుట్టేసుకొని వెళ్ళిపోయింది. ఈ ప్రాజెక్టు పూర్తయి ఉంటే పులివెందుల నుండి వేంపల్లి టాయిలెండ్ (చివరి ఆయకట్టు) వరకు సాగునీరు అందేది. కానీ జగన్ తన కమీషన్ల కోసం రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారు. ఎన్నికలకు ముందు ఎలాంటి అనుమతులు లేని ప్రాజెక్టులకు కూడా రూ. 950 కోట్లు చకచకా చెల్లించి కమీషన్లు వెనకేసుకున్న జగన్, పులివెందుల రైతుల కోసం మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకపోవడం దారుణం. ప్రజాధనాన్ని తన వ్యక్తిగత లాభాల కోసం దుర్వినియోగం చేశారు తప్ప, మన ప్రాంతం సస్యశామలం కావాలని ఆయన ఎప్పుడూ కోరుకోలేదు. "గతంలో కేసీ కెనాల్ నీరు రివర్స్ పారుతుందా అని అడిగిన వ్యక్తి జగన్. తన సొంత నియోజకవర్గంలోని గండికోట, పైడిపాలెం, చిత్రావతి లిఫ్ట్ స్కీముల మధ్య తేడా తెలియని వ్యక్తి రాయలసీమ గురించి మాట్లాడటం హాస్యాస్పదం. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లు ఇస్తే, శ్రీశైలం నీటిని రాయలసీమకు వాడుకోవచ్చనే చిన్న లాజిక్ కూడా ఆయనకు తెలియదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని గ్రీన్ ట్రిబ్యూనల్ నిలిపివేయడానికి జగన్ అసమర్థతే కారణం. 1978 నుంచి పులివెందుల ఎమ్మెల్యేలుగా ఉన్న వైఎస్ కుటుంబం, కనీసం తాగునీటి సమస్యను కూడా పరిష్కరించలేకపోయిందని ఆయన ధ్వజమెత్తారు. "గండికోటను నింపి, అవుకు టన్నెల్ పూర్తి చేసి పులివెందులకు కృష్ణా జలాలు తెచ్చింది చంద్రబాబు నాయుడు . ఇప్పుడు రూ. 175 కోట్లతో ప్రతి గ్రామానికి తాగునీరు అందించే పథకాన్ని కూడా కూటమి ప్రభుత్వమే చేపడుతోంది.

జగన్ కేవలం తన నాన్న పేరు చెప్పుకుని ముఖ్యమంత్రి అయ్యారే తప్ప, ఈ ప్రాంత అభివృద్ధికి చేసిందేమీ లేదని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధిపై చర్చించాల్సిన డీడీఆర్సీ సమావేశంలో రాయలసీమ ఎత్తిపోతల పథకంపై డిక్లరేషన్ ఇవ్వాలని అవినాష్ రెడ్డి కోరడం హాస్యాస్పదం. ఏ సమస్య గురించి ఎక్కడ మాట్లాడాలో కూడా ఆయనకు తెలియదు. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రిని, కలెక్టర్ను స్టాండ్ చెప్పమని అడిగే బదులు, మీ అన్న జగన్ మోహన్ రెడ్డిని అసెంబ్లీకి పంపించు.. అక్కడ మా ముఖ్యమంత్రి గారు, జలవనరుల శాఖ మంత్రి స్పష్టమైన సమాధానం చెబుతారని సవాల్ విసిరారు. ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం లేక, కేవలం అల్లరి చేయాలనే ఉద్దేశంతో సమావేశాన్ని బహిష్కరించి బయటకు రావడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. లోపలికి వెళ్లి ప్రశ్నించే అవకాశం తనకు ఉండి ఉంటే, అక్రమాలపై వారి ద్వంద్వ విధానాలను ఎండగట్టేవాడినని అన్నారు. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్న వ్యక్తులు, ఇప్పుడు అభివృద్ధి పనులకు క్రెడిట్ దక్కించుకోవాలని చూడటం సిగ్గుచేటని, అవినాష్ రెడ్డి తన బాధ్యతను విస్మరించి కేవలం రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు మంచి పేరు వస్తుందనే ఏకైక కారణంతో, అమరావతి రాజధానిని జగన్ నాశనం చేశారు. అమరావతిని కంటిన్యూ చేస్తే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందేది. కేవలం రాజకీయ కక్షతో రాజధానిని అటకెక్కించి, రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారు. జగన్ మోహన్ రెడ్డి ప్రాధాన్యతలు ఎంత వింతగా ఉంటాయో చెప్పడానికి రిషికొండ, భోగాపురం ఉదాహరణలని ఆయన పేర్కొన్నారు. "రిషికొండలో తలదాచుకోవడానికి నిర్మించుకున్న విలాసవంతమైన ప్యాలెస్ను చూపించిన శ్రద్ధలో పదిశాతం భోగాపురం ఎయిర్పోర్ట్పై చూపించి ఉంటే, అది ఎప్పుడో పూర్తయ్యేది. సొంత సోకుల కోసం కోట్లు ఖర్చు చేసిన జగన్, ఉత్తరాంధ్ర అభివృద్ధికి తోడ్పడే భోగాపురం ప్రాజెక్టును పట్టించుకోలేదు. ఇప్పుడు అదే ప్రాజెక్టును మేమే కట్టామని క్రెడిట్ చోరీ చేయడం ఆయనకే చెల్లిందని అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అప్పుల గురించి మాట్లాడుతూ "మద్యంపై రాబోయే 20 ఏళ్ల ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన ఘనత జగన్ది. రాష్ట్ర పరువును ఢిల్లీ కోర్టుల దగ్గర తాకట్టు పెట్టారు. ప్రజాధనాన్ని పులివెందుల అభివృద్ధికి వాడకుండా, కమిషన్ల కోసం ప్రాజెక్టులను పక్కన పెట్టారు. 1978 నుంచి ఎమ్మెల్యేలుగా ఉండి పులివెందుల తాగునీటి సమస్యను తీర్చలేకపోయిన వీరు, ఇప్పుడు సాగునీటి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేసి, ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తుందని, స్టీల్ ప్లాంట్ వంటి హామీలను నెరవేర్చి తీరుతామని పునరుద్ఘాటించారు. నిజంగా జగన్కు అంత ప్రభావం ఉంటే, తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లకుండా ఎందుకు ఆపలేకపోయారు? పోలవరం, మల్లన్న సాగర్ ప్రాజెక్టులను ఎందుకు అడ్డుకోలేకపోయారు? కేవలం తన స్వార్థం కోసం రాష్ట్ర ప్రయోజనాలను ఢిల్లీలో తాకట్టు పెట్టారు. ఈ వాస్తవాలను రాయలసీమ ప్రజలు గమనిస్తున్నారు హెచ్చరించారు.

## వాహనదారులకు గుడ్ న్యూస్

### టోల్ ప్లాజా దగ్గర దూసుకెళ్లిపోవచ్చు



సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి టోల్ ప్లాజా వద్ద [illegible] శాటిలైట్ ద్వారా ఆటోమేటిక్ టోల్ వసూళ్ల కోసం ట్రయల్ రన్ నిర్వహించింది. ఈ ట్రయల్ రన్లో, 16 టోల్ బూత్లలో ఎనిమిదింటిని విజయవాడ వైపు తెరిచి, సెన్సార్ల ద్వారా వాహనాల నంబర్లను గుర్తించి టోల్ వసూలు చేసే ప్రక్రియను పరిశీలించారు. శాటిలైట్ విధానంలో నిమిషానికి 20 వాహనాల టోల్ వసూలు చేసే అవకాశం ఉందని, ఇది వాహనదారులకు ఇబ్బందులు తగ్గించి, వేగంగా ముందుకు సాగేలా చేస్తుందని అధికారులు తెలిపారు.

### పొగమంచులో ప్రయాణం.. వాహనదారులకు కీలక సూచనలు



పొగమంచు కారణంగా అర్ధరాత్రి, తెల్లవారుజాముల వేళల్లో సొంత కార్లు, ద్విచక్రవాహనాలపై ప్రయాణాలు వీలైనంత వరకు వాయిదా వేసుకోవాలి. ఉదయం 8 గంటల తర్వాతే ప్రయాణాలు ప్రారంభించాలని, ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించనప్పుడు అతివేగంతో వాహనం నడపరాదు. పరిమిత వేగంతో వెళ్లేటప్పుడు బ్రేక్ వేస్తే 50 అడుగుల దూరంలో వాహనం ఆగుతుందని, అతి వేగంగా వెళ్తే 90 అడుగుల దూరంలో ఆగుతుందని, అకస్మాత్తుగా బ్రేకులు వేసినా ఉపయోగం ఉండదు.

## బంగాళాఖాతంలో వాయుగుండం

### రెండు రోజులు వర్షాలు పడే సూచన




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రమైన వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ వాయుగుండం శనివారం, ఆదివారాల్లో ఉత్తర శ్రీలంక దిశగా కదులుతుండటంతో దాని ప్రభావం ఆంధ్రప్రదేశ్పై కనిపించనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా దక్షిణ కోస్తా మరియు రాయలసీమ ప్రాంతాల్లోని నాలుగు నుంచి ఐదు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలతో పాటు బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల కొన్ని ప్రాంతాల్లో కూడా వర్షాలు పడవచ్చని తెలిపారు. సాధారణంగా సంక్రాంతి సమయానికి ఇలాంటి వాతావరణ పరిస్థితులు అరుదుగా ఉంటాయని, అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ అధికారులు సూచించారు. సముద్రంలోకి వెళ్లే మత్స్యకారులు జాగ్రత్తలు తీసుకోవాలని, తాజా వాతావరణ హెచ్చరికలను అనుసరించాలని సూచించారు.

## హెటెరో కంపెనీకి పీసీబీ తుది హెచ్చరిక

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దోమడుగు నల్లకుంట చెరువు కాలుష్యానికి తమకు సంబంధం లేదని, తాము అన్ని నిబంధనలు పాటిస్తున్నామని హెటెరో డ్రగ్స్ యాజమాన్యం చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి జనవరి 1, 2026న జారీ చేసిన తాజా ఉత్తర్వులు నిరూపిస్తున్నాయి. ఈ మేరకు తెలంగాణ ప్రజా జె.ఏ.సి అధ్యక్షులు వై. అశోక్ కుమార్ కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. జనవరి 1 నాటి పీసీబీ ఉత్తర్వుల్లోని ( ఆర్డర్ నెంబర్ ఆర్ సి పి-30/టి జి పి సి బి/టి ఎఫ్/ హెచ్ ఓ/ 2026-29) ముఖ్యాంశాలు వెల్లడించారు.నిబంధనల ఉల్లంఘన: కంపెనీ గతంలో బోర్డు విధించిన షరతులను జూలై 2021, జనవరి 2023, మే 2025 నాటి ఆదేశాలను బేఖాతరు చేస్తోందని బోర్డు స్పష్టంగా పేర్కొంది. దుర్వాసన గాలి కాలుష్యం, కంపెనీలోని (సున్నా వ్యర్థాల విడుదల) సిస్టమ్, బయోలాజికల్ టాస్క్ ఫోర్స్ కమిటీ నిర్ధారించింది.

# మనది ప్రజాస్వామ్య దేశామేనా?

● రాజ్యాధికారంలో మా వాటా ఏది ● రాజ్యాంగమైన హక్కులు కల్పించరా ● బీసీల అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకులే ఎందుకు ●ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్ లేదు..బీసీలకు ఎందుకు ● బీసీ ఉద్యోగులకు ప్రమోషన్‌లో రిజర్వేషన్స్ కల్పించాలి
● జాతీయ బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీసీల కు రాజ్యాంగ బద్ధమైన కల్పించడం లో పాలకులు ఘోరంగా విఫలం చెందారని జాతీయ బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ధ్వజమెతారు.కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ నిబంధన ఎత్తి వేయాలని వరంగల్ లో తెలంగాణా విద్యుత్ బీసీ ఉద్యోగుల సదస్సు జరిగింది వేలాదిగా తరలి వచ్చిన సమావే శానికి ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేసారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యంగా పరమైన, న్యాయపరమైన అవరోదాలు, అడ్డంకులు ఏమీలేవు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని బలమైన సిఫార్సులున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నారని తెలిపారు. విద్యా, ఉద్యోగ నియామకాలలో బి.సి రిజర్వేషన్ల పై క్రిమిలేయర్ నిబంధనను ఎత్తి వేయాలని డిమాన్ చేశారు. ఆరు రిజర్వేషన్ల వర్గాలు ఎస్సి/ ఎస్టీ/ వికలాంగులు, ఎన్సిసి/ మహిళ రిజర్వేషన్లకు లేని క్రిమిలేయర్ బి.సి.ల కే ఎందుకు విధించారు? రిజర్వేషన్ల లక్ష్యం ఆర్థికాభివృద్ధి కాదు. పాలన లో బి.సి. లకు భాగస్వామ్యం కల్పించడం ఒకటైతే రిజర్వేషన్ల ద్వారా చదువు, ఉద్యోగం తద్వార అధికారం లో ఈ వర్గాల సామజిక హోదా పెంచడం ఇంకొక భాగం. కాని అర్థం-పర్థం లేని క్రిమిలేయర్ బి.సి. లకే ఎందుకు కల్పించడం అర్థం ఉందా!యని ప్రశ్నించారు. ఇది బి.సి ల పట్ల వివక్షత కాదా? ప్రభుత్వాలు ఇంత చిన్న విషయం లో కూడా బి.సి లకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాజ్యాంగాన్ని సవరించాలి. బీసీలకు చట్టసభలైన అసెంబ్లీల్లో మరియు లోక సభలో 50% రిజర్వేషన్లను రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించాలి. బీసీలకు ఉద్యోగ, విద్యా రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తి వేయాలి. కేంద్రంలో బీసీ కులాల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.బీసీ కులాలకు రాజ్యాంగ సవరణ ద్వారా జనాభా దామాషా పద్ధతిలో బడ్జెట్ ను కేటాయించాలి.

## టిజి జెన్కో సిఎండితో పవర్ ఎంప్లాయిస్ జెఎసి భేటీ

### యాదాద్రి స్టేజ్-2 ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ప్రైవేట్ పరం చేయొద్దని వినతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో టిజి జెన్కో సిఎండి హరీష్ ని కలిసి వై టి పి ఎస్ స్టేజ్-2 ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ప్రైవేట్ పరం చేయొద్దని వినతిపత్రం అంధజేసారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (3 ఇ 800 ఎం డబ్ల్యూ) స్టేజ్-2 ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ నీ ప్రైవేట్ కంపెనీకి అప్పగించవద్దని తెలంగాణ ఇంజనీర్లు మరియు కార్మికుల తో నడపాలని జె ఎ సి చైర్మన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్ రావు, భూపాల్ రెడ్డి, తాజుద్దీన్ బాబా కోరారు. జెన్కోలో నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు మరియు కార్మికులు ఉన్నారని కె టి పి ఎస్ స్టేజ్-6 (1ఇ800 ఎం డబ్ల్యూ) ను నిర్ణీత సమయంలో 48 నెలలో నిర్మించి నడిపించిన అనుభవం ఉందని అన్నారు. బిహెచ్ఈఎల్ కంపెనీ కి డిజైన్ మరియు ఉత్పత్తి రంగంలో నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు ఉన్నారు కానీ ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్ లో లేరని తెలిపారు. వై టి పి ఎస్ స్టేజ్-2 ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ అప్పగించడాన్ని టి జి పి ఇ జె ఎ సి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని జెన్కో లో ఉన్న ఇంజనీర్లు మరియు కార్మికులు ద్వారానే నడపాలని కోరారు. టిజి జెన్కో సిఎండి హరీష్ ని కలిసిన వారిలో ఈశ్వర్ గౌడ్, నెహ్రు, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు సదానందం, శ్రీనివాస్ ఉన్నారు.

## జేఎన్‌జే జర్నలిస్ట్స్ భూములపై కుట్రలా?




### నిజాంపేట్, పేట్ బషీరాబాద్‌లో అక్రమాలు

హైదరాబాద్, జనవరి 9 : జవహర్లాల్ నెహ్రూ జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హైజింగ్ సొసైటీ సీఈఓ, కార్యదర్శిగా సుదీర్ఘంగా కొనసాగుతున్న నిమ్మకాయల వంశీ శ్రీనివాస్ చట్ట వ్యతిరేక చర్యలను సభ్యులు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ వేదికగా బట్టబయలు చేశారు. 2023 లో వంశీ శ్రీనివాస్ పై చార్జిషీటు, ఎన్నికల సంఘం ద్వారా కేసు నిజం కాదా? అని ప్రశ్నించారు. 2022 సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించడంలో లోగుట్టు ఏమిటి? వెయ్యి కుటుంబాల ప్రయోజనాలను పణంగా పెట్టి భూములను జేఎన్జేహెచ్ఎస్ సభ్యులు అనుభవించకుండా ఎందుకు కుట్రపన్నారని నిలదీశారు. ప్రభుత్వం సానుకూలంగా ఉన్నా నిజాంపేట, పేట్ బషీరాబాద్ భూములు జేఎన్జేహెచ్ఎస్ మ్యాక్ సొసైటీ సభ్యులకు దక్కనివ్వకుండా కుట్రపన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ గందరగోళంలో నిజాంపేట్, పేట్ బషీరాబాద్ భూములను అక్రమమార్గంలో కొట్టివేయాలని కుట్రపన్నింది ఎవరు? వారికి బాసటగా నిలిచింది ఎవరు? చొరబాటుదారులకు మార్గం సుగమం చేసింది ఎవరు? తేల్చాలని ప్రభుత్వాన్ని సభ్యులు కోరారు. నిజాంపేట్ లో భోగి కృష్ణ పేరిట మూడు ఎకరాలు, ట్రింగర్స్ పేరిట రెండు ఎకరాలు అక్రమణలు జరిగాయని ఆరోపించారు. పేట్ బషీరాబాద్ లో కబ్జాలు, మానేటి శ్రీనివాస్ రెండు వేల గజాలు ఆక్రమించి రెండంతస్తుల ఇళ్లు, అపర్ణ వెంచర్ను సొసైటీ భూమిలోంచి రోడ్డు, సెయింట్ ఆన్స్ పాఠశాల ఎకరంన్నర కబ్జా అంశాల్లో నిమ్మకాయల వంశీ పాత్ర అనుమానాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వ ఖజానాకు చెల్లించగా అలాట్ అయిన భూమి అన్యాక్రాంతమైతే ఎందుకు మీ మీడియాహౌజ్ల ద్వారా ఆ కబ్జాలను వెల్లడించలేదని, సాటి జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎందుకు బహిర్గతం చేయడం లేదని వాపోయారు. జర్నలిస్టు సంఘాలు కూడా ఈ విషయంలో నోరు మెదపడం లేదెందుకు? ఈ దోస్తీ ఏమిటి? చార్జీషీటు తర్వాత విచారణ ఏమైంది? కంప్లయింట్ దారులు కూడా ఎందుకు మౌనం వహిస్తున్నారు? ఈ లోపాయికారీ ఒప్పందాలే తమకు శాపంగా మారాయన్నారు. చార్జ్ షీట్ నమోదై ఉన్న వ్యక్తికి ఓట్లేయమని పలు మీడియాల్లో కీలక స్థానాల్లో ఉన్నవారు ఎలా మెసేజ్ గానుస్పష్టం చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూ.సే) విభాగం
ఫారము -VII
(చట్టం 30/2013 యొక్క సెక్షన్ 19(1) మరియు రూల్-25 యొక్క సెక్షన్ (1) ప్రకారం
డిక్లరేషన్
జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. జి1/773/2020 తేదీ: 30-12-2025
రెవెన్యూ డివిజనల్ అధికారి
ఫైల్ నెం. ఇ/120/2022 తేదీ: 29-12-2025
జగిత్యాల జిల్లా ధర్మపురి గ్రామము మరియు మండల పరిధిలో దిగువ షెడ్యులు నందు చూపబడిన వ్యవసాయ భూమి విస్తీర్ణం ఎకరములు 02.07 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థమై అనగా ధర్మపురి గ్రామములోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం యొక్క భక్తుల సౌకర్యార్థం వసతులు ఏర్పాటు చేయట మరియు అభివృద్ధి పనుల నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించనైనది.
కావున జగిత్యాల జిల్లా ధర్మపురి గ్రామము మరియు మండల పరిధిలో ఉన్న ఈ దిగువ చూపిన భూమి విస్తీర్ణము ఎకరములు 02.07 గుంటల భూమి వివరములు, ఈ క్రింద చూపిన క్రమము భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్ జారీచేయనైనది.
గ్రామం: ధర్మపురి షెడ్యూల్ మండలం: ధర్మపురి
జిల్లా: జగిత్యాల
వ్యవసాయ భూములు

| క్రమ సంఖ్య | సర్వే నెం. | భూమి వివరణ | భూమి స్వభావము | భూమి సేకరణ చేయు విస్తీర్ణం (ఎకరములు) | ఆసక్తి గల వ్యక్తుల వివరములు | దిక్కులు | నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 1/ఆ/1 | పట్టా | ఖాళీ స్థలం | 1.13 | శ్రీ సచ్చిదానంద ఆశ్రమం (మఠం ధర్మపురి | తూర్పు: సర్వే నెం. పడమర: ఆబాది ఉత్తరం: సర్వే నెం. 1229 దక్షిణం: ఆబాది | లేవు |
| 2 | 4/ఆ/5 | పట్టా | ఖాళీ స్థలం | 0.18 | శ్రీ సచ్చిదానంద ఆశ్రమం (మఠం ధర్మపురి | తూర్పు: గోదావరి పడమర: ఆబాది ఉత్తరం: సర్వే నెం.2 దక్షిణం: ఆబాది | లేవు |
| 3 | 4/ఆ | పట్టా | ఖాళీ స్థలం | 0.06 | ద్యావల్ల విశ్వనాథం తండ్రి కిష్టయ్య | తూర్పు: గోదావరి పడమర: ఆబాది ఉత్తరం: సర్వే నెం.2 దక్షిణం: ఆబాది | లేవు |
| 4 | 5/5 | పట్టా | ఖాళీ స్థలం | 0.10 | శ్రీ సచ్చిదానంద ఆశ్రమం (మఠం ధర్మపురి | తూర్పు: గోదావరి పడమర: ఆబాది ఉత్తరం: సర్వే నెం.4 దక్షిణం: సర్వే నెం.6 | లేవు |
| | | మొత్తం | | 2.07 | | | |

ప్రతిపాదిత భూసేకరణ చట్టం - 2013 (కేంద్ర చట్టం 30/2013) లోని సెక్షన్ 15(1) అంశాలపై భూసేకరణపై ఆసక్తిగల వ్యక్తుల నుండి ఎలాంటి అభ్యంతరాలు రానందున సెక్షన్ 19(1) ప్రకారం డిక్లరేషన్ జారీ చేయనైనది. ఇట్టి భూసేకరణ వల్ల ఎవరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధి కోల్పోలేదు. కావున పునరావాసం మరియు పునరుపాది కల్పన వర్తించదు.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లెట్ మరియు ఇతరత్రా ఖనిజములు ఇట్టి భూమిలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించ బడును లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ మరియు వివరములు ఏదేని పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల వారి కార్యాలయములలో పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉంచనైనది.
సం/ భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల | సం/ అదనపు కలెక్టర్, జగిత్యాల | సం/ జిల్లా కలెక్టర్, జగిత్యాల
DIPR.Ro.No.1020/LA-PP/ADVT/PUB/2025-26

# త్వరలో డంప్ యార్డ్ ఫ్రీ స్టేట్‌గా ఏపీ

●గ్రామాల్లో చెత్త ప్రాసెసింగ్ సెంటర్లు ●చెత్త సేకరణకు కార్పొరేషన్ ద్వారా యంత్రాల కొనుగోలు ● ప్రాసెస్ చేసిన చెత్త రీసైక్లింగ్ సెంటర్ల వారు కొనుగోలు ●ఆకస్మిక తనిఖీలు చేయనున్న సీఎం ●'స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామ పంచాయతీ' సభలో పట్టాభిరామ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి అమరావతి: గ్రామాల్లో కూడా ప్రాసెంగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు, ప్రాసెస్ చేసిన చెత్తను రీసైక్లింగ్ సెంటర్ల వారు కొనుగోలు చేస్తారని, ఈ విధంగా గ్రామాలకు కొంత ఆదాయం సమకూరుతుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ చెప్పారు. చెత్త నుంచి సంపద సృష్టించడం అనేది మనం చేసి చూపిస్తున్నామన్నారు. ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గం రావినూతల గ్రామంలో శుక్రవారం జరిగిన 'స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామ పంచాయతీ' సభలో ఆయన ప్రసంగించారు. సంక్రాంతి సందర్భంగా మన ఇళ్లను శుభ్రపరిచి, నూతన వస్త్రాలు ఎలా ధరిస్తామో, అలాగే గ్రామాలను కూడా శుభ్రపరిచి స్వచ్ఛంగా రూపొందించాలనే ఆలోచనతోనే 'స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామ పంచాయతీ' కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. 2025, జనవరి 25న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమానికి నాంది పలికిన తర్వాత అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. మహానగరాలు, నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో చేపట్టవలసిన కార్యక్రమాలకు సంబంధించి ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు వెళుతున్నామన్నారు. పట్టణాలలో బయోమైనింగ్ ద్వారా కొంతవరకు లెగసీ వేస్ట్ ని క్లియర్ చేస్తున్నామని, ప్రాసెసింగ్ సెంటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

గ్రామాలపై ప్రత్యేక దృష్టి ఇప్పుడు ప్రత్యేకంగా గ్రామాలపైన కూడా దృష్టిపెట్టినట్లు పట్టాభిరామ్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా తమకు అన్ని విధాల సహకరిస్తున్నట్లు చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ తరఫున పారిశుద్ధ్యానికి సంబంధించి అనేక రకాల యంత్రాలను కొనుగోలు చేసి, వాటి ద్వారా చెత్త సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో 311 పుష్ కార్ట్స్( చేతితో నెట్టే బండ్లు), 982 ట్రైసైకిల్స్, 13 ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ యూనిట్స్, 8 ఎలక్ట్రిక్ వెహికల్స్ కేటాయించినట్లు వివరించారు. ఒక్క రావినూతల గ్రామ పంచాయతీకే రూ.20 లక్షల విలువైన యంత్రాలను అందించనున్నట్లు తెలిపారు. ఈ యంత్రాల ద్వారా డోర్ టూ డోర్ వేస్ట్ సేకరణ మెరుగుపడాలన్నారు. తడిచెత్త, పొడి చెత్త వేరు చేయాలని చెప్పారు. పొడి చెత్తలోని ప్లాస్టిక్ కోసం ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ యూనిట్ ఒకదానిని రావినూతల గ్రామంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. రావినూతల గ్రామానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, అలాగే, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు కూడా గ్రామస్తులు సహకరించాలని కోరారు.

పట్టణాలలో 90 లక్షల టన్నుల చెత్త తొలగింపు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఇప్పటి వరకు చేసినది ఒక ఎత్తైతే, ఇక ముందు చేయబోయేది చాలా ముఖ్యమైనదని, గ్రామాలలో మార్పు రావాలని అధికారులను ఉద్దేశించి చెప్పారు. గ్రామాలలో చిరకాలంగా పేరుకుపోయిన లెగసీ వేస్ట్ ని, అలా వదిలేయకుండా తొలగించాలన్నారు. పట్టణాలలోని దాదాపు 90 లక్షల టన్నుల చెత్తని తొలగించామని చెప్పారు. గత పాలకులు చెత్తపై పన్ను వేయడమే కాకుండా, డంపింగ్ యార్డులలో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోయే విధంగా చేశారన్నారు. ఆ చెత్తనంతా తొలగిస్తున్నట్లు చెప్పారు.

త్వరలో డంప్ యార్డ్ ఫ్రీ స్టేట్ గా ఏపీ : రాష్ట్రంలో డంపింగ్ యార్డు కనిపించకుండా చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని, అందు కోసం ఆయన తమతో పని చేయిస్తున్నారన్నారు. డంప్ యార్డ్ ఫ్రీ స్టేట్ గా త్వరలో రాష్ట్రం అవతరించబోతుందని చెప్పారు. గ్రామాలలో పేరుకుపోయిన చెత్తని కూడా దగ్గరలో ఉన్న బయో మైనింగ్ సెంటర్లకు తరలించే ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా గ్రామాల ప్రజలు, అధికారులు కూడా పూర్తిగా సహకరించాలని కోరారు. అధికారులు ప్రభుత్వానికి సమర్పించే నివేదికల్లో మనల్ని మనం మోసం చేసుకోకుండా, ఉన్నవి ఉన్నట్లు వివరించమని కోరారు. ఏవైనా లోపాలు ఉన్నా తెలియజేయమని స్పష్టంగా చెప్పారు.

త్వరలో సీఎం ఆకస్మిక తనిఖీలు : సీఎం చంద్రబాబు త్వరలోనే గ్రామాలతో సహా ఆకస్మిక తనిఖీలు ప్రారంభించనున్నట్లు పట్టాభిరామ్ చెప్పారు. వేస్ట్ మేనేజమెంట్ ప్రాసెస్ ద్వారా మీరు ప్రాసెస్ చేసిన దానిని రీసైకిలర్స్ వచ్చి కొనుక్కొని తీసుకువెళతారన్నారు. తాము ఇచ్చిన యంత్ర సామాగ్రిని పూర్తిగా వినియోగించుకోమని పారిశుద్ధ్య సిబ్బందికి, ఇతర సిబ్బందికి చెప్పారు. తాము ఇచ్చినవి చాలకపోతే, మరికొన్ని అడగండని, సమకూరుస్తామని చెప్పారు. వాటిని వినియోగించకుండా కొత్తవాటిని అడగొద్దన్నారు.

సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్ పరిశీలన : చైర్మన్ పట్టాభిరామ్ తొలుత గ్రామంలోని ఎస్ డబ్ల్యూపీసీ(చెత్తను శుద్ధి చేసి సంపదగా మార్చే కేంద్రం)ను సందర్శించి, అక్కడ పనితీరును పరిశీలించారు. వర్కర్స్, సిబ్బంది, అధికారులను అడిగి అన్ని వివరాలు తెలుసుకున్నారు. అక్కడ సిబ్బంది సమస్యలను అర్థం చేసుకుని, పరిష్కార మార్గాలు చెప్పారు. అలాగే, గ్రామానికి రెండు ట్రై సైకిల్స్ ఇస్తామని, ప్రతి రోజూ ప్రతి ఇంటికి వెళ్లి వేస్ట్ ని సేకరించి, తడిచెత్త, పొడిచెత్త వేరుచేయాలని వివరంగా చెప్పారు. ఏపీ మారిటోరియమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి పట్టాభిరామ్ ఇ-ఆటోని ప్రారంభించారు.







# రెండు రాష్ట్రాల జల వివాదం

# రాయలసీమ ఎత్తిపోతల పథకం

## ఆందోళనలో రాయలసీమ రైతాంగం

## అసెంబ్లీ సాక్షిగా ఈ ప్రాజెక్టును వ్యతిరేకించిన నాటి సీఎం కెసీఆర్

## అనుమతుల కోసం కేంద్రంపై ఏపీ వత్తడి అవస్యం

**రాయలసీమ ప్రాంతపు దశాబ్దాల కరవును పారద్రోలేందుకు సంకల్పించిన 'రాయలసీమ ఎత్తిపోతల పథకం' ఇప్పుడు అంతరాష్ట్ర జల వివాదాల సుడిగుండంలో చిక్కుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టును అక్రమమైనదిగా అభివర్ణించడమే కాకుండా, ఏపీ ప్రభుత్వంతో జరిగిన అంతర్గత చర్చల్లో దీనిపై వ్యతిరేకత వ్యక్తం చేయడం సీమప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కృష్ణా నది నుంచి తన చట్టబద్ధమైన 144.7 టీఎంసీల నీటి వాటాను వినియోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న సాంకేతిక సవాళ్లకు ఈ పథకమే ఏకైక పరిష్కారమని నీటిపారుదల నిపుణులు స్పష్టం చేస్తున్నారు. శ్రీశైలం జలాశయంలో తీవ్రమైన పూడిక పేరుకుపోయి నీటి మట్టం పడిపోతున్న తరుణంలో, 800 అడుగుల నుంచే నీటిని తోడే సామర్థ్యం ఉన్న ఈ ఎత్తిపోతల పథకం పూర్తయితేనే గాలేరు-నగరి, హంద్రీ-నీవా వంటి ప్రాజెక్టులకు జీవం వస్తుంది. రాజకీయ విమర్శల ముసుగులో సీమ హక్కులను కాలరాయకుండా, శాస్త్రీయ ఆధారాలతో కేంద్ర జల సంఘం వద్ద తన వాదనను గట్టిగా వినిపించి, ఈ ప్రాజెక్టుకు మిగిలి ఉన్న అనుమతులను సాధించడమే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందున్న తక్షణ కర్తవ్యం.**

(ఎం.గణేశ్, ఏపీ స్టేట్ బ్యూరో)

అంతరాష్ట్ర రాజకీయాలు ఉ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణలో ఎప్పుడు రాజకీయ వ్యూహాలు ప్రతివ్యూహాల పరిస్థితి ఏర్పడ్డా, పార్టీ ఏదైనా, నాయకుడు ఎవరైనా రాయలసీమ నీటి పథకాల మీద విరుచుకుపడి తమ రాజకీయ పబ్బం గడుపుకుంటారు. ఈ పర్యాయం తెలంగాణ ముఖ్యమంత్రి కూడా అదే పని చేశారు. అసెంబ్లీ సాక్షిగా ఈ ప్రాజెక్టును అక్రమం అని ప్రకటించడం ద్వారా రాజకీయ పైచేయిని సాధించాలని చూస్తున్నారు. ఆయన మాటలకు చేతలకు విరుద్ధంగా తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే 800 అడుగుల కంటే తక్కువ మట్టం నుండి నీటిని లిఫ్ట్ చేసే అనేక ప్రాజెక్టులను నిర్మించుకుంది. తాను చేస్తే సంసారం, ఇంకొక రాష్ట్రం చేస్తే వ్యభిచారం అన్నట్ల వ్యవహరిస్తున్నారు తెలంగాణ నాయకులు. ఇక్కడ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న నాయకులు దీనిని తిప్పికొట్టడంలో ఏనాడు, ఏ పార్టీ, ఏ నాయకుడు కూడా తెగింపు దోరణిలో వ్యవహరించలేదు. సరియైన సమాధానం చెప్పడంలో లేదు. ఇది దశాబ్దాలు ఇదే ధోరణి కనిపిస్తోంది. కారణం వీరి ఆస్తులు తెలంగాణ, వీరుంటున్నది తెలంగాణ. అందుకే రాష్ట్ర ప్రయోజనాలను, రాయలసీమ ప్రయోజనాలను పణంగా పెడుతున్నారు. ఇది కేవలం నీటి సమస్య మాత్రమే కాదు, రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న రాజకీయ ఆధిపత్య పోరుకు నిదర్శనం. గత ప్రభుత్వం అనుమతులు లేకుండా పనులు చేసిందనే విమర్శలను తెలంగాణ ప్రభుత్వం తన వాదనకు ఆయుధంగా మలచుకుంటోంది. ఈ రాజకీయ రొంపిలోకి ప్రాజెక్టును లాగడం వల్ల సీమ ప్రజలు బలిపశువులవుతున్నారు. ఏపీ ప్రభుత్వ పెద్దలు రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, ఈ పథకం ఆవశ్యకతను జాతీయ వేదికలపై చాటి చెప్పాలి. ఇది కేవలం ఒక ప్రభుత్వ నిర్ణయం కాదు, రాయలసీమ ప్రాంతపు మనుగడకు సంబంధించిన అంశం అని నొక్కి చెప్పాల్సిన అవసరం ఉంది.



### పనులకు శ్రీకారం, వరుస వివాదాలు

ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాల్లో తన వాటాను వినియోగించుకోవడం కోసమంటూ రాయలసీమ లిఫ్ట్‌కి శ్రీకారం చుట్టింది. రూ.3,307 కోట్లతో ఎస్సీఎంఎల్ సంస్థకి నిర్మాణ కాంట్రాక్ట్ ఇచ్చింది. 30 నెలల్లో పనులు పూర్తి చేసేలా ఒప్పందం చేసుకున్నారు. అయితే రాయలసీమ లిఫ్ట్ నిర్మాణంపై ప్రారంభం నుంచి తెలంగాణ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఈ లిఫ్ట్ స్కీమ్ మూలంగా పర్యావరణ సమస్యలు వస్తాయంటూ తెలంగాణకి చెందిన జి. శ్రీనివాస్ నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్(ఎన్‌జీటీ)కి ఫిర్యాదు చేశారు. ట్రైబ్యునల్ ఆదేశాలతో కేంద్ర పర్యావరణ శాఖ ఓ కమిటీని నియమించింది. కమిటీ ప్రతిపాదనల మేరకు తెలుగు గంగ ప్రాజెక్ట్ 29 టీఎంసీలు, ఎస్ఆర్బీసీ 19 టీఎంసీలు, గాలేరు-నగరి సుజల స్రవంతి 38 టీఎంసీల చొప్పున పోతిరెడ్డిపాడు నుంచి తీసుకుంటున్నాయి. వాటికి పర్యావరణ అనుమతులున్నాయి. ప్రస్తుతం రాయలసీమ లిఫ్ట్ కూడా వాటికి నీరందించే లక్ష్యంతోనే మొదలుపెట్టామని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది.

### శ్రీశైలం పూడిక సంక్షభం

800 అడుగుల వద్ద ఎత్తిపోతల ఆవశ్యకత శ్రీశైలం జలాశయం ఇప్పుడు తన నిల్వ సామర్థ్యాన్ని క్రమంగా కోల్పోతోంది. ఒకప్పుడు 315 టీఎంసీలుగా ఉన్న దీని సామర్థ్యం, పూడిక కారణంగా 200 టీఎంసీల కెపాసిటీకి పడిపోయింది. దీనివల్ల పోతిరెడ్డిపాడు నుంచి నీటిని మళ్లించాలంటే ఉండాల్సిన 854 అడుగుల మట్టం నిర్వహించడం ఇప్పుడు అసాధ్యంగా మారుతోంది. ఈ సమస్యను అధిగమించడానికే 800 అడుగుల మట్టం నుంచే నీటిని తీసుకునేలా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని రూపొందించారు. ప్రాజెక్టులో అనివార్య పరిస్థితులు ఏర్పడినప్పుడు లేదా భద్రతకు ముప్పు ఏర్పడినప్పుడు నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ఎగువన నీటి నిల్వ ఏర్పాట్లు చేసుకోవచ్చున్న సిడబ్ల్యూసీ సిఫార్సులను ఏపీ ప్రభుత్వం, ఏపి నాయకులు బలంగా వినిపించాలి. అదే సమయంలో 800 అడుగుల స్థాయి నుంచి తెలంగాణ నీటిని తోడుకుంటున్న సంఘటనలను ఉదంతాలను వెలికి తీసి బాహ్య ప్రపంచానికి చెప్పాలి. అధికార వేదికల ముందు ఉంచాలి. కానీ, ఆ పని ఏ ప్రభుత్వం, ఏ నాయకుడు సమర్థవంతంగా చేయలేకపోతున్నారు.

### కేఆర్ఎంబీ పరిశీలనపై లేఖల పర్వం

రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకు సాగడంపై తెలంగాణ నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. టెండర్లు ఖరారు చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఈ నిర్మాణంపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) స్వయంగా పరిశీలించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. కేఆర్ఎంబీ, ఏపీ ఇరిగేషన్ శాఖల మధ్య లేఖల పర్వం సాగింది. రాయలసీమ ఎత్తిపోతలు ఒక్కటే కాకుండా, అన్ని ప్రాజెక్టులు పరిశీలించాలని ఏపీ ఇరిగేషన్ శాఖ కోరింది. అంతేగాకుండా ఈ పరిశీలనపై బోర్డులో చర్చించి నిర్ణయం తీసుకోవాలంటూ లేఖలు రాసింది. అదే సమయంలో కమిటీని నియమించి, పరిశీలనకు సిద్ధమయిన కేఆర్ఎంబీ చైర్మన్ వైఖరిని కూడా తప్పుబట్టింది. చైర్మన్‌ని తొలగించాలని కూడా జలశక్తి శాఖకు లేఖ రాసింది. ఒక్క రాయలసీమ లిఫ్ట్ మాత్రమే కాకుండా అన్ని పథకాలు పరిశీలించాలని డిమాండ్ చేసింది. ఈలోగా కరోనా ఉధృతితో ఈ ప్రయత్నం ఆగినట్టు కనిపిస్తోంది. కృష్ణా జలాల పంపిణీ విషయంపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తెలంగాణ ప్రభుత్వం గత వారమే తన పిటీషన్ ఉపసంహరించుకున్నట్టు ప్రకటించింది. అపెక్స్ కౌన్సిల్‌లో వచ్చిన హామీతో తాము పిటిషన్ వెనక్కి తీసుకున్నామని వెల్లడించింది.

### సీమ సాగునీటి వ్యవస్థపై ప్రభావం

ఈ పథకం పూర్తయితే గాలేరు-నగరి మరియు హంద్రీ-నీవా ప్రాజెక్టులకు ఒక శాశ్వత భరోసా లభిస్తుంది. రాయలసీమకు దక్కాల్సిన 144.7 టిఎంసీల నికర జలాల్లో కేవలం సగం నీరు మాత్రమే ప్రస్తుతం వాడుకోగలుగుతున్నారు. అధికారకంగా కేటాయింపుల ప్రకారం అందాల్సిన నీరు కూడా అందక రాయలసీమ విలవిలలాడుతుంటే, ఆ ప్రాంత ప్రాజెక్టులపై తెలంగాణ విషం చిమ్మడం, దానిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు భరించడం ఏంటి? అరకొర నీటి కారణంగా ఇప్పటికే వేల కోట్ల రూపాయల పంట నష్టం జరుగుతోంది.

## వ్యవసాయ రంగానికి ఊతమిస్తు



ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తరలించి గండికోట, చిత్రావతి రిజర్వాయర్లలో 35 టీఎంసీలను నిల్వ చేయగలిగితే, అది అనంతపురం నుండి కుప్పం వరకు వ్యవసాయ రంగానికి ఊతమిస్తుంది. సాగునీరు సకాలంలో అందితే వలసలు తగ్గుముఖం పట్టి, స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడతాయి. తెలంగాణ ప్రాజెక్టులతో పోలిస్తే, ఏపీ తన చట్టబద్ధమైన వాటాలోనే నీటిని పూర్తిగా తరలించుకోలేకపోతోంది. అలాంటప్పుడు అదనపు నీటిని దోచుకుంటున్నారనే ప్రచారం ఏంటి? ఈ ప్రాజెక్టుకు పెండింగ్‌లో ఉన్న కొద్దిపాటి పనులను పూర్తి చేయడానికి నిధుల కేటాయింపును ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకోవాలి. ఇది కేవలం నీటి తరలింపు పథకమే కాదు, రాయలసీమలో పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన జలవనరులను అందించే ఆర్థిక కారిడార్‌గా కూడా మారుతుంది. నీటి భద్రత ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయి, తద్వారా ప్రాంతీయ అసమానతలు తొలగిపోతాయి.

### 'జల దోపిడీ' నిందలపై సీమ ఆగ్రహం

రాయలసీమ ప్రాంతంపై పడుతున్న 'జల దోపిడీ' నిందలు ఇక్కడి ప్రజలను తీవ్రంగా కలచివేస్తున్నాయి. తమకు దక్కాల్సిన 144.7 టీఎంసీల నీటిని కూడా వాడుకోలేక పోతున్న తరుణంలో ఇలాంటి ఆరోపణలు రావడం సామాజిక అవమానంగా భావిస్తున్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం కేవలం ఒక ఇంజనీరింగ్ అద్భుతం కాదు, అది ఇక్కడి రైతాంగం ఆత్మగౌరవ ప్రతీక. సీమ బిడ్డల ప్రాథమిక హక్కులను కాలరాయడం వల్ల భవిష్యత్తులో సామాజిక అశాంతి నెలకొనే ప్రమాదం ఉంది. సిద్ధేశ్వరం అలుగు వంటి డిమాండ్లు కూడా ఇందుకే తెరపైకి వస్తున్నాయి. నీటి పంపిణీలో జరుగుతున్న అన్యాయంపై సీమలోని మేధావులు, రైతులు ఐక్యంగా గళమెత్తుతున్నారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పులను సాకుగా చూపి ఇప్పుడు ప్రాజెక్టును నిలిపివేయడం సరికాదన్నది సామాన్యుల వాదన. నీరు లేక ఎండిపోతున్న పొలాలను, ఖాళీ అవుతున్న గ్రామాలను చూస్తే పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. ఈ సామాజిక వేదనను ప్రభుత్వం గుర్తించాలి. కేవలం పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపితే సరిపోదు, సీమ ప్రయోజనాల విషయంలో కచ్చితమైన స్టాండ్ తీసుకోవాలి. లేనిపక్షంలో సామాజికంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. అనుమతుల సాధన శాశ్వత పరిష్కారం ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కేవలం న్యాయ పోరాటం మరియు పకడ్బందీ వాదనలోనే ఉంది.

కృష్ణా నదిలో వరద ప్రవాహం ఉండి, నీరు సముద్రంలో కలిసే సమయంలో ఆ నీటిని తీసుకోవడం ఎవరికీ నష్టం కలిగించదు. ఈ పాయింట్‌ను జాతీయ వేదికలపై ఏపీ ప్రభుత్వం గట్టిగా వినిపించాలి. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి అన్ని పక్షాలు ఏకతాటిపైకి వచ్చి రాయలసీమ హక్కుల కోసం పోరాడాలి.

### అనుసంధానం ప్రత్యేమ్నాయం

శ్రీశైలం భద్రతకు ముప్పు ఉన్నప్పుడు లేదా నిల్వ సామర్థ్యం తగ్గినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవచ్చునే నిబంధనలను ఉటంకించాలి. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని గాలేరు-నగరి, హంద్రీ-నీవా మరియు తెలుగుగంగ ప్రాజెక్టులతో సమర్థంగా అనుసంధానం చేయాలి. దీనివల్ల కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లోని చివరి ఆయకట్టు వరకు నీరు చేరుతుంది. అనుమతుల సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు, పనులను పారదర్శకంగా పూర్తి చేయాలి. అది సాధ్యమైనప్పుడే రాయలసీమ 'రతనాల సీమ'గా మారుతుంది. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చితేనే వెనుకబడిన ఈ ప్రాంతపు రైతులకు నిజమైన ఆశాదీపం లభిస్తుంది. సీమ ప్రజల జల ఆకాంక్షను గౌరవించడమే ప్రజాస్వామ్య ప్రభుత్వ లక్ష్యం కావాలి.



## కేవలం విద్యుత్ ఉత్పత్తి కోసం

కేవలం విద్యుత్ ఉత్పత్తి కోసం జలాశయాన్ని ఖాళీ చేయడం వల్ల రాయలసీమ ప్రాజెక్టులకు నీరు అందకుండా పోతోంది. విద్యుత్తు ఉత్పత్తి కూడా కనీస నీటి నిల్వలు నిర్ణీత స్థాయిలో ఉన్నప్పుడు మాత్రమే చేయాలి. లేకపోతే నీరు వృధా అవుతుంది. తెలంగాణ ఈ నియమాన్ని పాటించకపోగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాయలసీమ పథకాలపై అక్కసు వెళ్లగక్కుతోంది. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నేటికీ రాయలసీమను పావు వాడుకుంటోంది. నెలల తరబడి కృషలో పారే నీరు ప్రస్తుతం కేవలం కొన్ని వారాలకే పరిమితమవుతోంది. ఆ కొద్ది రోజుల్లోనే రోజుకు 3 టీఎంసీల చొప్పున నీటిని తరలించగలిగితేనే సీమ రిజర్వాయర్లు నిండుతాయి. నీళ్ళే రాక, విద్యుత్త ఉత్పత్తి కోసం నీటిని వదిలేస్తుంటే రాయలసీమ అవసరాలు తీరేదెలా? ముచ్చుమర్రి వంటి పాత ఎత్తిపోతల కేంద్రా లు రోజుకు కేవలం 0.25 టీఎంసీలనే తరలించగలవు, ఇది రాయలసీమ దాహార్తిని తీర్చడానికి ఏమాత్రం సరిపోదు. అందుకే సాంకేతిక పరంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం ఈ ప్రాంతానికి ఒక అనివార్యమైన నిర్మాణం.

## ఎక్కడ, ఎందుకు నిర్మిస్తున్నారు?



కృష్ణా జలాల పంపిణీలో రాయలసీమకు అన్యాయం జరుగుతోందనే వాదన ఉంది. రెండో ప్రధానమైన నది ప్రవాహం ఏపీలో కొనసాగుతున్నప్పటికీ ఇక్కడి నాలుగు జిల్లాలకు సాగునీటి లభ్యత అంతంతమాత్రంగానే ఉండడం దానికి ఉదాహరణగా చెబుతుంటారు. ఎక్కువమంది చదివినవి కృష్ణా నదిలో మిగులు జలాలు ఏటా సముద్రంలోకి వెళుతున్నా, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో వైఫల్యం సమస్యకు మూలంగా భావిస్తారు. ఇప్పటికే శ్రీశైలం కుడి ప్రధాన కాలువ, తెలుగు గంగ, గాలేరు-నగరి వంటివి అందుబాటులో ఉన్నప్పటికీ వాటి అసలు లక్ష్యాలకు మాత్రం చేరువ కాలేదు.

# పిఎస్ఎల్‌కు రెండు కొత్త జట్లు




పాకిస్తాన్ సూపర్ లీగ్ విస్తరణ దిశగా ఒక కీలక అడుగు వేసింది, ఈ పోటీలో పాల్గొనే ఎనిమిది జట్ల జాబితాకు రెండు కొత్త జట్లను జోడించింది. రికార్డు స్థాయిలో జరిగిన వేలం తర్వాత హైదరాబాద్ మరియు సియాల్కోట్ జట్లు ఏడవ మరియు ఎనిమిదవ ఫ్రాంచైజీలుగా టోర్నమెంట్లో ప్రవేశించనున్నాయి. ఈ వేలంలో ఆసక్తి ఉన్న పక్షలు భారీ మొత్తంలో డబ్బును వెచ్చించగా, ఈ రెండు కొత్త జట్లు పీఎస్-ఎల్ చరిత్రలోనే అత్యధిక ఫ్రాంచైజీ రుసుముకు అమ్ముడయ్యాయి. చికాగో కింగ్స్మెన్ను కూడా నడుపుతున్న అమెరికాకు చెందిన విమానయాన మరియు ఆరోగ్య సంరక్షణ సంస్థ అయిన ఎఫ్కెఎస్, హైదరాబాద్ యాజమాన్యాన్ని పీకేఆర్ 1.75 బిలియన్ల (6.2 మిలియన్ డాలర్లు) ధరకు సొంతం చేసుకుంది. ఈఎస్పిఎన్క్రిక్ఇన్ఫో నివేదిక ప్రకారం, రియల్ ఎస్టేట్ కన్సార్టియం అయిన ఓజెడ్ డెవలపర్స్, సియాల్కోట్ జట్టును పీకేఆర్ 1.85 బిలియన్ల (6.55 మిలియన్ డాలర్లు) ధరకు దక్కించుకుంది. ఈ వేలం పీకేఆర్ 1.1 బిలియన్ల కనీస ధరతో ప్రారంభమైంది, ఇది పదేళ్ల పాటు ఒక నిర్దిష్ట ఫ్రాంచైజీని నిర్వహించడానికి పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకు చెల్లించాల్సిన వార్షిక రుసుము. అయితే, సీఈఓ ఫవాద్ సర్వార్ నేతృత్వంలోని ఎఫ్కెఎస్ పీకేఆర్ 1.4 బిలియన్ల బిడ్తో ఈ ప్రక్రియను ప్రారంభించడంతో ఈ సంఖ్యలు పెరిగాయి. బిడ్డర్లు ప్రతిసారీ పీకేఆర్ 10 మిలియన్ల మొత్తాన్ని పెంచాల్సి ఉండగా, రెండు జట్లు తమ బిడ్లను పెంచడంతో వేలం త్వరలోనే ఉత్కంఠభరితంగా మారింది. త్వరలోనే ఎఫ్కెఎస్, ఆర్థిక సాంకేతిక సంస్థ అయిన ఐ2సితో బిడ్డింగ్ యుద్ధంలో చిక్కుకుంది. అయితే, పీకేఆర్ 1.75 బిలియన్ల విలువకు యాజమాన్య హక్కులను పొందడంలో ఎఫ్కెఎస్ ఐ2సిని అధిగమించింది. ఈ ఫ్రాంచైజీ రుసుము ఇప్పటికే ఉన్న ఇతర జట్లు చెల్లించే దానికంటే చాలా ఎక్కువ. వారి వార్షిక చెల్లింపు లాహోర్, కరాచీ మరియు పెషావర్ జట్లు కలిపి చెల్లించే మొత్తానికి దాదాపు మూడుప్రవేశించనున్నాయి. ఈ వేలంలో ఆసక్తి ఉన్న పక్షలు భారీ మొత్తంలో డబ్బును వెచ్చించగా, ఈ రెండు కొత్త జట్లు పీఎస్ఎల్ చరిత్రలోనే అత్యధిక ఫ్రాంచైజీ రుసుముకు అమ్ముడయ్యాయి. చికాగో కింగ్స్మెన్ను కూడా నడుపుతున్న అమెరికాకు చెందిన విమానయాన మరియు ఆరోగ్య సంరక్షణ సంస్థ అయిన ఎఫ్కెఎస్, హైదరాబాద్ యాజమాన్యాన్ని పీకేఆర్ 1.75 బిలియన్ల (6.2 మిలియన్ డాలర్లు) ధరకు సొంతం చేసుకుంది. దీనిలో కొన్ని పక్షలు మాత్రమే పాల్గొన్నాయి మరియు తక్కువ మొత్తంలో పెంపుదలలు జరిగాయి. అయితే, పీకేఆర్ 1.85 బిలియన్ల విలువతో అవి పీఎస్ఎల్ ఈఎస్పిఎన్క్రిక్ఇన్ఫో నివేదిక ప్రకారం, రియల్ ఎస్టేట్ కన్సార్టియం అయిన ఓజెడ్ డెవలపర్స్, సియాల్కోట్ జట్టును పీకేఆర్ 1.85 బిలియన్ల రెట్లు ఎక్కువగా ఉంది. పీసీబీ రెండో జట్టుకు కనీస ధరను పీకేఆర్ 1.7 బిలియన్లకు పెంచింది, దీనిలో కొన్ని పక్షలు మాత్రమే పాల్గొన్నాయి మరియు తక్కువ మొత్తంలో పెంపుదలలు జరిగాయి. అయితే, పీకేఆర్ 1.85 బిలియన్ల విలువతో అత్యంత ఖరీదైన ఫ్రాంచైజీగా నిలిచాయి.

## ప్రారంభమైన మహిళల ఐపిఎల్

### ఎంఐ వర్సెస్ ఆర్సిబి తొలి పోరు




మహిళల ప్రీమియర్ లీగ్ (భూపా) నవీ ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ మరియు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగే మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. టాస్ గెలిచిన ఆర్‌సిబి కెప్టెన్ స్మృతి మంధాన ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఒక అద్భుతమైన ప్రారంభోత్సవ కార్యక్రమం జరగాల్సి ఉన్నందున, టాస్ ముందుగానే వేశారు. మ్యాచ్ చివరి దశలో మంచు ప్రభావం చూపే అవకాశం ఉన్నందున తాము ముందుగా బౌలింగ్ ఎంచుకున్నామని మంధాన చెప్పింది. "మేము ముందుగా బౌలింగ్ చేయబోతున్నాము. ఈ మైదానంలో, ముఖ్యంగా రెండో సగంలో మంచు కీలక పాత్ర పోషిస్తుంది, మరియు ఇది పరిస్థితులు త్వరగా మారే మైదానం. మేము ప్రారంభంలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ప్రత్యర్థిని కట్టడి చేయాలనుకుంటున్నాము. ఇది అద్భుతంగా ఉంది. అమ్మాయిలందరూ చాలా బాగా కలిసిపోయారు. ఇది ఒక యువ జట్టు, విదేశీ క్రీడాకారిణులు చక్కగా సర్దుకుపోయారు, మరియు ఇది చాలా సరదా వాతావరణం," అని ఆమె టాస్ సమయంలో చెప్పింది. అనారోగ్యంగా ఉన్నందున హేలీ మాథ్యూస్ ఈ మ్యాచ్ ఆడటం లేదని ఎంఐ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ టాస్ సమయంలో తెలియజేసింది. గ్రేస్ హారిస్, నాడిన్ డి క్లర్క్, లారెన్ బెల్ మరియు లిన్సీ స్మిత్ జట్టులోని నలుగురు విదేశీ క్రీడాకారిణులు. ఆడే ౧× ఆర్సిబి: స్మృతి మంధాన(కెప్టెన్), గ్రేస్ హారిస్, దయాలన్ హేమలత, రిచా ఘోష్(వికెట్ కీపర్), రాధా యాదవ్, నాడిన్ డి క్లర్క్, అరుంధతి రెడ్డి, శ్రేయాంక పాటిల్, ప్రేమ రావత్, లిన్సీ స్మిత్, లారెన్ బెల్. ఎంఐ: నాట్ స్కివర్-బ్రంట్, జి కమలినీ(వికెట్ కీపర్), అమేలియా కెర్, హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), అమన్‌జోత్ కౌర్.

# ఏఓ నుంచి కిర్గియోస్ తప్పుకున్నాడు




జనవరి 18 శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే ఆస్ట్రేలియన్ ఓపెన్ 2026 నుంచి ఆస్ట్రేలియా టెన్నిస్ ఆటగాడు నిక్ కిర్గియోస్ వైదొలిగాడు. ఐదు సెట్ల మ్యాచ్ల శారీరక అవసరాలకు తాను సిద్ధంగా లేనందున సింగిల్స్ డ్రాలో పోటీ పడబోనని ప్రకటించాడు. ఆస్ట్రేలియన్ స్టార్ టోర్నమెంట్లోని మూడు వైల్డ్ కార్డ్ ఎంట్రీలలో ఒకడిగా ఉంటాడని భావించారు, కానీ ఇప్పుడు సింగిల్స్ ఈవెంట్ నుండి వైదొలిగాడు. 30 ఏళ్ల ఈ ఆటగాడు ఇటీవలి కాలంలో అనేక గాయాలతో ఇబ్బంది పడుతున్నాడు. 11 సంవత్సరాల క్రితం తన సొంత గ్రాండ్ స్లామ్లో క్వార్టర్ ఫైనల్స్కు చేరుకున్న కిర్గియోస్, స్వదేశీయుడు థనాసి కొక్కినాకిస్తో కలిసి డబుల్స్ పోటీలో పాల్గొంటాడు. సింగిల్స్ నుండి వైదొలగాలని తన నిర్ణయాన్ని వెల్లడిస్తూ, ఐదు సెట్టర్గా ఆడటం వల్ల కలిగే నష్టాన్ని భరించడానికి తన శరీరం సిద్ధంగా లేదని ఆస్ట్రేలియన్ ఆటగాడు పేర్కొన్నాడు. ఇదంతా బిల్డింగ్ బ్లాక్స్, మరియు నేను వచ్చే ఏడాది తిరిగి వచ్చి పోటీ చేయడానికి ఉత్సాహంగా ఉంటాను. అక్కడ కలుద్దాం, "అని కిర్గియోస్ తన ఇన్స్టాగ్రామ్ స్టోరీలో రాశాడు. 2022 వింబుల్డన్ ఫైనల్లో నోవాక్ జొకోవిచ్ చేతిలో ఓడిపోయిన తర్వాత, కిర్గియోస్ మణికట్టు పునర్నిర్మాణ శస్త్రచికిత్స మరియు రెండు మోకాలి ఆపరేషన్లు చేయించుకున్నాడు. గాయాల కారణంగా అతని ప్రపంచ ర్యాంకింగ్స్ 670కి పడిపోయాయి. ఇటీవల, అతను బ్రిస్బేన్ ఓపెన్లో ఆడాడు మరియు అలెగ్జాండర్ కోవాసెవిచ్పై ఓటమిని అంగీకరించాడు. కిర్గియోస్ 2022లో ఆస్ట్రేలియన్ ఓపెన్లో పురుషుల తో కొన్ని మంచి సంభాషణల తర్వాత, ఈ సంవత్సరం కోసం డబుల్స్పై దృష్టి పెట్టాలని నేను పిలుపునిచ్చాను. నేను ఫిట్గా ఉన్నాను మరియు కోర్టుకు తిరిగి వచ్చాను, కానీ ఐదు సెట్టర్లు వేరే మృగం, మరియు నేను ఇంకా అంత దూరం వెళ్ళడానికి సిద్ధంగా లేను. ఈ టోర్నమెంట్ నాకు అన్నీ అర్థం, కానీ తమ సమయాన్ని లెక్కించడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తికి నా స్థానాన్ని ఇవ్వడం నాకు ఇష్టం. ఇదంతా బిల్డింగ్ బ్లాక్స్, మరియు నేను వచ్చే ఏడాది తిరిగి వచ్చి పోటీ చేయడానికి ఉత్సాహంగా ఉంటాను. అక్కడ కలుద్దాం, "అని కిర్గియోస్ తన ఇన్స్టాగ్రామ్ స్టోరీలోఅతను బ్రిస్బేన్ ఓపెన్లో ఆడాడు మరియు అలెగ్జాండర్ కోవాసెవిచ్పై ఓటమిని అంగీకరించాడు. కిర్గియోస్ 2022లో ఆస్ట్రేలియన్ ఓపెన్లో పురుషుల డబుల్స్ టైటిల్ను కొక్కినాకిస్తో కలిసి గెలుచుకున్నాడు. ఈ జంట మాథ్యూ ఎబ్డెన్ మరియు మాక్స్ పర్సెల్ జంటను వరుస సెట్లలో ఓడించింది. వారు ఈ విజయాన్ని పునరావృతం చేసి మరోసారి రాశాడు. 2022 వింబుల్డన్ ఫైనల్లో నోవాక్ జొకోవిచ్ చేతిలో ఓడిపోయిన తర్వాత, కిర్గియోస్ మణికట్టు పునర్నిర్మాణ శస్త్రచికిత్స మరియు రెండు మోకాలి ఆపరేషన్లు చేయించుకున్నాడు. గాయాల కారణంగా అతని ప్రపంచ ర్యాంకింగ్స్ 670కి పడిపోయాయి. ఇటీవల, అతను బ్రిస్బేన్ ఓపెన్లో ఆడాడు మరియు అలెగ్జాండర్ కోవాసెవిచ్పై ఓటమిని అంగీకరించాడు. కిర్గియోస్ 2022లో ఆస్ట్రేలియన్ ఓపెన్లో పురుషుల డబుల్స్ టైటిల్ను కొక్కినాకిస్తో కలిసి గెలుచుకున్నాడు. ఈ జంట మాథ్యూ ఎబ్డెన్ మరియు మాక్స్ పర్సెల్ జంటను వరుస సెట్లలో ఓడించింది. వారు ఈ విజయాన్ని పునరావృతం చేసి మరోసారి టైటిల్ను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## సబలెంకా సెమీస్‌లోకి




గత సంవత్సరం మెల్బోర్న్ ఫైనల్ను పునరావృతం చేస్తూ శుక్రవారం బ్రిస్బేన్లో జరిగిన మ్యాచ్లో మాడిసన్ కీస్ను ఓడించి ప్రపంచ నంబర్ వన్ అరినా సబలెంకా ఆస్ట్రేలియన్ ఓపెన్ హెచ్చరిక పంపింది. దాదాపు 12 నెలల క్రితం కీస్ సబలెంకాను ఆశ్చర్యపరిచింది, కానీ బెలారసియన్ 6-3, 6-3 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్కు చేరుకుంది. రష్యాకు చెందిన దయానా య్యాస్ట్రెమ్స్కాపై మూడు గంటల పాటు జరిగిన విజయం తర్వాత కీస్ 24 గంటల కంటే తక్కువ సమయంలో ఆడింది మరియు ఆమె తొడపై భారీ స్ట్రాపింగ్ ఉంది. ఆమె అసాధారణమైన లోపంతో కూడిన ప్రదర్శనను ఇచ్చింది మరియు సబలెంకా వరుస అద్భుతమైన రిటర్న్లను సాధించడంతో సర్వ్లో ఇబ్బంది పడింది. జనవరి 18న ఆస్ట్రేలియన్ ఓపెన్ ప్రారంభమైన నాలుగు సంవత్సరాలలో తన మూడవ మెల్బోర్న్ టైటిల్ను లక్ష్యంగా చేసుకున్న సబలెంకా, ఈ సంవత్సరం మొదటి మేజర్ కంటే ముందు బ్రిస్బేన్ టోర్నమెంట్ తన ఫామ్ను కనుగొనడంలో సహాయపడుతుందని చెప్పింది. "నేను ప్రీ-సీజన్లో పనిచేస్తున్న విషయాలను కోర్టులో తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాను, నెట్లోకి రావడం వంటివి" అని ఆమె చెప్పింది. "నేను నా సర్వ్పై పని చేస్తున్నాను మరియు అది కొంచెం మెరుగ్గా పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది. "నేను కొన్ని మ్యాచ్లను పొందడానికి, కొన్ని విజయాలను పొందడానికి, మళ్ళీ లయను పొందడానికి ప్రయత్నిస్తున్నాను. "11వ సీడ్ ప్రపంచ ఐదవ నంబర్ ఎలెనా రైబాకినాను 6-2, 2-6, 6-4తో ఓడించడానికి తన ధైర్యాన్ని నొక్కిన తర్వాత సబలెంకా చివరి నాలుగులో చెక్ ఆశ్చర్యకరమైన ప్యాకేజీ కరోలినా ముచోవాతో ఆడుతుంది. ముచోవా మొదటి సెట్ను అసాధారణమైన రైబాకినాతో అధిగమించింది, చివరికి ఆమె రెండవదాన్ని సాధించడానికి కొంత లయను కనుగొంది. కానీ ముచోవా మూడవ సెట్లో ఒకసారి మాజీ వింబుల్డన్ ఛాంపియన్ను బద్దలు కొట్టి లైన్ను అధిగమించింది, దీనికి ఆమె ప్రత్యర్థి చేసిన 42 అనవసర తప్పిదాలు సహాయపడ్డాయి. ముచోవా తన చివరి మూడు మ్యాచ్లను సబలెంకాతో గెలిచింది, అయితే చివరిది 2024లో చైనా ఓపెన్లో జరిగింది. "ఇది ఒకటిన్నర సంవత్సరం క్రితం అయితే, మేమిద్దరం మునుపటి కంటే భిన్నమైన ఆటగాళ్లం" అని ముచోవా అన్నారు. "కానీ అవును, ముందు జరిగిన ఈ మ్యాచ్లు చాలా పొడవుగా ఉన్నాయి యుద్ధాలు, నేను ఎల్లప్పుడూ త్రీ-సెట్టర్స్ అని అనుకుంటున్నాను మరియు ఏ విధంగానైనా వెళ్ళవచ్చు."

# క్లాసికో ఫైనల్‌కు రియల్




గురువారం సౌదీ అరేబియాలో జరిగిన స్పానిష్ సూపర్ కప్ సెమీఫైనల్లో క్సాబి అలోన్సో నేతృత్వంలోని రియల్ మాడ్రిడ్ జట్టు అట్లెటికో మాడ్రిడ్ను 2-1 తేడాతో ఓడించి, ప్రత్యర్థి బార్సిలోనాతో క్లాసికో ఫైనల్ పోరుకు సిద్ధమైంది. ఫెడె వాల్వర్డే అద్భుతమైన ఫ్రీ-కిక్ మరియు రోడ్రిగో గోస్ స్ట్రైక్ మాడ్రిడ్ అన్ని పోటీలలో వరుసగా ఐదవ విజయాన్ని సాధించడంలో సహాయపడింది, అలెగ్జాండర్ సోర్లోత్ డియెగో సిమియోన్ నేతృత్వంలోని అట్లెటికోకు ఒక విజయం సాధించాడు, జెడ్డాలో అతను స్వల్పంగా రాణించాడు. 2025 చివరి నాటికి అలోన్సో అస్థిరమైన ఫామ్లో ఉన్న తర్వాత ఓటమికి దగ్గరగా ఉన్నాడు, కానీ అతని జట్టు కొన్ని ప్రదర్శనలు పూర్తిగా నమ్మశక్యంగా లేకపోయినా నెమ్మదిగా సానుకూల ఫలితాల రూపంలో తన స్థానాన్ని సంపాదించుకుంది. స్పానిష్ కోచ్ అక్టోబర్లో తన మొదటి క్లాసికోలో బార్సిలోనాపై మాడ్రిడ్ను విజయానికి నడిపించాడు, అతని జట్టు క్షణించడం ప్రారంభించింది. "గోలింగ్ లేకుండా చాలా ఆటల తర్వాత, ఈ రోజు దానికి తిరిగి రావడానికి, జట్టు గెలవడానికి సహాయపడటానికి గొప్ప ఆట," అని వాల్వర్డే మోవిస్టార్తో తన మొదటి గోల్ చేసిన తర్వాత చెప్పాడు. "మనం కూడా స్వీయ విమర్శనాత్మకంగా ఉండాలి, మనకు అవకాశాలు ఉన్నాయి కానీ వారికి మరిన్ని ఉన్నాయి మరియు వారు మనకంటే చాలా బాగా ఆడారు, మనం దానిని సరిదిద్దుకుంటూ మరియు మెరుగుపరుచుకుంటూ ఉండాలి. "మోకాలి బెణుకు నుండి కోలుకుంటున్న ఫ్రెంచ్ సూపర్ స్టార్ కైలియన్ ఎంబప్పేతో, ఆదివారం రియల్ బెటిస్తో జరిగిన హ్యాట్రిక్ తర్వాత అలోన్సో యువ స్ట్రైకర్ గొంజలో గార్సియాను దాడి మధ్యలో ఉంచాడు. సెప్టెంబర్లో లా లిగా డెర్బీలో జట్లు తలపడినప్పుడు అట్లెటికో తమ నగర ప్రత్యర్థులను 5-2 తేడాతో ఓడించింది, కానీ ఇది చాలా దగ్గరగా జరిగిన వ్యవహారం. వాల్వర్డే యొక్క భయంకరమైన ఫ్రీ-కిక్ పేలవమైన స్థితిలో ఉన్న గోడలో సోర్లోత్ను దాటి వెళ్లి జాన్ ఓబ్లాక్ను దాటి వెళ్ళినప్పుడు కేవలం రెండు నిమిషాల తర్వాత లాస్ బ్లాంకోస్ ఆధిక్యంలోకి వెళ్ళింది. నార్వేజియన్ అట్లెటికో ఫార్వర్డ్ దానిని నిరోధించడానికి ఎక్కువ చేసి ఉండవచ్చు మరియు ఓబ్లాక్ తన చేతితో షాట్ కొట్టాడు కానీ అతని పూర్తి శక్తి కారణంగా దాన్ని ఆపలేకపోయాడు. వాల్వర్డే తీవ్రంగా సంబరాలు చేసుకున్నాడు, తన తలపై తానే కొట్టుకున్నాడు, ఇప్పటివరకు కష్టతరమైన సీజన్లో తన దక్కు విరగొట్టినందుకు స్పష్టంగా సంతోషంగా ఉన్నాడు. ఆధిక్యంలోకి వెళ్లడం ద్వారా రియల్ మాడ్రిడ్ మరింత లోతుగా కూర్చుని, అట్లెటికోను దాడి చేసి, వారిని సమం చేయడానికి ప్రయత్నించేలా చేసే హక్కును సంపాదించింది. రోజిబ్లాంకోస్ కౌంటర్లో ఉండగానే మాడ్రిడ్ వారిని దెబ్బతీసింది, కుడివైపు నుండి లోపలికి తేలుతున్న రోడ్రిగోను ఓబ్లాక్ బాగా ఆదుకున్నాడు. అట్లెటికో కొన్ని అవకాశాలను సృష్టించడం ప్రారంభించింది మరియు విరామానికి ముందే సమం చేసి ఉండేవాడు. మాడ్రిడ్ గోల్ కీపర్ థిబాట్ కోర్టోయిస్ సోర్లోత్ హెడర్ను గోల్ నుండి తప్పించగా, టార్గెట్ మ్యాన్ కోనర్ గల్లాఘర్ క్రాస్ను గోల్ వైపుకు తిప్పాడు. గత 11 మ్యాచ్లలో కేవలం రెండు గోల్స్ మాత్రమే చేసిన జూలియన్ అల్వారెజ్ గోల్ వైపు కాల్పులు జరిపాడు, కానీ కోర్టోయిస్ కూడా అతనిని అడ్డుకున్నాడు. రోడ్రిగో 55వ నిమిషంలో ఐదు మ్యాచ్లలో తన మూడవ గోల్తో మాడ్రిడ్ ఆధిక్యాన్ని పెంచాడు, గత కొన్ని వారాలుగా తన ఫామ్లో గొప్ప ఫామ్ను కొనసాగించాడు. బ్రెజిలియన్ ఆటగాడు అట్లెటికో రక్షణ మధ్యలో ఒక ఖాళీని కనుగొన్నాడు మరియు ఓబ్లాక్ను దాటి బంతిని స్వీప్ చేయడానికి తన కూల్గా ఉన్నాడు. - సోర్లోత్ చివరికి స్ట్రైక్ చేశాడు -మూడు నిమిషాల తర్వాత అట్లెటికో ఎదురుదెబ్బ కొట్టాడు, గియులియానో సిమియోన్ క్రాస్ నుండి హెడర్తో సోర్లోత్ చివరకు వల కనుగొన్నాడు. ఆ స్ట్రైకర్ డిఫెండర్ రౌల్ అసెన్సియోను తగినంతగా కొట్టి, అతనికి జరిమానా విధించకుండా తల ఊపాడు. అట్లెటికో చివరి దశలో దగ్గరగా వచ్చింది, అదనపు సమయాన్ని బలవంతంగా అమలు చేయడానికి వారు ఫలించలేదు, కోర్టోయిస్ విన్యాసపూరితంగా ఆంటోయిన్ గ్రీజ్మాన్ ప్రయత్నాన్ని ఆదా చేశాడు మరియు మార్కోస్ లోరెంటే బాధాకరమైన షాట్ను కొట్టాడు. సౌదీ అరేబియాలో అట్లెటికో వెండి సామాగ్రిని జెడ్డాలో అతను స్వల్పంగా రాణించాడు. 2025 చివరి నాటికి అలోన్సో అస్థిరమైన ఫామ్లో ఉన్న తర్వాత ఓటమికి దగ్గరగా ఉన్నాడు, కానీ అతని జట్టు కొన్ని ప్రదర్శనలు పూర్తిగా నమ్మశక్యంగా లేకపోయినా నెమ్మదిగా సానుకూల ఫలితాలమాకు అవకాశాలు ఉన్నాయి కానీ బంతి లోపలికి వెళ్లలేదు" అని అట్లెటికో కెప్టెన్ కోక్ మోవిస్టార్తో అన్నారు. కాటలాన్స్ బుధవారం రూపంలో తన స్థానాన్ని సంపాదించుకుంది. స్పానిష్ కోచ్ అక్టోబర్లో తన మొదటి క్లాసికోలో బార్సిలోనాపై మాడ్రిడ్ను విజయానికి నడిపించాడు, అతని జట్టు క్షణించడం ప్రారంభించింది. "గోలింగ్ లేకుండా చాలా ఆటల తర్వాత, ఈ రోజు దానికి తిరిగి రావడానికి, జట్టు గెలవడానికి అట్లెటికో చివరి దశలో దగ్గరగా వచ్చింది, అదనపు సమయాన్ని బలవంతంగా అమలు చేయడానికి వారు ఫలించలేదు, కోర్టోయిస్ విన్యాసపూరితంగా ఆంటోయిన్సంపాదించాలనే ఆశలు త్వరగా ముగియడంతో, అల్వారెజ్ స్టాపేజ్ సమయంలో లోతుగా గోల్ ముఖంపై ఒక షాట్ కొట్టాడు. "మేము ఫైనల్లో ఉండాలనుకున్నందున మేము కలత చెందాము... మాకు అవకాశాలు ఉన్నాయి కానీ బంతి లోపలికి వెళ్లలేదు" అని అట్లెటికో కెప్టెన్ కోక్ మోవిస్టార్తో అన్నారు. కాటలాన్స్ బుధవారం అథ్లెటిక్ బిల్బావోను 5-0 తేడాతో మాడ్రిడ్ బార్సిలోనాతో తలపడుతుంది.

## భారత్ న్యూజిలాండ్ వన్డే సమరం




భారత పురుషల క్రికెట్ జట్టు కొత్త ఏడాదిలో తొలి మ్యాచ్ ఆడేందుకు సిద్ధమవుతోంది. జనవరి 11 నుంచి భారత్-న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ ఆరంభం కానుంది. ఈ సిరీస్లో భాగంగా తొలి వన్డే వడోదర వేదికగా ఆదివారం జరగనుంది. ఈ మ్యాచ్ కోసం భారత జట్టు తమ ప్రాక్టీస్ను ఆరంభించింది. కెప్టెన్ శుభ్మన్ గిల్ తిరిగి రావడంతో జట్టును నడిపించనున్నాడు. అదేవిధంగా వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా పూర్తి ఫిట్నెస్ సాధించాడు. ఇటీవల జరిగిన అన్ని ఫిట్నెస్ పరీక్షలో అతడు ఉత్తర్ణీత సాధించాడు. దీంతో అతడు కూడా కివీస్తో సిరీస్లో ఆడనున్నాడు.

బ్రేస్వెల్ సారథ్యంలో కివీస్ జట్టు కూడా భారత్ గడ్డపై అడుగుపెట్టింది. సిరీస్ను విజయంతో ఆరంభించాలని ఇరు జట్లు పట్టుదలతో ఉన్నాయి. అయితే పర్యాటక జట్టుతో పోలిస్తే టీమిండియా పటిష్టంగా ఉంది. ఈ సిరీస్ కివీ స్టార్ ప్లేయర్లు మిచెల్ సాంట్నర్, టామ్ లాథమ్, రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్ దూరమయ్యారు. భారత్ మాత్రం విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ వంటి సీనియర్ ప్లేయర్లతో బలంగా ఉంది. ఈ నేపథ్యంలో భారత తుది జట్టు కూర్పుపై ఓ లుక్కేద్దాం.

యశస్వికి నో ఛాన్స్..?

సౌతాఫ్రికా సిరీస్కు శుభ్మన్ గిల్ దూరంగా ఉండడంతో భారత ఇన్నింగ్స్ను రోహిత్ శర్మతో కలిసి యశస్వి జైశ్వాల్ ఆరంభించాడు.

సూర్య www.suryaa.com

# సినిమా



## ఆస్కార్ జనరల్ ఎంట్రీ లిస్ట్‌లో చరిత్ర సృష్టించిన హోంబాలే ఫిల్మ్స్

భారతీయ సినిమా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబాలే ఫిల్మ్స్ మరో ప్రతిష్టాత్మక మైలురాయిని అందుకుంది. 2025లో విడుదలై ఘన విజయం సాధించిన 'మహావతార్ నరసింహ', 'కాంతార: చాప్టర్ 1' సినిమాలు అధికారికంగా ఆస్కార్ జనరల్ ఎంట్రీ లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాయి. ఇది భారతీయ సినిమాకు, హోంబాలే ఫిల్మ్స్‌కు గర్వకారణమైన క్షణం. రిషబ్ శెట్టి దర్శకత్వంలో విజయ్ కిరగందూర్ నిర్మించిన 'కాంతారా: చాప్టర్ 1', అలాగే అశ్విన్ కుమార్ దర్శకత్వంలో రూపొందిన 'మహావతార్ నరసింహ' (హోంబాలే ఫిల్మ్స్ ప్రెజెంటేషన్) బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించడమే కాకుండా, అద్భుతమైన కథ, సాంస్కృతిక ప్రామాణికత, సాంకేతిక నైపుణ్యం, విజువల్ గ్రాండియర్‌కు విశేష ప్రశంసలు అందుకున్నాయి. ఈ రెండు చిత్రాలు ఆస్కార్ జనరల్ ఎంట్రీ లిస్ట్‌లో చేరడం ద్వారా ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ నిర్మాత, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే/రచన, ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్, ఉత్తమ సినిమాటోగ్రఫీ వంటి ప్రధాన విభాగాల్లో అకాడమీ పరిశీలనకు అర్హత సాధించాయి. ముఖ్యంగా, ఈ ఏడాది ఆస్కార్ జనరల్ ఎంట్రీ లిస్ట్‌లో చోటు దక్కించుకున్న ఐదు భారతీయ సినిమాల్లో రెండు హోంబాలే ఫిల్మ్స్‌వే కావడం విశేషం. పవర్ ఫుల్ కథలకు అండగా నిలవడం, క్రియేటివ్ బౌండరీస్ దాటడం, భారతీయ సినిమాను అంతర్జాతీయ వేదికలపై నిలబెట్టడం..ఇవన్నీ హోంబాలే ఫిల్మ్స్ ప్రయాణంలో మరోసారి రుజువయ్యాయి..



## ప్రీమియర్ షోల కోసం మెగాప్లాన్

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మన శంకర వరప్రసాద్‌గారు సినిమా రిలీజ్‌కి సమయం దగ్గరపడుతోంది. జనవరి 12న వస్తున్న ఈ సినిమా పర్ఫెక్ట్ సంక్రాంతి సీజన్ కు సెట్టయ్యే కంటెంట్‌తో సిద్ధమవుతోంది. మెగాస్టార్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికే వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ముఖ్యంగా హుక్ స్టెప్ సాంగ్‌కి వచ్చిన రెస్పాన్స్ చూస్తుంటే థియేటర్ల వద్ద మెగామాస్ జాతర ఖాయమనిపిస్తోంది. బాక్సాఫీస్ వద్ద మరోసారి చిరు మ్యాజిక్ రిపీట్ అవుతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. సాధారణంగా పెద్ద హీరోల సినిమాలు వస్తున్నాయంటే రిలీజ్‌కి ముందు రకరకాల టెన్షన్లు ఉంటాయి. టికెట్ రేట్లు, పర్మిషన్లు, షో టైమింగ్స్ ఇలా చాలా విషయాలు చివరి నిమిషంలో గందర గోళం సృష్టిస్తుంటాయి. ఇటీవలే ది రాజాసాబ్ సినిమా విషయంలో కూడా అభిమానులు ఇలాంటి చేదు అనుభవాలను ఎదుర్కొన్నారు. రిలీజ్‌కి కొద్ది గంటల ముందు వరకు క్లారిటీ లేకపోవడంతో అందరిలోనూ ఒక రకమైన ఆందోళన నెలకొంది. అయితే ఈసారి మెగాస్టార్ సినిమా విషయంలో నిర్మాత సాహు గారపాటి చాలా అలర్ట్‌గా ఉన్నారు. వేరే సినిమాల విషయంలో జరిగిన తప్పులు ఇక్కడ జరగకుండా ముందే జాగ్రత్త పడుతున్నారు. తెలంగాణలో ఎలాంటి ఆటంకాలు లేకుండా రిలీజ్ సాఫీగా సాగేలా ప్లాన్ చేస్తున్నారు. చివరి నిమి షంలో హడావుడి పడకుండా అన్నీ పక్కాగా ఉం డేలా చూసుకుంటున్నారు. ప్రొడక్షన్ టీమ్ చేస్తున్న ఈ గ్రౌండ్ వర్క్ ఇప్పుడు ఫ్యాన్స్‌కి పెద్ద రిలీఫ్ ఇస్తోంది. తెలంగాణ ప్రభుత్వం నుంచి పెయిడ్ ప్రీమియర్స్‌కి సంబంధించి సానుకూల స్పందన వస్తోంది. 500 రూపాయల టికెట్ ధరతో షోలు వేసేందుకు ఉత్తర్వులు ఈరోజే వచ్చే అవకాశం ఉంది. ఇది ఖరారైన వెంటనే బుకింగ్స్ ఓపెన్ చేస్తా రని తెలుస్తోంది. రాజా సాబ్ లాంటి సినిమాలకి జరిగినట్లు కాకుండా ఇక్కడ ప్రతిదీ ముందే క్లియర్ చేసుకుంటూ వెళ్తున్నారు. దీంతో ఫ్యాన్స్‌కి ఎక్కడా కన్ఫ్యూజన్ లేకుండా టికెట్లు దొరికే ఛాన్స్ ఉంది. ఇక సినిమాలో మరో పెద్ద సర్‌ప్రైజ్ కూడా దాగుంది. ఇప్పటికే హిట్ అయిన హుక్ స్టెప్ సాంగ్‌ని మించిపోయేలా ఒక స్పెషల్ సాంగ్‌ని అనిల్ రావిపూడి డిజైన్ చేశారు. ఈ పాటను యూట్యూబ్‌లో రిలీజ్ చేయకుండా నేరుగా థియేటర్లోనే చూపిం చాలని మేకర్స్ డిసైడ్ అయ్యారు. ప్రమోషన్ల హడా వుడి లేకుండా సైలెంట్‌గా వచ్చే ఈ ఎలిమెంట్ థియేటర్లో ఫ్యాన్స్‌కి పూనకాలు తెప్పించడం గ్యారెంటీ.

## భర్త మహాశయులకు విజ్ఞప్తిలో సర్‌ప్రైజ్ ఉంది అందరికీ కనెక్ట్ అయ్యే మూవీ



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ భర్త మహాశయులకు విజ్ఞప్తి. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటించిన ఈ చిత్రం, ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలతో హ్యూజ్ బజ్‌ను సృష్టించింది. ఈ సినిమా జనవరి 13న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

ఆషిక రంగనాథ్ మాట్లాడుతూ... డైరెక్టర్ కిషోర్ తిరుమల గారితో ముందు ఒక ప్రాజెక్ట్ చేయాలని అనుకున్నాం. కానీ కొన్ని కారణాల వలన ఇది కుదరలేదు. తర్వాత భర్త మహాశయులకు విజ్ఞప్తి కథ చెప్పారు. కథ విన్నప్పుడే ఇందులో మోడ్రన్ గర్ల్ పాత్ర చేయాలని అనుకున్నాను. ఆయన కూడా అదే పాత్రకి అనుకున్నానని చెప్పారు. నా సామిరంగతో పోల్చుకుంటే ఇది కంప్లీట్ గా డిఫరెంట్ క్యారెక్టర్. ఖచ్చితంగా నా కెరీర్ లో చాలా కొత్తగా వుంటుంది.

-ఇందులో నా పాత్ర పేరు మానస శెట్టి. ఇప్పుడున్న అమ్మాయిలు రిలేట్ అయ్యే క్యారెక్టర్.

-రవితేజ గారి ఎనర్జీని మ్యాచ్ చేయడం చాలా కష్టం. అందులోనూ నాకు తెలుగు అంతగా రాదు. అయితే డైరెక్టర్ గారు చాలా సపోర్ట్ చేశారు. ఆయన చాలా సెన్సిబుల్ డైరెక్టర్. మా పాత్రలని చాలా జాగ్రత్తగా డిజైన్ చేశారు. కాస్ట్యూమ్స్ విషయంలో కూడా చాలా కేర్ తీసుకున్నారు. డైరెక్టర్‌గారు నా క్యారెక్టర్ చాలా అందంగా చూపించారు.

-కమర్షియల్ సినిమాల్లో హీరోల పాత్రల్లో ఎలాంటి తప్పులు కనిపించవు. కాకపోతే ఇప్పుడు కథల్లో చాలా మార్పులు వస్తున్నాయి. ప్రతి క్యారెక్టర్‌లో ఏదో ఒక తప్పు, లేదా లోపం వుంటుంది. అలాంటి పాత్రలని చూడటానికి ఆడియన్స్ ఆసక్తి చుపిస్తున్నారు. ఇప్పుడున్న రిలేషన్షిప్స్‌లో చాలా కాన్ఫ్లిక్ట్స్ వున్నాయి. అలాంటి అంశాలని దర్శకుడు అద్భుతంగా అందరూ రిలేట్ అయ్యేలా హ్యాండిల్ చేశారు.

## నారి నారి నడుమ మురారి పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

చార్మింగ్ స్టార్ శర్వా, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో నటిస్తున్న హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ నారి నారి నడుమ మురారి. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. జనవరి 14న ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ రామ్ అబ్బరాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ చూస్తుంటే.. సంక్రాంతి వైబ్ కనిపిస్తుంది.. సంక్రాంతి కోసమే తీసిన సినిమానా ఇది?**

ఇది పండగ లాంటి సినిమానే. కాకపోతే శర్వా గారి బైకర్ సినిమా విడుదల కావాల్సింది. అయితే కొన్ని కారణాలవల్ల అది వాయిదా పడింది. దీంతో మాకు సంక్రాంతికి వచ్చే మంచి అవకాశం దొరికింది. మంచి యూత్ ఫుల్ ఫన్ ఉన్న ఎంటర్టైన్మెంట్ ఇది. చిన్నప్పటి నుంచి సం క్రాంతికి ఎన్నో సినిమాలు చూస్తూ పెరిగా. ఇప్పుడు డైరెక్టర్‌గా ఫస్ట్ టైం సంక్రాంతికి నా సినిమా రావడం అనేది నాకు చాలా ఆనందాన్ని కలిగి స్తోంది. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్మెంట్‌తో అందరి ఆడియన్స్‌ని అలరించ డం ఇష్టం. నేను తీసిన వివాహ భోజనంబు, సామజవరగమన, ఇప్పుడు ఈ సినిమా కూడా చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్. అందరూ కలిసి హాయిగా చూసి ఎంజాయ్ చేసేలా వుంటుంది. నాకు ఫ్యామిలీ ఎంటర్టై న్మెంట్ వున్న సినిమాలు చేయడమే చాలా ఇష్టం.

**ఇద్దరమ్మాయిలతో చాలా కథలు వచ్చాయి కదా.. ఈ ప్రేమ కథ ఎలా ఉండబోతుంది**

ఇద్దరమ్మాయిలు, ఒక అబ్బాయి అంటే ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని ఫీలింగు వస్తుంది. కానీ ఇందులో చాలా కొత్త పాయింట్ ఉంది. సామజవరగమన ట్రైలర్ లో చూస్తే అసలు కాన్ఫ్లిక్ట్ మేము రివిల్ చేయలేదు. ఇంటర్వెల్ దగ్గర అసలు కాన్ఫ్లిక్ట్ వస్తుంది. అది ఒక కొత్తదనాన్ని తీసుకొచ్చింది. ఈ సినిమాలో కూడా ఒక కొత్త కాన్సెప్ట్ ఉంది. మేము ఇప్పుడే రివిల్ చేయడం లేదు. బిగ్ స్క్రీన్ పై చూడాల్సిందే.

**శర్వా గారు ఇందులో చాలా యంగ్ అండ్ స్లీక్ లుక్‌లో కనిపిస్తున్నారు కదా?**

శర్వా గారు బైకర్ సినిమా చేశారు. ఆ సినిమా కోసం చాలా కొత్తగా మేకోవర్ అయ్యారు. అది మాకు కలిసి వచ్చింది. మేము ఫస్ట్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్, తర్వాత ప్రెసెంట్ సీన్స్ చేశాం. ఆ రెండిటికీ పర్ఫెక్ట్‌గా లుక్ సెట్ అయింది. శర్వా గారు ఎంటర్‌టైన్మెంట్ సినిమాలు అదరగొట్టేస్తారు. రన్ రాజా రన్, ఎక్స్‌ప్రెస్‌రాజా, మహానుభావుడు.. తర్వాత ఆయన చేసిన ఎంటర్టైనర్ ఇది. చాలా ఫ్రెష్‌గా కనిపి స్తారు. శర్వా గారితో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. సినిమా అంతా చాలా హ్యాపీగా జరిగింది.

**నరేష్ గారు మీకు లక్కీనా ?**

నరేష్‌గారు అద్భుతమైన యాక్టర్. ఆయన అన్ని రకాల పాత్రలు చేస్తూ అలరిస్తు న్నారు. నా సినిమాల్లో ఫాదర్ క్యారెక్టర్స్‌కి అయిన పర్ఫెక్ట్ గా షూట్ అయ్యారు. ఈ సినిమాలు కూడా చాలా



అద్భుతంగా ఆయన పాత్ర ఉండబోతుంది.

**కామెడీ చేయడం కష్టం కదా?**

కామెడీ చేయడం కత్తి మీద సాము. సిచువేషన్ తో ఉండే కామెడీ వస్తే ఆటోమేటిక్గా ఆర్గానిక్ గా నవ్వులు వస్తాయి. ఈ సినిమాలో కామెడీ కూడా చాలా ఆర్గానిక్‌గా ఉంటుంది. ఇందులో సెకండ్ హాఫ్ క్లైమాక్స్ దగ్గర చాలా మంచి ఎమోషన్ వర్కౌట్ అయింది. సత్య, సుదర్శన్, వెన్నెల కిషోర్ గారి పాత్రలు చాలా హిలేరియస్‌గా ఉంటాయి.

**సంక్రాంతి సీజన్ మీకు కలిసి వస్తుందని భావిస్తున్నారా?**

సంక్రాంతి అడ్వాంటేజ్ ఉంటుంది. అయితే థియేటర్ కి వచ్చిన ఆడియన్స్ సినిమా బాగుందని బయటికి వెళ్తే దానితో వచ్చే మౌత్ టాకు సినిమాని బలంగా నిలబెడుతుంది. సామజవరగమన అలానే విజయవంతమైయింది.

**మీరు కథలు తయారు చేసుకునే విధానం ఎలా ఉంటుంది?**

నేను ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత భాను పరిచయమయ్యారు. అక్కడి నుంచి మా జర్నీ కొనసాగుతుంది. నా ప్రతి సినిమాకి భాను, నందు రైటర్స్‌గా ఉన్నారు. మా కొలాబరేషన్ ఇలానే కొనసాగుతుంది.



## ఓం శాంతి శాంతి శాంతిః హార్ట్ టచ్చింగ్ థీమ్ సాంగ్

ట్యాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్ తరుణ్ భాస్కర్ తన అద్భుతమైన నటనతో కూడా అలరిస్తున్నారు. ఆయన లీడ్ రోల్ లో నటిస్తున్న చిత్రం ఓం శాంతి శాంతి శాంతిః. ఈషా రెబ్బా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఎ.ఆర్. సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం, సహజమైన హాస్యం, ఆకట్టుకునే డ్రామాతో కూడిన వినోదభరితమైన విలేజ్ కామెడీ. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ బ్యానర్స్ పై సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్ , నవీన్ సనివరపు ఈ వెంచర్‌ను నిర్మిస్తుండగా, కిషోర్ జాలాది, బాల సౌమిత్రి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి బజ్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ సిన్నారి కోన సాంగ్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సెకండ్ సింగిల్ ఓం శాంతి శాంతి శాంతిః థీమ్ సాంగ్ రిలీజ్ చేశారు. ప్రతి మహిళకు అంకితంగా నిలిచే ఈ పాటని జయ్ కృష్ణ హార్ట్ టచ్చింగ్‌గా కంపోజ్ చేశారు. అభయ్ జోధ్‌పుర్కర్ వోకల్స్ మరింత ఎమోషన్‌ని యాడ్ చేశాయి. భరద్వాజ్ గాలి రాసిన సాహిత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి పదం మనసుని హత్తుకొని సినిమా ఎసెన్స్‌ని ప్రజెంట్ చేశాయి. మళ్ళీ మళ్ళీ వినాలనిపించే ఈ పాట మెమరబుల్ ఎక్స్ పీరియన్స్‌ని ఇస్తోంది.

## యువ ప్రతిభను ప్రోత్సహించేందుకు కాలేజీల్లో విన్.క్లబ్

ప్రఖ్యాత తెలుగు ఓటీటీ ప్లాట్ఫాం ఈటీవీ విన్, యువత విద్యార్థుల ప్రతిభను గుర్తించి, పెంపొందించడానికి విన్.క్లబ్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక తను ప్రోత్సహిస్తూ, అకడమిక్ చదువు మరియు పరిశ్రమ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఈటీవీ విన్ చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ () లోని ఛాయా క్లబ్ తో కలిసి క్యాంపస్లో విన్.క్లబ్ ను ప్రారంభించింది. ఛాయా క్లబ్ లోని సృజనాత్మక వాతావరణం



మరియు ఈటీవీ విన్ యొక్క మీడియా ? ఎంటర్టైన్మెంట్ రంగ అనుభవం కలసి, విద్యార్థులకు కంటెంట్ క్రియేషన్, డిజిటల్ మార్కెటింగ్, స్టోరీ టెల్లింగ్, మీడియా వంటి రంగాల్లో ప్రాక్టికల్ అవగాహన అందించనున్నాయి. విన్.క్లబ్ ద్వారా విద్యార్థులు వర్క్ షాప్స్, ఇంటరాక్టివ్ సెషన్స్, ఇండస్ట్రీ నిపుణులతో ఇంటరాక్షన్స్ మరియు తమ ప్రతిభను విస్తృత వేదికపై ప్రదర్శించే అవకాశాలను పొందుతారు. ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఒరిజినాలిటీ మరియు ఇన్నోవేషన్స్‌ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తో ప్రారంభమైన ఈ ప్రయాణాన్ని మరింత విస్తరించేందుకు ఇతర కాలేజీలు కూడా ఇప్పటికే పైప్లైన్లో ఉన్నాయి, తద్వారా మరింత మంది యువతకు ఈ అవకాశాన్ని అందించేందుకు ఈటీవీ విన్ కృషి చేస్తోంది. విన్.క్లబ్ ద్వారా, రేపటి కథకులు, దర్శకులు మరియు మార్పు తీసుకొచ్చే యువతను తీర్చిదిద్దాలనే తన కట్టుబాటును ఈటీవీ విన్ మరోసారి చాటుతోంది.

## 'రాకాస'... టైటిల్ మోషన్ పోస్టర్

ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల 2024లో విడుదలైన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుని తెలుగు చిత్రపరిశ్రమలో సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా తన మార్క్‌ను క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జీ స్టూడియోస్ సమర్పణలో.. నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాతగా ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి నిర్మిస్తోన్న చిత్రానికి 'రాకాస' అనే టైటిల్ ఖరారు చేసి.. టైటిల్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. సినిమాను ఏప్రిల్ 3న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. 'రాకాస' చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో సంగీత్ శోభన్ ఈ చిత్రంలో కథానాయకుడిగా మెప్పించనున్నారు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఇది వరకే నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో నటిస్తే.. మానస శర్మ రచయితగా వర్క్ చేశారు. తర్వాత మానస సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి దర్శకురాలిగా పని చేశారు. తాజాగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, జీ5 బ్యానర్స్‌పై రూపొందుతోన్న రాకాస చిత్రంతో మానస శర్మ ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్‌గా పరిచయమవుతున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ మాట్లాడుతూ "సంగీత్ శోభన్‌ను హీరోగా పరిచయం చేస్తూ మేం స్టార్ట్ చేసిన సినిమాకు 'రాకాస' అనే టైటిల్‌ను ఖరారు చేశాం. ఇదొక ఫాంటసీ కామెడీ మూవీ.



## ఆసక్తికరంగా 'పురుష:' టీజర్

భార్యాభర్తల కథలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటూనే ఉంటుంది. ఇక అందులో కాస్త కామెడీ జోడించి, రియాలిటీకి దగ్గరగా చూపిస్తే ఆ సినిమా పక్కా సూపర్ హిట్. అలాంటి ఫ్యామిలీ కథతో వినూత్నంగా ఎంట ర్టైన్ చేయడానికి ప్రస్తుత తరానికి తగ్గట్టుగా ట్రెండీ మేకింగ్‌తో 'పురుష:' అనే సినిమా రాబోతోంది. పెళ్లి తర్వాత పురుషులు పడే అవస్థలు చూపిస్తూనే భార్యల ఇంపార్టెన్స్ ఏంటనేది ఈ సినిమాలో చూపించనున్నారు. బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల కోటేశ్వరరావు ఈ 'పురుష:' సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయం అవుతుండగా.. వీరు వులవల దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కళ్యాణ్ తో పాటు సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ ముఖ్య పాత్రలలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. కేవలం పోస్టర్లు, ఫస్ట్ లుక్స్‌తోనే జనాల్లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశారు. ఇప్పటి వరకు హీరోల పాత్రలు, వారి బిహేవియర్, పాత్రల తీరుకి తగ్గట్టుగా పరిచయం చేసిన పోస్టర్లు అందరినీ నవ్వించేశాయి. అలాగే హీరోయిన్ల పాత్రల స్వభావాన్ని



తెలియజే సేలా పోస్టర్లను విడుదల చేస్తూ అందరి దృష్టి ఈ సినిమాపై పడేలా చేశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా 'పురు ష:' టీజర్ వదిలారు. ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు సానా చేతుల మీదుగా ఈ టీజర్ రిలీజ్ చేశారు. ఈ వీడియో చూసిన బుచ్చిబాబు సానా చాలా ఇం ట్రెస్టింగ్‌గా ఉందని చెప్పారు. అలాగే చిత్ర యూనిట్ మొత్తానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. టీజర్ విషయానికొస్తే.. ప్రతి సీన్‌లో కామెడీ టచ్ ఉండేలా చూసుకున్నారు. ఏ దినము చూసినా షాపింగ్.. షాపింగ్.. షాపింగ్.. అది మా దిన ముకి వచ్చుచున్నది అంటూ సప్తగిరి చెప్పిన డైలాగ్ నేటితరం భార్యాభర్తల తీరును చెప్పేలా ఉంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044